ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 67, పేజీలు : 12 వెల : 6.50

కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరుతున్న మాజీ సిఎంలు 5లో
50శాతం పూర్తయిన అయోధ్య రామాలయం

# వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



### ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం రూ.75 కోట్లతో 5 గురుకుల పాఠశాలలు

### గుంటూరులో గత ప్రభుత్వహయాంలో నిలిచి పోయిన క్రైస్తవ భవనం నిర్మాణం పూర్తికి చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుల ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ప్రత్యేక కార్యచరణను చేపట్టింది.పభుత్వ ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మైనార్టీ వర్గాలఉప ప్రణాళిక రూపకల్పనకు అనుగుణంగా అధికారులు చర్యలను వేగవంతంగా చేపట్టాలని జారీ చేసారు.ఆ మేరకు మైనార్టీ సంక్షేమశాఖ తెలిపిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులతో ఆయా సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సీఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు. హజ్ కమిటీలు, వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో జాప్యం ఉండకూడదన్నారు. కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్ధాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు. ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు.వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతోపాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. మైనార్టీశాఖలో ఖాళీ పోస్టుల వివరాలను అధికారుల నుంచి సీఎం తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బంది కరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేక పోవడమన్నారు.మైనార్టీలకు ≫2

# ప్రజల నెత్తిన రూ.10 కోట్ల కుచ్చుటోపీ

### చిత్తూరులో బోర్డు తిప్పేసిన ఎఆర్‌టి సంస్థ

### లబోదిబోమంటున్న బాధితులు

**చిత్తూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజల నెత్తిపై మరో మాయదారి ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ 10 కోట్ల రూపాయల మేరకు కుచ్చుటోపీ పెట్టింది. తమ సంస్థలో డిపాజిట్లు చేసిన వారికి అధిక మొత్తంలో వడ్డీ ఇస్తామని చెప్పిన ఆ సంస్థ



చిత్తూరులో బోర్డు తిప్పేసిన సంస్థ

ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి ఊడాయించింది. గత నెల రోజులుగా సంస్థలో విధులు నిర్వహించే సిబ్బంది కన్పించకపోవడం, సంస్థ కార్యాలయంకు తాళాలు వేసి వుండటంతో తాము మోసపోయామని ఆలస్యంగా గుర్తించిన బాధితులు నోర్లు బాదుకొంటున్నారు. ఎలాగైనా తమను మోసం చేసిన సంస్థ నిర్వాహకులను పట్టుకొని తాము డిపాజిట్ చేసిన మొత్తాలను తమకు తిరిగి ఇప్పించాలని బాధితులు న్యాయ పోరాటం ప్రారంభించారు. ఈ మేరకు చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం బాధితులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమను సంస్థ నిర్వాహకులు, సిబ్బంది ఎలా మోసం చేశారనే విషయాలను వివరించారు. తమ సంస్థ ≫2


శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి సమక్షంలో బిజెపిలో చేరుతున్న మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి

# మాజీ సిఎం కిరణ్ బిజెపిలోకి

### పార్టీలోకి ఆహ్వానించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:**దేశ నిర్మాణం, పేదరిక నిర్మూలన కోసం భారతీయ జనతా పార్టీ చేస్తున్న కృషి నచ్చడంతోనే ఆ పార్టీలో చేరినట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఢిల్లీ లోని భారతీయ జనతాపార్టీ కేంద్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, ఆ పార్టీ ముఖ్యనేతలు అరుణ్‌సింగ్ లక్ష్మణ్ సమక్షంలో కిరణ్‌కుమార్‌రెడ్డి కాషాయి కండువా వేసారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి భారతీయ జనతాపార్టీలో చేరి రాజకీయాల్లో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారన్నారు. దీంతో ఏపీలో తమ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి. 2010-14 మధ్య ఆయన ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసారు. బిజెపి పార్టీలో చేరిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సహా పార్టీ కార్యకర్తల అమోఘమైన కృషివల్లే భారతీయ జనతా పార్టీ బలీయమైన శక్తిగా తయారైందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్‌లో అలాంటి పరిస్థితి లేదన్నారు. అక్కడ పార్టీ పటిష్టత,కార్యచరణపై నాయకులతో కనీస చర్చ కూడా ఉండదని కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. తప్పనిసరి పరిస్థితుల్లో కాం గ్రెస్‌తో తమ కుటుంబానికి ఆరు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకున్నట్లు చెప్పారు.అధిష్టానం తప్పుడు నిర్ణయాలతో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిందన్నారు.రాష్ట్ర విభజన తరువాత ఏపీలో పార్టీ నాయకత్వం చెల్లాచెదురైంది.ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియని అయోమయం ఏర్పడిందన్నారు. భారతీయ జనత పార్టీ ఎదిగే కొద్ది కాంగ్రెస్ నాయకత్వం దిగజారుతూ వచ్చిందన్నారు.పరిస్థితులు, పరిణామాలను అర్థం చేసుకుని కాయకల్ప చికిత్స చేసుకోవడంలో ఆపార్టీ విఫలమైందన్నారు. వాస్తవాలు గ్రహించకుండా మేం చేసిందే సరైన ≫2



# ఇక జనంలోకి జగనన్న సైన్యం

### ఎంపి విజయ సాయి రెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి సీఎం సైనికులుగా పార్టీ పదాతీదళం ప్రతి ఇంటికి వెళ్లనుందని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు 175 నియోజకవర్గాల్లో ఏడు లక్షల మందితో వైఎస్ఆర్‌సిపీ పదాతీదళం ప్రతి ఇంటికి వెళ్లడం ద్వారా ఐదు కోట్ల మంది ప్రజలతో మమేకం కానున్నారని చెప్పారు. ఐదు ప్రశ్నలతో ప్రజామద్దతు పుస్తకంలో వివరాలు నమోదు చెయ్యనున్నారని వెల్లడించారు. **వైద్య ఆరోగ్య చరిత్రలో గొప్పమార్పునకు శ్రీకారం:** సామా ≫2

# యేడాదిలో అధికారంలోకి


శుక్రవారం నెల్లూరులో జరిగిన పార్టీ జోన్-4 సమీక్షలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

### ముఖ్యమంత్రి పతనానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నాంది

### దమ్ముంటే సెల్ఫీచాలెంజ్ స్వీకరించాలి

### పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం దక్కుతుంది

### టిడిపి అధినేత చంద్రబాబు

**నెల్లూరు, ఏప్రిల్ 7ప్రభాతవార్త-విద్య:** మరో యేడాదిలో రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తాము తప్పక విజయం సాధించి అధికారంలోని రానున్నామని ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని ఎస్వీజిఎస్ కళాశాల మైదానంలో నిర్వ హించిన పార్టీ జోన్-4 సమీక్షా సమావేశంలో చంద్రబాబు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి కేన్సర్ గడ్డలాంటివాడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మన శరీరంలో కేన్సర్‌వ్యాధి వస్తే దేహం మనదైనా ఆపరేషన్ చేయక తప్పదని, అలాగే బాగుపడాలంటే జగన్‌ను ఇంటికి పంపకతప్పదన్నారు. ప్రజాధనంతో గౌరవ వేతనాలు ఇస్తూ వాలంటీరు వ్యవస్థను పార్టీకోసం పనిచేయించుకుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందన్నారు. కూలీలు, రైతులు, పేదలు, మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి, వర్తకులు, వ్యాపారులు ఇలా అన్ని వర్గాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బటన్ నొక్కుతూ పేదలకు ఇచ్చేది రూ.100, కానీ వారివద్దనుండి రూ.10,000లు లాకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే 10లక్షల 50వేల కోట్ల అప్పును తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తిపై రూ.2లక్షల అప్పు ఉన్నట్లేనని స్పష్టంచేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రానిది మూడవ స్థానమని, కౌలురైతుల ఆత్యహత్యల్లో రెండవ స్థానంలో ఉందన్నారు. బాదుడే బాదుడు పేరుతో ప్రజలకు నరకం చూపిస్తున్నారని, ≫2





# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

**విజయవాడ,ఏప్రిల్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమానికి శుక్రవారం నుంచి అధికార వైకాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎంఎల్ఎలు,ఎంఎల్‌సీలు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడులక్షలమంది గృహసారధులను వైకాంగ్రెస్‌పార్టీ ఈ కార్యక్ర ≫2

# 'అనంత'లో పేలుడు ఒకరు మృతి

### తునాతునకలైన శరీరం

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం నగరంలోని ఆర్డిఓ కార్యాలయం సమీపంలో శుక్రవారంజరిగిన పేలుడులో సతీష్‌అనే వ్యక్తిమృతి చెందాడు.ఈ పేలుడులో సతీష్ శరీరం పూర్తిగా ≫2


శుక్రవారం లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న సినీ నటుడు బాలకృష్ణ

# 800 కి.మీకి చేరిన లోకేష్ పాదయాత్ర

### మర్రాడు వద్దే చీనీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుతానని హామీ

### పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ 2లో



శుక్రవారం అసోంలోని కజరంగా నేషనల్ పార్కులో రాష్ట్రపతి ముర్ము

# యేడాదిలో అధికారంలోకి

వైకాపా అధికారంలోని వచ్చిన నాలుగేళ్లలో 7సార్లు కరెంటు చార్జీలు, 3సార్లు ఆర్టీసీ చార్జీలు, పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలు దేశంలోనే అధిక స్థాయిలో ఉన్నాయన్నారు. సంక్షేమాలను రాష్ట్రంలో మెట్టమెదటిగా ప్రవేశపెట్టిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. తమ నాయకులు అన్న నందమూరి తారకరామారావు ఆధ్వర్యంలో 2 రూపాయల కిలోబియ్యం వంటివి ప్రవేశ పెట్టామన్నారు. రానున్న రోజుల్లో ఎన్‌టిఆర్ జయంతి ఉత్సవాలను సుమారు 100కుపైగా ప్రాంతాల్లో నిర్వహించి నివాళులు అర్పించనున్నామన్నారు. రాజశేఖర్‌రెడ్డి కుమారుడిగా ఎన్నికల్లో గెలిచిన జగన్ ఆరోగ్యశ్రీని అటకెక్కించారన్నారు. కళ్యాణమస్తు, చంద్రన్న బీమా, పేదలకు నాణ్యమైన భోజనాన్ని అందించే అన్నా క్యాంటీన్లు, పేదల పెన్షన్ వంటి వాటిని నిలుపుదల చేశారన్నారు. మాట ఇవ్వటం మడమ తిప్పటం జగన్‌కు పరిపాటి అని, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా సిపిఎస్ రద్దుచేయాలని, సంపూర్ణమద్యపానం చేస్తామని హామీ ఇచ్చి కల్తీ మద్యాన్ని వందలరెట్లు అధిక ధరలతో విక్రయాలు చేస్తూ ప్రజా జీవితాలతో చెలగాటం అడుతున్నారని ఆరోపించారు. మా నమ్మకం జగన్ కాదని రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్ అని తెలిపారు. వై నాట్ కుప్పం, వై నాట్ 175 అంటూ ప్రగల్భాలు పలికిన జగన్‌కు గ్రాడ్యుయేట్ ఎన్నికలు తగిన బుద్ధి చెప్పాయన్నారు. వైకాపా పతనం ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ప్రారంభమైం దన్నారు. ప్రజలు, విద్యావంతులు తమతోనే ఉన్నారు అనేందుకు పులివెందుల, తూర్పురాయలసీమ, వంటి ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోవటమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. రాష్ట్రంలో గన్ కల్చర్, మారక ద్రవ్యాల కల్చర్ పెరుగుతుందని దీనిని నివారించాల్సిన ప్రభుత్వం వాటిని పెంచి పోషిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో జగన్ నేలమీద ఉన్నట్లు మాట్లాడుతున్నారని, 175 స్థానాల్లో వైకాను చిత్తుగా ఓడించేందుకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. తమహయాంలో ప్రారంబించిన అనేక ప్రాజెక్టులకు రిబ్బన్స్ కట్‌చేసి వారిఫోటోలు వేసుకునే దుస్థితిలో వైకాపా ఉండడం హాస్యాస్పదమన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పోరాడాలన్నారు. గత ఎన్నికల్లో తమకు అండగా నిలిచిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రెండు నెలలకు ఓ మారు ఇలా సదస్సులు, సమావేశాలు నిర్వహించి నాయకులకు, కార్యకర్తలు మరింత దగ్గరగా ఉంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరిగే ఎన్నికలు అభివృద్ధి ఎంతో కీలకమని అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దుమ్ముధైర్యం ఉంటే సెల్ఫీచాలెంజ్‌కి రావాలని కోరారు. నెల్లూరు నగరంలో ఆయన హయాంలో నిర్మించిన పేదల ఇళ్ల వద్ద ఆయన తీసుకున్నట్లుగానే ముఖ్యమంత్రి కూడా నిర్మించిన ఇళ్లముందు సెల్ఫీ తీసుకుని పంపించాలన్నారు.

ముఖ్యమంత్రి అ సమర్ధ పాలన అందరికి తెలిసేలా ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మలివిడతగా ప్రారంబిస్తామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజెరపు అచ్చెన్నాయుడు, నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీదా రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్, ఆనం వెంకట రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చర్యలు

కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు,మౌజములు,పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నారన్నారు.వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపిన సమాచారంపై సీఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హాస్టళ్ళకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు. రూ.75కోట్లుతో 5 గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు. మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వారిలోని నిపుణతను గుర్తించి,ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరు సేవలను వినియోగించుకోవాలన్నారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు పనులపై అధికారులు దృష్టి పెట్టి పని చేయాలన్నారు. నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టాలన్నారు.కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసామన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్థికం గాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పిం చేందుకు చర్యలు తీసుకుందన్నారు.వారికి ఉపక రించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు. మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు.తమ ప్రభుత్వం ఈ రెండేళ్ళకాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహారీ నిర్మించాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు. ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాలన్నారురాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రతే్యకచర్యలు తీసుకుంటుంది.మైనార్టీల ప్రయోజనం కోసం ఉప ఆర్థిక ప్రణాళిక(సబ్‌ప్లాన్)ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు, ఇమామ్,మౌజమ్‌లకు గౌరవ వేతనం,ఇతరంశాలపై మైనార్టీ సంక్షేమశాఖ అధికారులకు సీఎం జగ్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.

# 800 కి.మీకి చేరిన లోకేష్ పాదయాత్ర

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం నాటికి 800 కిలోమీటర్లకు చేరుకుంది. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం, మర్తాడు గ్రామం వద్ద పాదయాత్ర 800 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా శిలాఫలకాన్ని నారా లోకేష్ ఆవిష్కరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్తాడు గ్రామం వద్దే చీనీ ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పాలని నిర్ణయించుకున్నట్లు నారా లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం మర్తాడు వద్ద నుంచి గార్ల దిన్నె వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో నారా లోకేస్‌కు మద్దతుగా సినీ నటుడు బాలకృష్ణ కూడా పాల్గొనడంతో కార్యకర్తలు, అభిమానుల్లో జోష్ వచ్చింది. దారి వెంట భారీ ఎత్తున ప్రజలు పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్‌తో సెల్ఫీ తీసుకున్నారు. పాదయాత్ర టీడీపీకి జోష్ నింపే విధంగా జరుగుతుండటంతో కార్యకర్తలు ఆనందంలో ఉన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణతోపాటు టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, శింగనమల టీడీపీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గంజాయి వద్దు బ్రో.. :** యువనాయకుడు నారా లోకేష్ పాదయాత్రలో ఎమ్మెల్యే బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో గంజాయి వద్దు బ్రో.. అని రాసి ఉన్న టోపీలను పాదయాత్రలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగానారా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో గంజాయి ఎక్కువైందని, తిరుమలలో కూడా గంజాయి దొరుకుతోందని, యువత నాశనం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో 40వేల కోట్ల విలువ విలువ చేసే గంజాయిని తగలబెడితే.. ఇప్పుడు ఏకంగా వైసీపీ నాయకులే గంజాయి పంటలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాను పాదయాత్ర చేస్తుండగా చంద్రగిరిలో ఓ తల్లి వచ్చి తన కుమార్తె గంజాయికి బానిస అయిందని చెప్పిన సంఘటన నన్ను కలిచి వేసిందన్నారు. అందుకే గంజాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లు నారా లోకేష్ తెలిపారు. పాదయాత్రలో భాగంగా గార్లదిన్నెలో జరిగిన భారీ బహిరంగ సభలో యువనేత నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వ పాలనపై విరుచుకు పడ్డారు. వైసీపీ పాలనను పెకిలించి టీడీపీని గెలిపించాలని టీడీపీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.



శుక్రవారం తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని హైకోర్టు సిజె జస్టిస్ మిశ్రా దంపతులకు అందచేస్తున్న దృశ్యం

# కుటుంబసమేతంగా గోవిందుని దర్శనంలో హైకోర్టు సిజె జస్టిస్ మిశ్రా

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు పాల్గొన్నారు. శుక్రవారం వేకువజామున జరిగిన స్వామివారి విశేషమైన అభిషేక సేవలో పాల్గొన్న తరువాత మళ్లీ జస్టిస్ మిశ్ర దంపతులు విఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోకి చేరుకుని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం రంగనాయకుల మండపంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మిశ్రా వెంట 3వఅదనపు జిల్లా న్యాయమూర్తి జస్టిస్ వీర్రాజు, కోర్టు ప్రొటోకాల్ అధికారి ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కిరణ్ బిజెపిలోకి

దనే ధోరణి కాంగ్రెస్‌లో ఉందన్నారు.దేశ నిర్మాణం పట్ల భారతీయ జనతాపార్టీ నాయకత్వంలో స్పష్టమైన అవగాహన ఉందన్నారు.శక్తివంతమైన నాయకులే ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు.పేదలకు సేవ చేయడమే జాతి నిర్మాణ సంకల్పం భారతీయ జనతా పార్టీకి ఉందన్నారు.దేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షా కంకణబద్దులై ఉన్నారన్నారు.

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

మంలో భాగస్వాములను చేసి ంది.వారు రాష్ట్రంలోని 1.60 కోట్లు ప్రతి ఇళ్ళ వెళ్ళి ముఖ్యమంత్రి పక్షాన ఆయా కుటుంబాల వారితో మాట్లాడతారు.తమను మా జగనన్న పంపారని చెప్పి 10 నిమిషాలు ప్రభుత్వకార్యక్రమాలను వారికి వివరిస్తారు.జగన్ ఇచ్చిన సందేశాన్ని వారికి అందించిన సందేశాన్ని వారికి ఇచ్చి వస్తారు.ఏ.అన్ని కులాలు,మతాలు, ఇతర రాజకీయ కుటుంబాలను వారిని కలుస్తారు.ఈ కార్యక్రమాన్ని ఆయా జిల్లాల్లో మంత్రులు జోగిరమేష్,తానేటి వనిత, ధర్మాన ప్రసాదరావు,బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్,ఆర్కేరోజా,పినిపె విశ్వరూప్,మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,కురసాల కన్నబాబు,కొడాలినాని,పేర్నినాని,ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,ఎంఎల్‌ఏలు మొండితోక జగన్మోహనరావు,వసంత కృష్ణప్రసాద్,మల్లాది విష్ణు ప్రారంభించారు.గృహ సారథులు ఇంటింటికి వెళ్ళి గతంలో ప్రభుత్వపాలన ఏ విధంగా జరిగింది,ఇప్పుడు ఏ విధంగా జరుగుతుంది అనే అంశంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు.దేశంలో ఎవరూ చేయని కార్యక్రమం తాము చేస్తునా న్నమని వివరి స్తున్నారు.మీకు ఈ నాలుగేళ్ళలో ప్రభుత్వసాయం అందితేనే తమకుఓటేయమని జగన్ అంటు న్నారన్నారు.ఆయా కార్యక్రమాలకు సంబంధించి కుటుంబాల వారికి ప్రభుత్వబ్రోచర్లు,ముఖ్యమంత్రి జగన్‌లేఖాసందేశపత్రాలను అందజేస్తున్నారు.

# 'అనంత'లో పేలుడు: ఒకరు మృతి

తునాతునకలు కావడంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. చాలా ఏళ్లపాటు నిల్వ ఉంచిన పెయింట్ డబ్బాను ఓపెన్ చేస్తుండటంతో ఈ సంఘటన జరిగిందని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం ఆర్టిఓ కార్యాలయం సమీపంలో శ్రీ బాలాజీ స్టిక్కర్స్ స్పేర్స్ దుకాణం ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి ఆ దుకాణం అక్కడ ఉంది. ప్రస్తుతం ఆషాపును ఖాళీచేసి మరొకరికి అద్దెకు ఇవ్వాలని షాపు ఓనర్ ఇస్మాయిల్ నిర్ణయించారు. ఈ పరిస్థితుల్లో దుకాణంలో ఉన్నటువంటి స్పేర్స్ డబ్బాలను ఇతర వాటిని విక్రయించాలని అక్కడే అపార్ట్‌మెంట్‌లో ఉన్న వాచ్‌మెన్ సతీష్‌కు ఆ షాపు యజమాని ఇస్మాయిల్ చెప్పినట్లు తెలుస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో స్ప్రేయర్ డబ్బాలను ఓపెన్ చేస్తున్న సమయంలో భారీ పేలుడు సంభవించి సతీష్ శరీరం ముక్కలు ముక్కలుఅయింది. ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇక జనంలోకి జగనన్న సైన్యం

న్యుడికి వైద్యం అందించడంలో దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని ఒక గొప్ప మార్పునకు జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం పూర్తి స్థాయిలో అమలు కావడం ద్వారా గ్రామంలో ఇంటిముంగిటికే అన్ని వైద్య సేవాలు అందనున్నాయాని చెప్పారు. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటి వద్దే వైద్యం అందనుందని ఖర్చులకు వెనకాడకుండా విప్లవాత్మక కార్యక్రమానికి ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఈమేరకు పలు అంశాలపై ఆయన శుక్రవారం సోషల్ మీడియాలో స్పందించారు.

### వారం - వర్జ్యం

**8-4-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి రేవతి
విదియ ఉ.09-49; స్వాతి మ.01-47
వర్జ్యం రా.07-22 ల 08-57
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:07/04/23

| DAY - SINGAM SERIES Dr No:181 | DAY - KUIL SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 827573 | 1st Prize Rs.100000/- 941485 |
| 2nd Prize Rs.7000/- 51534 | 2nd Prize Rs.7000/- 67226 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11476 16203 20172 28439 34381 | 01218 15587 20938 28839 30601 |
| 37630 42080 51811 62510 77239 | 34025 35193 40437 45932 97561 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1266 1545 1782 2244 3880 4171 6234 | 0032 0696 3053 3266 3979 6457 6578 |
| 9012 9026 9515 | 6872 7853 8974 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0428 1671 3636 4188 4673 5689 6638 | 1876 2400 2443 3594 3597 3919 7413 |
| 6699 6856 7828 | 7524 8079 8501 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0388 1604 3141 4495 5842 7083 8597 | 0044 1342 2639 3534 5582 7221 9268 |
| 0452 1740 3201 4527 5883 7137 8611 | 0100 1561 2707 3666 5651 7715 9295 |
| 0507 1884 3257 4662 5902 7261 8632 | 0129 1645 2712 3673 5782 7794 9444 |
| 0532 2056 3514 4744 5994 7363 8828 | 0165 1678 2855 3720 5841 7795 9497 |
| 0544 2063 3626 4809 6205 7448 8859 | 0228 1693 2901 3878 5902 7825 9519 |
| 0776 2083 3638 4831 6435 7638 8922 | 0399 1795 2918 3941 5995 7907 9585 |
| 1012 2230 3767 4908 6559 7678 9020 | 0560 1819 3175 3994 6112 8197 9611 |
| 1215 2330 3863 4915 6644 7747 9225 | 0886 1862 3213 4179 6175 8297 9615 |
| 1223 2430 3891 5147 6750 7762 9234 | 0964 1912 3281 4405 6652 8564 9731 |
| 1313 2440 3992 5316 6854 7849 9326 | 0978 2020 3292 4436 6686 8933 9754 |
| 1406 2496 4060 5332 6897 7870 | 1241 2305 3335 4822 6737 8989 |
| 1425 2554 4094 5339 6961 8014 | 1266 2313 3380 5078 6745 8993 |
| 1450 2827 4110 5520 6983 8089 | 1273 2414 3497 5505 6792 9017 |
| 1461 2875 4231 5718 7010 8309 | 1277 2465 3508 5514 6866 9049 |
| 1518 3079 4293 5776 7017 8345 | 1299 2586 3526 5579 6976 9157 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:07/04/23

| DAY - ROSA SERIES Dr No:181 | DAY - DEAR SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 655134 | 1st Prize Rs.100000/- 943628 |
| 2nd Prize Rs.7000/- 15823 | 2nd Prize Rs.7000/- 17018 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09392 13099 23367 24061 25203 | 05859 14352 25171 34901 43106 |
| 55408 62827 65292 74787 77704 | 48520 67513 69414 75506 83492 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0409 0728 1387 2507 3540 3760 4007 | 1812 2120 2565 2994 4003 4293 5547 |
| 7291 8396 8606 | 5714 5792 7986 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2208 3562 3843 5357 5765 5829 7032 | 1165 2776 2879 3210 3651 4351 4372 |
| 7644 8448 9821 | 4679 6388 8639 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0304 1021 2625 4490 6137 7678 8985 | 0036 1394 3118 4707 6646 7877 9108 |
| 0347 1081 2676 4589 6222 7747 9100 | 0152 1482 3156 4904 6881 7928 9217 |
| 0357 1132 2936 4600 6548 7913 9244 | 0185 1743 3211 4997 7080 8101 9429 |
| 0429 1350 3081 4675 6556 7988 9269 | 0326 1837 3504 5055 7142 8116 9464 |
| 0456 1494 3202 4698 6560 7998 9420 | 0429 1893 3529 5148 7183 8222 9504 |
| 0513 1527 3225 4813 6634 8098 9465 | 0512 1912 3539 5153 7223 8409 9537 |
| 0626 1573 3277 4822 6716 8167 9684 | 0550 2061 3796 5189 7243 8461 9671 |
| 0632 1599 3308 4926 6847 8171 9779 | 0670 2190 3839 5205 7289 8513 9711 |
| 0637 1669 3410 4937 7009 8236 9798 | 0692 2374 3876 5329 7365 8551 9835 |
| 0694 1868 3504 4960 7088 8379 9872 | 0956 2791 3950 5351 7374 8567 9913 |
| 0730 1951 3570 5140 7096 8605 | 1083 2871 4335 5705 7414 8684 |
| 0732 2025 3613 5404 7177 8662 | 1192 2915 4400 5766 7463 8733 |
| 0778 2090 3698 5775 7190 8811 | 1306 2953 4451 6507 7641 8820 |
| 0968 2100 3829 5941 7523 8818 | 1313 2960 4466 6553 7770 8854 |
| 1018 2535 3938 5944 7659 8936 | 1368 3085 4705 6617 7815 8881 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:07/04/23

| DAY - THANGAM SERIES Dr No:181 | DAY - VAIRAM SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.100000/- 298941 | 1st Prize Rs.50000/- 413967 |
| 2nd Prize Rs.7000/- 79129 | 2nd Prize Rs.7000/- 54562 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01800 29964 56824 61451 64074 | 02214 08067 08597 21417 25557 |
| 70626 73373 82519 92650 97065 | 26871 55236 71304 78019 91479 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0043 0788 0902 1216 1620 3173 6760 | 0836 0858 1228 2429 2977 3234 5492 |
| 7361 9374 9873 | 8132 9247 9882 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0684 0810 1705 4778 5031 6341 7116 | 0480 1847 2507 3981 4136 6799 7366 |
| 9157 9241 9635 | 7784 9032 9276 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1560 3287 4396 5393 7054 8930 | 0148 1658 3003 5043 6101 7498 8645 |
| 0156 1763 3317 4423 5394 7304 8947 | 0234 1660 3062 5049 6271 7627 8709 |
| 0171 1810 3320 4747 5478 7429 8965 | 0285 1874 3317 5136 6293 7727 8743 |
| 0190 2009 3387 4861 5641 7480 9155 | 0439 1982 3438 5246 6302 7810 8925 |
| 0191 2030 3537 4888 5657 7484 9476 | 0593 1984 3482 5317 6305 7839 9122 |
| 0205 2181 3567 4892 5735 7689 9492 | 0608 2061 3622 5333 6393 8049 9209 |
| 0391 2225 3628 4915 5820 7764 9508 | 0647 2067 3878 5369 6567 8142 9268 |
| 0559 2379 3647 4965 5855 7799 9677 | 0803 2102 3923 5376 6657 8173 9412 |
| 0589 2415 3767 5011 5928 8041 9702 | 0827 2137 3973 5439 6911 8399 9425 |
| 0636 2497 3777 5051 6287 8073 9727 | 0938 2269 4128 5547 7152 8422 9828 |
| 0763 2507 3807 5073 6294 8111 | 1377 2390 4148 5656 7172 8465 |
| 0831 2649 3839 5079 6449 8182 | 1459 2404 4474 5811 7231 8547 |
| 1154 3133 3971 5087 6485 8418 | 1511 2412 4481 5826 7333 8560 |
| 1464 3141 4132 5167 6791 8882 | 1512 2735 4541 5828 7354 8606 |
| 1514 3146 4189 5235 6963 8898 | 1630 2760 4884 5995 7475 8630 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:07/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:181 | DAY - MANI SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 529176 | 1st Prize Rs.50000/- 943617 |
| 2nd Prize Rs.7000/- 16975 | 2nd Prize Rs.7000/- 61891 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06722 09822 19214 29155 47568 | 08716 10208 10663 25217 25803 |
| 60399 65992 76061 81668 99279 | 26947 68118 85327 89374 99971 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0431 0648 2017 4426 4775 4792 6502 | 0237 1624 2868 3268 5203 7264 7691 |
| 7421 8349 9518 | 8435 9526 9734 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3193 3509 3949 4938 5938 6029 6522 | 0377 0459 1765 2385 3608 3846 6251 |
| 8254 8428 9714 | 7362 7833 8409 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1181 2317 3704 5295 7196 8970 | 0193 1678 3121 4762 5901 7228 9527 |
| 0047 1326 2321 3795 5379 7486 9023 | 0234 1682 3131 4893 5930 7359 9609 |
| 0072 1335 2332 3819 5429 7736 9024 | 0295 1724 3164 5021 5979 7404 9651 |
| 0106 1353 2342 3852 5779 7805 9169 | 0408 1791 3233 5212 6105 7918 9694 |
| 0119 1378 2399 4041 5859 7862 9211 | 0443 1901 3250 5226 6206 8058 9702 |
| 0137 1381 2401 4211 5989 8014 9305 | 0502 1986 3287 5236 6301 8162 9707 |
| 0306 1402 2410 4253 6033 8033 9470 | 0529 2081 3383 5269 6466 8450 9771 |
| 0395 1461 2434 4504 6050 8091 9594 | 0533 2311 3442 5321 6474 8491 9827 |
| 0705 1774 2682 4516 6438 8116 9655 | 0607 2404 3461 5397 6498 8900 9917 |
| 0754 1778 2905 4957 6511 8434 9773 | 1204 2544 3618 5445 6551 9071 9974 |
| 0892 1816 2982 5060 6747 8521 | 1269 2577 3893 5501 6643 9232 |
| 1107 1916 3028 5132 6929 8673 | 1277 2913 4217 5560 6800 9278 |
| 1132 1934 3180 5225 7017 8729 | 1466 3051 4385 5752 7038 9379 |
| 1152 2084 3406 5258 7105 8847 | 1520 3052 4483 5765 7139 9461 |
| 1163 2192 3617 5266 7151 8882 | 1599 3053 4620 5878 7201 9500 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:07/04/23

| DAY - KUMARAN SERIES Dr No:181 | DAY - VISHNU SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.50000/- 256734 | 1st Prize Rs.50000/- 178278 |
| 2nd Prize Rs.7000/- 78516 | 2nd Prize Rs.7000/- 64445 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02913 22776 41961 50577 56175 | 00133 03998 17279 37700 47374 |
| 61092 75458 76001 77562 81189 | 49210 51768 80054 86720 97859 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0279 0720 2687 4620 5302 6575 8062 | 0799 0848 2606 2959 3468 4813 6266 |
| 8664 8715 9051 | 7492 8481 8842 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1971 2852 3213 3490 4191 4850 7944 | 0764 3619 5542 5580 5867 6302 6496 |
| 8130 9869 9993 | 6632 7485 8900 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1726 3342 4454 5640 6850 8767 | 0130 1449 2908 4775 6615 7455 8986 |
| 0077 1925 3393 4566 5725 6917 8849 | 0193 1715 3176 4882 6639 7578 9102 |
| 0106 2100 3714 4602 5761 7013 8945 | 0396 1762 3370 4993 6664 7798 9145 |
| 0179 2108 3735 4764 5771 7324 9134 | 0588 1778 3484 5257 6705 7804 9236 |
| 0254 2247 3773 4808 5807 7490 9265 | 0753 1850 3505 5280 6707 7812 9377 |
| 0327 2296 3844 4943 5826 7557 9277 | 0786 1856 3520 5371 6788 7817 9411 |
| 0947 2335 3944 5010 5843 7635 9322 | 0803 2079 3534 5501 6794 7950 9511 |
| 0959 2429 4000 5035 5855 7675 9572 | 0906 2253 3572 5600 6822 8059 9638 |
| 1047 2567 4037 5146 5900 7734 9582 | 1092 2424 3765 5669 6867 8077 9712 |
| 1069 2746 4076 5160 5935 7956 9595 | 1168 2588 4045 5677 6887 8319 9887 |
| 1101 2838 4208 5238 5944 7972 | 1194 2632 4081 5727 7058 8484 |
| 1262 2858 4225 5370 5952 8056 | 1205 2646 4408 6038 7091 8661 |
| 1524 2884 4253 5398 6207 8112 | 1220 2671 4486 6124 7119 8697 |
| 1569 2982 4257 5522 6466 8653 | 1288 2692 4585 6251 7184 8854 |
| 1725 3093 4276 5614 6594 8760 | 1305 2712 4749 6553 7205 8909 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:07/04/23

| SWARNALAXMI SERIES Dr No:181 | DAY - LION SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 761425 | 1st Prize Rs.50000/- 371714 |
| 2nd Prize Rs.7000/- 83549 | 2nd Prize Rs.7000/- 14236 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14232 25745 33567 42341 56979 | 16896 25861 36257 45784 56897 |
| 63548 68468 71756 89542 96897 | 63241 71586 79242 83469 92575 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0544 1693 2406 3104 3545 4752 4877 | 1954 2487 2752 2999 5067 5646 8686 |
| 6947 8714 9703 | 8930 9606 9819 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0466 1820 2319 3513 5037 7893 8924 | 5110 5243 5919 5926 6323 6648 7118 |
| 9072 9204 9639 | 8232 8458 8514 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1419 2892 4480 5706 8148 9040 | 0069 1681 3367 5091 6248 7618 8940 |
| 0165 1430 3107 4531 5915 8183 9098 | 0102 1829 3381 5138 6281 7658 9183 |
| 0229 1511 3156 4554 5938 8214 9135 | 0182 2068 3420 5140 6528 7681 9413 |
| 0332 1809 3163 4564 6097 8268 9190 | 0275 2221 3510 5219 6541 7734 9431 |
| 0376 1954 3205 4572 6163 8296 9284 | 0283 2358 3587 5246 6598 7888 9538 |
| 0396 2077 3374 4793 6248 8381 9289 | 0300 2414 3597 5441 6624 7915 9588 |
| 0537 2149 3399 4803 6412 8543 9431 | 0396 2616 4299 5579 6676 7986 9722 |
| 0622 2251 3474 4983 6561 8613 9637 | 0465 2856 4327 5712 6740 8189 9835 |
| 0791 2345 3753 5012 6749 8665 9772 | 0469 2861 4347 5740 6827 8228 9847 |
| 0874 2447 3910 5060 6765 8673 9944 | 0514 2954 4390 5875 6933 8236 9910 |
| 0932 2494 3951 5071 6790 8718 | 0997 2978 4411 5969 7200 8336 |
| 0948 2558 4105 5484 7071 8791 | 1115 3081 4432 5983 7406 8445 |
| 1153 2654 4107 5540 7780 8828 | 1426 3096 4531 6032 7423 8616 |
| 1241 2731 4140 5565 8009 8829 | 1448 3127 4825 6137 7502 8758 |
| 1384 2798 4422 5667 8128 8946 | 1507 3347 5074 6146 7612 8938 |

# ప్రజల నెత్తిన రూ.10 కోట్ల కుచ్చుటోపీ

లో డబ్బులు డిపాజిట్ చేస్తే అధిక మొత్తంలో వడ్డీ ఇప్పి స్తామని చిత్తూరు కొంగారెడ్డిపల్లిలో ఎఆర్‌టి సంస్థ కార్యాలయంను నిర్వాహకులు ప్రారం భించారు. తమ సంస్థ చిత్తూరు, తిరుపతిల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసిందని ఈ సం స్థలో డబ్బులు డిపాజిట్ చేసిన వారికి వారం కు3శాతం వడ్డీ చెల్లిస్తామని సంస్థ నిర్వాహ కులు, ప్రతినిధులు ప్రజలను నమ్మించారు. ఈ మేరకు ఒక లక్ష రూపాయలు డిపాజిట్ చేసిన వారికి ఒక నెలకు 12 శాతం వడ్డీ సంస్థ చెల్లిస్తుండటంతో ఈ సంస్థలో ప్రజలు పోటీ పడి డిపాజిట్లు చేయడం ప్రారంభించారు. ప్రారంభంలో ఒకటి రెండు నెలల పాటు డిపాజిట్లకు సక్రమంగా వడ్డీ చెల్లించిన సంస్థ ఆపై వడ్డీ చెల్లించకుండా తమ సంస్థలో ఇతర పథకాల్లో వడ్డీ మొత్తంను డిపాజిట్ చేస్తే మరింత లాభం వుంటుందని నమ్మబలికి వడ్డీని సైతం చెల్లించడం నిలిపివేసింది. ఈ మేరకు చిత్తూరు నగర పంరిసర ప్రాంతాల్లో ఓవంద మంది బాధితులు సుమారు 5 కోట్ల రూపాయల మేరకు సంస్థలో డిపాజిట్లు చేశారు. అలాగే తిరుపతి కార్యాలయ పరిధిలో మరో వంద మంది ప్రజలు మరో 5 కోట్ల రూపాయల మేరకు ఈ సంస్థలో డిపాజిట్లు చేశారు. అయితే గత నెల రోజులుగా సంస్థ నిర్వాహకులు, సిబ్బంది డిపాజిటర్లకు కన్పించకుండా పోవడంతో తాము మోసపోయామని గుర్తించిన బాధితులు వారి ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే సంస్థ నిర్వాహకులు, ప్రతినిధులు ఇది వరకు వినియోగించిన ఫోన్‌నెంబర్లకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో నిజంగానే తాము మోసపోయామని భావించి బాధితులు రోడ్లెక్కారు. అలాగే ఈ సంస్థ ఒక గ్రాము బంగారంపై 4,200రూపాయల మేరకు రుణం మంజూరు చేస్తామని దీనికి వడ్డీ వుండదని చెప్పి బాధితులనుండి భారీగా బంగారంను సేకరించింది. ప్రస్తుతంసంస్థ నిర్వాహకులు, సిబ్బంది ఆచూకీ తెలియకపోవడంతో తాముసంస్థలో కుదవ పెట్టినబంగారం పరిస్థితిఏమిటని బాధితులు విలవిల్లాడుతున్నారు.

**స్థానికుడు మోసం చేయడని భావించి..:** చిత్తూరులో నిర్వహిస్తున్న ఎఆర్‌టి సంస్థ నిర్వాహకుడు రామ్‌నగర్ కాలనీకి చెందిన వ్యక్తికావడంతో అతనిని నమ్మి చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సంస్థలో పెద్ద ఎత్తున డిపాజిట్లు చేశారని అయితే అతను గత నెల రోజులుగా కన్పించడం లేదని బాధితులు ఆక్రోశించారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం బాధితులు విలేకరులతో మాట్లాడుతూ తమ డిపాజిట్లకు ఎక్కువ మొత్తంలో వడ్డీ వస్తుందని ఆశ పడి తమ వద్ద వున్న లక్షల రూపాయలు ఎఆర్‌టి సంస్థలో డిపాజిట్లు చేశామని, ఒకటి రెండు నెలల పాటు సకాలంలో వడ్డీ చెల్లించిన సంస్థ నిర్వాహకులు ఆపై సంస్థలోనే ఇతర పథకాలకు తమ నిధులు మళ్ళిస్తున్నట్లు మీరు సంస్థలో పెట్టిన పెట్టుబడికి పెద్ద మొత్తంలో వడ్డీ లభిస్తుందని నమ్మించి కాగితాలు, నోటితోనే ఇంత పెద్దమొత్తంలో డబ్బులు మీకు వస్తాయని చెప్పిమోసం చేశారని ఆరోపించారు. అనామక సంస్థలో పెట్టుబడులు పెట్టిమోసపోయిన తమకు పోలీసులు న్యాయంచేయాలని బాధితులు ఆవేదనతో చెప్పారు.

## ఉద్యోగుల మలిదశ ఆందోళన: సిఎస్‌కు కార్యాచరణ లేఖ అందజేత

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తోందని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆరోపించారు.తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఉద్యమాన్ని నిర్వహిస్తామన్నారు.ఇందులో భాగంగా మలిదశ ఉద్యమ కార్యచరణను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)ను ఆయనకార్యాలయంలో కలిసి లేఖను అందించామన్నారు.బొప్పరాజు మీడియాతో మాట్లాడితే ఉద్యోగులకు ప్రతినెల 1వతేదిన జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.సకాలంలో జీతాలు ఇవ్వకపోతే ఉద్యోగులకుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని బొప్పరాజు తెలిపారు.ఈఎంఐలు చెల్లించలేదని బ్యాంకులువడ్డీలు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.జీతాలు రాక లోన్‌యాప్స్‌లో లోన్ తీసుకుని ఉద్యోగులు ఆత హత్యలు చేసుకుంటున్నారన్నారు.అనంతపురానికరి చెందిన డీఆర్డీఏ ఉద్యోగి జీతంరాక లోన్‌యాప్‌లో రుణం తీసుకుని ఆత్మహత్య చేసుకున్నారన్నారు.మిగిలిన సంఘాలను ఉద్యమంలోకి రావాలని కోరామని బొప్పరాజు అన్నారు.డీఏ లెక్కలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. జీతం పెరిగితే సంతోషించే స్థితి నుంచి జీతాలు పడితే చాలు అన్న స్థితికి తెచ్చారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు అనా్యయం చేస్తున్నారన్నారు.నాలుగేళ్ళగా పేస్కేళ్ళు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వైద్య, పోలీస్ విభాగాలరు ఇచ్చే స్పెషల్ వేతనాలపై సైతం నోరు కదపడం లేదన్నారు.62 ఏళ్ళకు సర్వీస్ అన్నారు తప్పించి. అన్ని శాఖల్లో వర్తింపచేయడం లేదన్నారు.

### వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి.

**వృషభం:** ఉన్నతాధికారం లభిస్తుంది. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కన్య:** ఉద్యోగ సౌఖ్యం. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**తుల:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృశ్చికం:** సామాన్యంగా ఉంటుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**ధనుస్సు:** మనస్పర్థలకు అవకాశం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**మీనం:** ధార్మిక చింతన అలవడుతుంది. సామాన్య ఫలితాలు ఉంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నంది అవార్డులపై అపోహాలున్నాయి: పోసాని



**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్రాలకు ఇచ్చే నంది అవార్డులపై అనేక అపోహాలున్నాయని, గతంలో వీటిని గ్రూపులు,కులాల వారీగా పంచుకునే వారని ఏపీ చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి మండలి చైర్మన్ పోసాని కృష్ణమురళీ విమర్శించారు.చంద్రబాబు హయాంలో అవార్డులు పంపకాలు ఆ విధంగానే జరిగాయన్నారు. శుక్రవారం ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్ డే ఫస్ట్ షో' ప్రారంభ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు హయాంలో అవార్డులు పంపకాలు అత్యంత దారుణంగా కుల ప్రాతినిధ్యంతో జరిగాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ఫైబర్‌నెట్‌లో సినిమాలు చూసే అవకాశం ఏపీ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తాను రచయిత అనేక సినిమాలకు మాటలు రాసానన్నారు.నటుడిగాను పలు చిత్రాల్లో నటించాను, దర్శకత్వం వహించానన్నారు.ఏ చిత్రానికి అవార్డు ఇవ్వాలే దన్నారు. ఒక వర్గానికి చెందిన వారు గ్రూపులుగా ఏర్పడి అవార్డులు పంచుకున్నారన్నారు. చంద్రబాబు హయాంలో నంది అవార్డుల పంపకం ఎంత వివాదమైందో ఎవ్వరు మరువలేదన్నారు. మహా దిగ్గజాల పేరుతో ఏర్పాటు చేసిన అవార్డులు ఆప్‌కమింగ్స్‌కు కులం ప్రాధాన్యంగా ఇచ్చారన్నారు.అవార్డుల విషయంలో పలు అక్రమాలు జరిగాయన్నారు. టెంపర్‌లో నటనకుగాను కర్మకాలి తనకు అవార్డు ఇచ్చారన్నారు.అది కూడా తప్పక ఇవ్వని పరిస్థితుల్లో వేరు ఆప్షన్ లేక నాకు ఇచ్చారన్నారు. తాను కూడా అవార్డు తీసుకుందామనుకుని వెళ్లానన్నారు.అసలు ఎవరెవరికి ఏయే అవార్డులు ఇచ్చారో చూసానన్నారు. అప్పుడు అవార్డులు కమిటీలో 11మంది ఒక వర్గం వారే ఉన్నారన్నారు.దీంతో అవార్డులు ఇచ్చిన తీరు చూసి నచ్చక నాకు వచ్చిన దాన్ని కూడా వద్దని చెప్పానన్నారు. ఆ అవార్డు కులం కంపుకొట్టిందన్నారు. అవార్డులు అనేవి కులాలు,మతాలకు సంబంధం లేకుండా ఇవ్వాలన్నారు. తెలుగు ఇండస్ట్రీని కులాలు, మతాలు కాదు శాసించేది డబ్బు ఒక్కటేనన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు,నటుడు ఆలీ మాట్లాడుతూ చలనచిత్ర రంగానికి అన్ని విధాలుగా ముఖ్యమంత్రి జగన్ అండదండగా ఉంటున్నారు.ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' అనేది నిజంగా ఒక సంచలన ప్రయోగాత్మకాంశమన్నారు. సీఎం జగన్ చలనచిత్ర రంగాభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. ఫస్ట్‌డేఫస్ట్‌షో చూడటం అందరికి సాధ్యపడదని,అంతదాకా ఎందుకు థియేటర్‌లో సినిమా చూడటం చాలా మందికి సాధ్యం కాని అంశమేనని ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియేటివ్ హెడ్, నటుడు జోగి నాయుడు అన్నారు. సినిమా ఇండస్ట్రీకి సీఎం జగన్ ప్రభుత్వం ఎంతో గౌరవం ఇచ్చిందన్నారు.

సినిమా వాళ్ళంటే ఆయనకు ఎంతో గౌరవం అన్నారు.చిన్న నిర్మాతలకు ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' వరమని ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి అన్నారు. నిర్మాత మండలి అధ్యక్షుడు సి.కల్యాణ్, నిర్మాత రామ సత్యనారాయణలు మాట్లాడుతూ ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' మంచి కార్యక్రమం అన్నారు.

# అన్నప్రసాదాల తయారీకి మిల్లర్ల నుంచి బియ్యం సేకరణ!

## వేసవిలో రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు

## 29నుండి మే 1వరకు పద్మావతి పరిణయోత్సవాలు: ఇఒ



**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడ వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ నిత్యం లక్షమందిభక్తులు తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ దర్శనానంతరం, దర్శనానికి ముందు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులకు మరింత మెరుగ్గా నాణ్యమైన అన్నప్రసాదాలు వడ్డించేందుకు మిల్లర్ల నుంచి నేరుగా బియ్యం సేకరించేందుకు చూస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ప్రస్తుతం అన్నప్రసాదాల తయారీకి టెండర్లుద్వారా బియ్యం దిగుమతిచేసుకుంటున్నామని, దీనివల్ల కొందరు భక్తులు బియ్యం నాణ్యతపై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. భక్తులకు మరింత రుచికరంగా, నాణ్యమైన అన్నప్రసాదం అందించేందుకు నేరుగా మిల్లర్ల నుంచే మంచి నాణ్యతతో బియ్యం సేకరించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో 'డయల్‌యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు సూచనలు, సలహాలు,ఫిర్యాదులు చేశారు. ఇంకా పలు అంశాలపై టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి వీటిపై ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధులతో పలు అంశాలపై చర్చించారు. వెంగమాంబ అన్నదానం భవనంలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యత మరింత పెంచడానికి గతంలో లాగే మిల్లర్ల నుంచి బియ్యం సేకరించాలని నిర్ణయించమన్నారు. తిరుపతిలోని ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో ఆస్ట్రాలజీ కోర్సు ను, ఆకల్ట్ సైన్సెస్ విభాగాలను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న వేసవిసెలవుల్లో వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఏప్రిల్ 15నుంచి జులై 15వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందువల్ల సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి బ్రేక్, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, 300 రూపాయలు టిక్కెట్లను టిటిడి బోర్డు తగ్గించిందన్నారు. సామాన్యభక్తులకు వీలైనంత త్వరగా, సంతృప్తికరంగా దర్శనం చేయించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇఒ ఉద్ఘాటించారు. తిరుమలలో ఉన్న 7,500గదుల్లో 85శాతం సామాన్య భక్తులకే కేటాయిస్తున్నామన్నారు. తిరుమలలో ఆన్‌లైన్‌లో గదులు బుక్‌చేసుకున్న భక్తులు స్వయంగా వచ్చి,సిఆర్ఓ ప్రాంగణంలోని ఏఆర్‌పి కౌంటర్‌లో స్కానింగ్ చేసుకోవాలన్నారు. వారికి గది కేటాయించినట్లుగా మెసేజ్ వచ్చిన తరువాత సంబంధిత సబ్ కార్యాలయానికి వెళ్ళి గదులు పొందాల్సి ఉంటుంది. ఇతరులు ఎవరు వచ్చినా గదులు పొందలేరు. నిర్ణీత సమయం రెండుగంటల్లోపు భక్తులు గది తీసుకోకపోతే కాలపరిమితి ముగుస్తుందన్నారు. గదికి చెల్లించిన అద్దె తిరిగి ఇవ్వబడదు. ఫేస్‌రికగ్నషన్ టెక్నాలజీ వల్ల గదుల కేటాయింపు, నిర్ణీతసమయంలో గదులు ఖాళీ తదితర వివరాలను గణాంకాలతో ఇఒ మీడియాకు వెల్లడించారు. గతంలో కంటే మరిన్ని ఎక్కువ గదులు భక్తులకు కేటాయించే అవకాశం కలుగుతోందన్నారు. మే 2వతేదీ నుంచి 5వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు నిర్వహిస్తామన్నారు. తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో ఈనెల 29నుండి మే 1వతేదీ వరకు మూడు రోజులపాటు పద్మావతి పరిణయోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. మార్చినెలలో తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.57లక్షలుమంది ,కానుకల రూపంలో శ్రీవారి హుండీకి ఆదాయం 120.29 కోట్ల రూపాయలు లభించింది. 1.02కోట్లు లడ్డూలు విక్రయించారు. 8.25లక్షలమంది భక్తులు మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించారు.

# స్వామివారి నిజపాదదర్శనం సేవను పునరుద్ధరించండి

## పిఎసి 2లో పారిశుధ్యం అధ్వాన్నం

## 'డయల్ యువర్ 'ఇఒ'కు భక్తుల ఫిర్యాదు



**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపాన్ని కళ్ళారా వీక్షించి తరించాలనే ఆకాంక్ష కోట్లాదిమంది భక్తుల్లో రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇదే సమయంలో కలియుగప్రత్యక్షదైవానికి ప్రతి శుక్రవారం వేకువజామున నిర్వహించే పవిత్రమైన 'అభిషేకం' సేవ తరువాత ఉదయం నిజపాదదర్శనం సేవ కల్పించేవారు. స్వామివారి పవిత్రపాదాలను భక్తులు వీక్షించే భాగ్యం ఉండేది. అయితే కరోనా వైరస్ ప్రభావం తరువాత తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపయ్యింది. ఈ నేపథ్యంలో ఉదయంవేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని టిటిడి అధికారులు మార్పు చేశారు. శుక్రవారం ఉదయం స్వామివారి పాదాలను దర్శించుకునే భాగ్యం కొద్ది మంది భక్తులకు మాత్రమే కలిగేది. ఈ సేవను కొంతకాలం క్రిందట టిటిడి పాలకమండలి రద్దుచేసింది. తాజాగా శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి తమిళనాడు వేలూరునుంచి జగదీష్ అనే భక్తుడు నిజపాదదర్శనం సేవను పునరుద్ధరించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పందిస్తూ వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రాత్రివేళ నిరీక్షించే సామాన్యభక్తులకు ఎక్కువమందికి ఉదయం వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించే ఉద్దేశ్యంతో స్వామివారి నైవేద్యం ఆలస్యం కాకుండా ఉండేందుకే శుక్రవారం ఉదయం జారీచేసే నిజపాదదర్శనంసేవ టిక్కెట్లను టిటిడి బోర్డు తాత్కాలికంగా రద్దుచేసిందని తెలిపారు. నెల్లూరునుండి లీలాసాగర్ మాట్లాడుతూ ఇష్టదైవమ్ దర్శనానికి కుటుంబంతో కలసి కొద్దిరోజుల క్రితం తిరుమలకు వచ్చామని, పిఎసి 2లో లాకర్ తీసుకున్నాం. పారిశుధ్యం సరిగా లేదని, బాత్‌రూముల్లో బక్కెట్లు లేవని, వెంగమాంబ భవనంలో భోజనం నాణ్యత సరిగా లేదని, లడ్డూలు గట్టిగా ఉంటున్నాయని ఆవేదన చెందారు. వీటన్నిటిపై ఇఒ సమాధానంగా పిఎసిల్లో పారిశుధ్యం మెరుగుపడేలా చూస్తామన్నారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. జగిత్యాలనుండి గోవర్ధన్ మాట్లాడుతూ తిరుమలకు వచ్చినపుడు కరెంట్‌బుకింగ్‌లో లక్కీడిప్‌లో ఆర్జితసేవా టిక్కెట్ వచ్చింది. అరగంట ఆలస్యంగా వెళ్ళడంతో టిక్కెట్ రద్దయ్యింది. గూగుల్‌పే ప్రవేశపెట్టడం వల్ల భక్తులకు సులభంగా నగదు చెల్లించే అవకాశం కలుగుతుందని సూచించారు. దీనిపై సమాధానంగా లక్కీడిప్‌లో సేవా టిక్కెట్ పొందిన భక్తులు సొమ్ము చెల్లించేందుకు గూగుల్‌పే, ఫోన్ పే విధానాన్ని ప్రవేశపెడతామని వివరించారు. బెంగళూరు నుండి చైతన్య మాట్లాడుతూ కల్యాణి విశ్రాంతి గృహంలో గదిని పొందామని, అయితే గది తీసుకున్న అర్థగంట వరకు కూడా శుభ్రం కాలేదని, దీనివల్ల స్నానం చేసి దర్శనాలకు వెళ్ళడం ఆలస్యమవుతోందని అన్నారు. ఇలాంటి వాటిపై పర్యవేక్షణ మరింతగా వుండేలా చూస్తామని ఇఒ తెలిపారు. విశాఖపట్నం నుంచి అప్పన్న మాట్లాడుతూ శ్రీవారి సేవకులతో తిరునామం పెట్టించాలని, విశాఖలోని టిటిడి వెంకన్న ఆలయంలో ఆర్జితసేవలకు భక్తులను అనుమతించాలని కోరారు. ఇక్కడ కూడా భక్తులకు వెంకన్న లడ్డూప్రసాదం,అన్నప్రసాదాలు అందించాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ నెలరోజుల్లో ఆర్జితసేవలకు భక్తులను అనుమతిస్తామని, లడ్డూప్రసాదం,అన్నప్రసాదం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

కరీంనగర్‌నుండి సరితారెడ్డి మాట్లాడుతూ అంగప్రదక్షిణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వండని కోరారు. ఇందుకు సమాధానంగా అంగప్రదక్షిణ టోకెన్లు పరిమితం కావున, ఆఫ్‌లైన్‌లో భక్తులు అందుకోవడానికి ఎక్కువ సమయం వేచివుండాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నామన్నారు. విజయవాడకు చెందిన సుబ్రమణ్యం మాట్లాడుతూ వృద్ధులకు దర్శన టోకెన్లతోబాటు గదులు కూడా కేటాయించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా లక్షమం దివరకు రోజుకు భక్తులు వస్తున్నారు. పరిమితంగా గదులు ఉన్నాయి. దర్శన టోకెన్లు, టిక్కెట్లు కలిగిన భక్తులు తిరుపతిలో గదులు పొంది తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఒలు భాస్కర్(ఆర్2), శెల్వం,ఐటి విభాగం జిఎం సందీప్‌రెడ్డి, కేటరింగ్ అధికారి శాస్త్రి,ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీని వాసులు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఓ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# మేలు జరిగిందని నమ్మితేనే ఆశీర్వదించాలని అడుగుతున్నాం: మంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకునేందుకే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వ హిస్తున్నామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1.60 లక్షల గృహాలను గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు సందర్శించి మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ప్రజల స్పందనను తెలుసుకుంటారన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం, ఏ పార్టీ చేయని విధంగా ఎన్నికలకు సమయం ఉండగానే ఇప్పటివరకు ప్రజలకందిన సంక్షేమాన్ని, సుపరిపాలనను తెలుసుకొనేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నామన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా నకరికల్లు మండలంలోని కుంకలగుంట, రాజుపాలెం మండలంలోని అంచులవారిపాలెం గ్రామాలలో స్వయంగా నేను పర్యటించానని 10 ఇళ్ళకు వెళ్ళి పరిశీలించామన్నారు. వారి స్పందన సంతోషకరంగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ పాలన కంటే మెరుగైన విధంగా చిత్తశుద్ధితో పారదర్శకంగా పని చేస్తున్నామని ప్రజలు విశ్వసించారన్నారు. కులం, మతం పేరు చెప్పి ప్రజలలో విద్వేషాలు రెచ్చగొట్టకుండా మేలు జరిగిందని నమ్మితేనే మమ్మల్ని ఆశీర్వదించమని, ముఖ్యమంత్రి జగన్‌కు అండగా ఉండమని అడుగుతున్నామన్నారు. సచివాలయం పరిధిలో ప్రతి క్లస్టర్‌లో 14 రోజుల్లో ఈ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు వెన్న హనుమారెడ్డి, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబ శివరావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ పెండెం బాబూరావు, మండల కన్వీనర్లు షేక్.నాగూర్ మీరాన్, ఏపూరి శ్రీనివాసరావు, రాయపాటి పురుషోత్తమరావు, మండల నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

# నౌకాదళ కమాండో గోవింద్‌కు అంతిమ వీడ్కోలు

- స్వగ్రామం పర్లలో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు
- వందలాదిగా తరలివచ్చిన యువత
- నివాళులర్పించిన మాజీ ఎంపి బొత్స ఝాన్సీ, నేవీ అధికారులు



**విజయనగరం, ఏప్రిల్7 ప్రభాతవార్త :** తూర్పు నౌకాదళంలో మెరైన్ కమాండోగా శిక్షణ పొందుతూ కోల్‌కతాలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన చీపురుపల్లి మండలం పర్ల గ్రామానికి చెందిన చందక గోవింద్ భౌతిక కాయానికి ఆయన స్వగ్రామమైన పర్లలో శుక్రవారం అభిమానులు, స్నేహితులు, బంధువుల అశ్రునయనాల మధ్య పూర్తి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. విశాఖ నుంచి నావికాదళ అధికారులు గోవింద్ భౌతిక కాయాన్ని పర్ల గ్రామానికి శుక్రవారం ఉదయం సైనిక వాహనంలో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన, పరిసర గ్రామాలకు చెందిన యువత పెద్ద ఎత్తున మోటారు సైకిళ్లతో అంతిమయాత్రలో పాల్గొని పర్లలోని గోవింద్ ఇంటికి ఆయన భౌతిక కాయాన్ని తీసుకువెళ్లారు. గోవింద్ విధులు నిర్వహిస్తున్న విశాఖలోని ఐ.ఎన్.ఎస్.కర్ణ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ చేతన్ ఆర్ ఉపాధ్యాయ గోవింద్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. ఐ.ఎన్.ఎస్.కర్ణలో విధులు నిర్వహిస్తున్న గోవింద్ సహ అధికారులు, సిబ్బంది అంత్యక్రియల్లో పాల్గొని తమ సహచరుడికి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా యంత్రాంగం తరపున చీపురుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి అప్పారావు, స్థానిక ఇన్‌ఛార్జి తహశీల్దార్‌లు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున గోవింద్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లు నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

**గోవింద్ కుటుంబాన్ని ఆదుకుంటాం : మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి:** అమరజవాన్ చందక గోవింద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి హామీ ఇచ్చారు. చీపురుపల్లి మండలంలోని పర్ల గ్రామంలో గోవింద్ మృత దేహానికి సైనిక లాంచనాలతో శుక్రవారం అంత్య క్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బొత్స ఝాన్సీ లక్ష్మి హాజరై, గోవింద్ కుటుంబాన్ని ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంత్యక్రియలకు హాజరైన నేవీ, సైనిక సంక్షేమశాఖ అధికారులతో మాట్లాడారు. వెం టనే పింఛన్ మంజూరుచేయాలని, ఆ కుటుంబానికి అందాల్సిన సహాయంత్వరగా అందేలా చూడాలని కోరారు. అవసరమైన సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేయాలని తహశీల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనికసంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, ఇప్పిలి అనంత, బెళ్ళానవంశీ,గణేష్,పలువురుఅధికారులు పాల్గొన్నారు.

# దేశప్రజలు సంతోషంగా ఉండాలి

## కేంద్రమంత్రి స్మృతి జుబిన్ ఇరానీ



**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశప్రజలు సంతోషంగా ఉండాలని, ప్రజలకు మంచి జరగాలని కేంద్ర మహిళశిశుఅభివృద్ధి వ్యవహారాలశాఖల మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ స్వామివారిని ప్రార్థించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో మంత్రి ఇరానీ ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం రంగనాయకుల మండపం లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు. కేంద్రమంత్రి వెంట బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.



# ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.20లక్షలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీబిసి ట్రస్ట్‌కు దాత 20లక్షలు రూపాయలు చెక్కులను అందజేశారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో జంషెడ్‌పూర్‌కు చెందిన సర్‌లాల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘవేంద్ర 20లక్షలు రూపాయలు విరాళాల చెక్కులను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందించారు.

# మొదటిఘాట్‌లో చెట్టును ఢీ కొన్నకారు



**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాత వార్త ప్రతినిధి:** వేంకటేశ్వర స్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణమైన కర్నాటకరాష్ట్రం కోలారు సమీపంలోని భక్తులు ప్రయాణిస్తూ కారు మొదటి ఘాట్‌లో అలిపిరికి చివరన శుక్రవారం సాయంత్రం అదుపుతప్పింది. రోడ్డుపక్కనే చెట్టును ఢీ కొంది. ఈ ప్రమాదంలో భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న టిటిడి విజిలెన్స్,వాహనాల క్లియరెన్స్ అంబులెన్స్ కారును పక్కకు తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. డ్రైవర్ అజాగ్రత్తతోనే ఈ ప్రమాదం జరిగింది.

# స్కేటింగ్ రింగ్ ప్రైవేటీకరణ జరపాలి

## క్రీడాకారుల తల్లిదండ్రులు



శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్

**తిరుపతి (విద్య), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తిరుపతి స్పోర్ట్స్ అథారిటీ విసి ఎండి హార్షవర్ధన్ వెంటనే తిరుపతి స్కేటింగ్ రంక్ ప్రైవేటీకరణ చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉన్న స్కేటింగ్ గ్రౌండ్ పిల్లల తల్లిదండ్రులైన తాము మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియం అయిన ఫటిల్ కోర్టు టెన్నిస్ కోర్టులు ప్రైవేటీకరణ చేయడంవల్ల అక్కడ విద్యార్థులకు సౌకర్యంగా ఉందని అదే విధంగా స్కేటింగ్ గ్రౌండ్‌ను కూడా నిష్ణాతులైనటువంటి కోచ్ ద్వారా శిక్షణ అందించాలని ఉద్దేశంతో ప్రైవేటీకరణను కోరుకుంటున్నట్లు స్కేటింగ్ క్రీడాకారుల తల్లిదండ్రులు తెలిపారు.

# డివిస్ ల్యాబ్‌చే రూ.కోటితో 8 ఆర్ఒ ప్లాంట్లు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలో దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల నుంచి విరాళాల వెల్లువ వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాదుకు చెందిన డివైస్ లాబోరేటరీస్ అధినేత మురళి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శన ఏర్పాట్లు చేసారు. స్వామి అమ్మవార్లనుదర్శించుకున్న ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. అలాగే ఆలయ పరిపాలన, తరువాత భక్తులకు సంబందించిన సౌకర్యాల కల్పనకు సంబంధించి, ఆలయంలో అమలు చేస్తున్న కాటేజీల పథకాలకు సంబంధించి వివరించారు. ఈ పథకాలతో పాటు నిత్యాన్నదాన పథకానికి సంబంధించి మురళికి తెలిపారు. దాంతో మురళి మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు వస్తున్న సందర్భంగా తాము ప్రతినిధులతో చర్చించుకొని నిర్ణయం తీసుకుం టామని అయితే రూ.కోటి విలువ చేసే ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటుకు భరోసా ఇచ్చారు. అలాగే దేవస్థానంకు సంబంధించిన 8 ప్రదేశాల్లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయుటకు పరిశీలించినట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు.దేవస్థానం అతిధి గృహాలైన కైలాససదన్,గంగా సదన్, భరద్వాజ సదన్,టూరిస్టు బస్టాండు,రాజగోపురం వద్ద ఆర్‌టిసి బస్ షెల్టర్, దేవస్థానం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. 'శివయ్య జలప్రసాదం' అనే పేరుతో డివైస్ సంస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో డివైస్ లాబోరేటరీస్ అధినేత మురళికి వినతి పత్రం అందిస్తున్నచైర్మెన్ శ్రీనివాసులు

# ఒబిసిల ఉద్యమానికి స్టాలిన్ నాయకత్వం అభినందనీయం: కేసన

**గుంటూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఓబిసిల కులాల గణాంకాలను కోరుతూ చేపడుతున్న ఉద్యమానికి బహుజనుల నేత తమిళనాడు సిఎం స్టాలిన్ కీలకపాత్ర పోషించటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. ఇటీవల న్యూయియఢిల్లీలో కాంగ్రెస్ సహ భాజపా యేతర పార్టీ నాయకులతో సమా వేశం నిర్వహించిన స్టాలిన్ ఓబిసి గణాంకాలను సేకరించాల్సిందే అని లేదంటే అసలు జనాభా గణనే బహిష్కరించాలనే తరహాలో కేంద్రప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయ టం సమంజసమే అన్నారు. కేంద్రంలో ఉన్న ఓబిసి కమిషన్ మొక్కుబడిగా పనిచేస్తోందని విమర్శించారు. అధికార పార్టీ బిసిల సంక్షేమ పథకాల గురించి మోసపూరిత ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. నిజంగా భాజపాకు బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణం బిసి కులాల గణాంకాల సేకరణకు ఉత్తర్వులు జారీచేయాలని డిమాండ్ చేశారు.. బీహార్, హార్యానా వంటి ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి గణాంకాలు సేకరించటానికి ముందుకు వచ్చాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాకుండా కేంద్రప్రభుత్వమే ఎస్సీ,ఎస్టీ తరహాలో బిసి కులాల వివరాలను సేకరించాల్సిందేననీ కేసన' డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బిసి సాంస్కృతిక కళామం డలి రాష్ట్ర కార్యదర్శి ముప్పానా వెంకటేశ్వర్లు, యువ జన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బిసినేతలు తాడికొండ నరసింహారావు, పూర్ణచంద్ర, గోపీ, ఎస్సీ నాయకులు సముద్రాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న అధ్యక్షుడు కేసన తదితరులు

వార్త

నియంతృత్వంతో సహా, ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.

-క్యూమాన్

# వాయిదాలపర్వం!


ఎన్నో ప్రజాసమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశదశా నిర్దేశించాల్సిన, ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా, రాజ్యాంగాన్ని పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు అధికార విపక్షాల పరస్పర డిమాండ్లు, నిరసనలు, గొడవల మధ్య ఏ అంశంపై సజావుగా, సమగ్రంగా చర్చ జరగకుండానే గురువారం ముగిశాయి. జనవరి 31వ తేదీన ప్రారంభమైన ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరిగాయి. అయితే ఇందులో ప్రజా సమస్యల కంటే పారిశ్రామికవేత్త అదానీ అవకతవకలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి విచారణ చేయించాలని విపక్షాలు, బ్రిటన్‌లో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని అధికార పక్షం పట్టు విడుపు లేకుండా పోరాడడంతో మొత్తం సమావేశాలు వాయిదాలపర్వంలోనే నడిచాయని చెప్పొచ్చు. ముఖ్యమైన అంశాలపై తమకు మాట్లాడేఅవకాశం లభించలేదని విపక్షాలు, ఈ వాయిదాలపర్వానికి విపక్షాలే కారణమని అధికారపక్షం పరస్పర విమర్శనాస్త్రాలు సంధించుకున్నాయి. సమావేశం జరిగిన చివరి రోజు కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ డిఎంకె ఎంపిలు నినాదాలతో వెల్‌లోకి దూసుకువచ్చారు. దీంతో సభను నిరువధికంగా వాయిదావేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. ఆరునిమిషాల్లోనే సభ ముగిసిపోయింది. రాజ్యసభలోనూ సమావేశాలు ఇందుకు భిన్నంగా జరగలేదు. పార్లమెంట్ ఉభయసభలు వాయిదాపడిన తర్వాత అక్కడి నుంచి విజయ్‌చౌక్ వరకు 'తిరంగా మార్చ్' పేరుతో విపక్షాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. సంప్రదాయం ప్రకారం స్పీకర్ ఇచ్చిన తేనేటి విందుకు పలువురు విపక్షనేతలు గైర్హాజరయ్యారు. దాదాపు యాభై లక్షల కోట్ల బడ్జెట్‌తోపాటు ఎన్నో బిల్లులను ఎలాంటి చర్చకు అవకాశం లేకుండా ఆమోదముద్ర వేశారు. పార్లమెంటు జరుగుతున్న తీరుపట్ల ప్రజాస్వామ్యం మంట గలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. అర్థవంతమైన చర్చలకు అవకాశం లేకుండాపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అటు లోక్‌సభలో కానీ, రాజ్యసభలోకానీ ఎంతో అర్థవంతమైన, లోతైనచర్చలు జరిగేవి. గౌరవసభ్యులు కూడా ఎంతో హుందాగా ప్రవర్తించడమేకాక తాము మాట్లాడబోయే సబ్జెక్టుపై సమగ్ర అధ్యయనం చేసుకొని వచ్చి పార్లమెంటులో ప్రసంగించేవారు. 1954లో అత్యున్నతమైన ఈ సభలు 137రోజుల నుంచి 151 రోజులవరకు నిర్వహించేవారు. ఇది క్రమేపీ తగ్గుకుంటూవచ్చి 2018 నాటికి 63 రోజులకు కుదించబడింది. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభల సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సిన దేశ అత్యున్నత ప్రజావేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశం లేకపోవడం సమస్యలు సృష్టించుకొని దానిపై పట్టుబట్టడంతో వాయిదాలపర్వం కొనసాగడం దురదృష్టకరం. రాజ్యాంగం ప్రకారం స్పష్టమైన నిబంధనలతో ఏర్పడ్డ దేశఅత్యున్నత పార్లమెంటులో పరిస్థితి ఈవిధంగా ఉంటే శాసనసభల్లో జిల్లాపంచాయతీ, మున్సిపాలిటీలు, తదితర స్థానికసంస్థల సమావేశాల్లో ఏవిధంగా జరుగుతాయి? ఈసభల నిర్వాకంద్వారా ఎలాంటి సంకేతాలిస్తున్నారో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రోజుల తరబడి సభను వాయిదాలు వేస్తున్నారంటే అధికారంలోఉన్న నేతలు అనుకుంటే సభలు నిర్వహించలేకపోయే వారా? అనే సంశయం కలగకతప్పదు. అందుకే 'పలుకేడిది భాగవతమంటా పలికించేడివాడు రామభద్రుడట' అన్నట్లు చర్చకు రాకూడదనే వ్యూహంలో భాగంగానే అలా వ్యవహరించారనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఇక ప్రజాస్వామ్యంలో అత్యున్నత వేదిక లోక్‌సభకు సంబంధించి సర్వాధికారి స్పీకరే. ఏకోణంలో చూసినా అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన కుర్చీ అది. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఏదో ఒకరిద్దరు ఒకటి, రెండు సందర్భాల్లోతప్ప అందరూ ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించారు. సామాన్య ప్రజల్లో కూడా స్పీకర్ అంటే ఇప్పటికీ గౌరవ భావాలున్నాయి. పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టకుండా ప్రతిపక్షాన్ని అసంతృప్తికి గురిచేయకుండా స్పీకర్ నిష్పక్షపాతంగా చాకచక్యంగా హుందాగా వ్యవహరించాలి. ఇది కత్తిమీద సాములాంటిది. అందులో సందేహం లేదు. ప్రధానంగా సొంతపార్టీ ఆగ్రహానికి గురికాకుండా ప్రజా సమస్యలను సమగ్రంగా చర్చించేందుకు అవకాశంఇస్తూ ప్రజాప్రయోజనాలను కాపాడుతూ మరొకపక్క స్పీకర్ పదవికి పక్షపాతదృష్టి సోకకుండా వ్యవహరించాల్సిన అత్యంత క్లిష్టమైన బాధ్యతఅది. చెప్పినంత సులభంకాదు. దీనికి ఎంతో ఓర్పు, నేర్పు, విషయ అవగాహన అన్నింటి కంటే మించిసమయస్ఫూర్తి ఎంతోఅవసరం. ఇప్పటివరకు లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన వారందరూ ఆస్థాయిలో వ్యవహరించారని చెప్పలేం కానీ అధికశాతం ఈ పదవికి వన్నెతెచ్చారు. ప్రస్తుత స్పీకర్ ఓంబిర్లా బాధ్యతాయుతంగా సభ హుందాతనాన్ని కాపాడుతూ, నిర్వహించడంలో అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమావేశాల నిర్వహణకు కోట్లాదిరూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నారు. ఏది ఏమైనా ఇంతపెద్దఎత్తున ప్రజాధనాన్ని ఖర్చుయ్యే పార్లమెంటు సమావేశాలు సమగ్రమైన చర్చలేకుండా ముగియడం దురదృష్టకరం. పాలకులు, ప్రతిపక్షాలు ప్రజాప్రతినిధులు అనుకునేవారు ప్రజాధనానికి కాపలాదారులనే విషయం విస్మరించకూడదు. పార్లమెంటు ఉభయసభలు జరిగిన తీరు ప్రజాస్వామ్యవాదులెవరికైనా బాధ కలుగుతుంది. రాజకీయ వ్యవస్థపై విరక్తి కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థ పట్ల అవిశ్వాసం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యవ్యవస్థ మనుగడకే ప్రమాదకరం.

ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి.



శామ్యూల్ జాన్సన్

జీవన పోరాటంలో పొదుపు సగభాగం ఆక్రమిస్తుంది. సంపాదించడం కన్నా దానిని సక్రమంగా ఖర్చు చేయడమే కష్టమైన పని.



స్వర్గాన్

## ప్రజావాక్కు

### సరళమైన భాషలోనే బిల్లులు రావాలి

బిల్లుల ముసాయిదాలనుసామాన్యులు అర్థంచేసుకునేలా సరళమైన భాషలో రూపొందించాలని పార్లమెంటరీ ప్యానెల్ సిఫార్సును కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి. ప్రస్తుతం కేంద్ర న్యాయమంత్రిత్వశాఖలోని ముసాయిదా బిల్లులన్నీ దేశంలోని మేధావులు, చట్టపరమైన చతురత, పరిజ్ఞానం ఉన్నవారే అర్థం చేసుకోగలరని పేర్కొంది. ఎంపిలకు కూడా పార్లమెంటుకు సమర్పించే బిల్లులను అర్థం చేసుకొని తద్వారా అర్థవంతమైన చర్చలో పాలు పంచుకోలేకపోతున్నప్పుడు ఒక సామాన్యులు అర్థంచేసుకోవడం చాలా కష్టం. అందువల్ల ప్రతిపాదిత లక్ష్యంగురించి సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా సరళమైన భాషలో బిల్లులను రూపొందించాలి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2022, ఇండియన్ టెలికమ్యూనికేషన్ బిల్లు-2022వంటి బిల్లులను ప్రభుత్వంఇటీవల తీసుకొచ్చింది. వాటిని అర్థం చేసుకోవడం సామాన్యులకు చాలా కష్టం. శాసన విభాగం కీలకమైన ఆదేశం ఏమిటంటే కీలకమైన ప్రభుత్వ పత్రాలనుపరిశీలించడం, వివిధ మంత్రిత్వశాఖల ముసాయిదా ఆర్డినెన్స్‌లు, బిల్లులను రూపొందించడంలో సహాయపడటం, తద్వారా అవి పార్లమెంటరీ, న్యాయపరమైన పరిశీలన సమయంలో మంచిగా ఉండగలవు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలా కీలకమైనవి. డెమొక్రసీ గురించి అందరికీ తెలియాలి. రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపన చేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశం ముందుంది. ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజాసమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### ఆరోగ్యభారత్

ప్రభుత్వాలు ప్రజలకు కనీస వసతులుఅయిన నీరు, ఆహారం, రక్షణ కల్పించాల్సిన ప్రాథమిక హక్కు. భారత్‌లో పెరు గుతున్న జనాభాకి తగిన వైద్యసిబ్బంది, ఆరోగ్యంపై ఆరుశాతం వ్యయంకేటాయింపుతో అవయవదానంపై అవగాహనంతో అందరికీ ఆరోగ్యంసాధ్యం. యుఎన్ఒ 2030 సంవత్సరం నాటికిఅందరికీ ఆరోగ్యం అందించాలని కృషి చేస్తున్నది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభించింది.

-షేక్ మీరా, రాజమండ్రి

### పౌర స్పందనకు తిలోదకాలు!

నేటిస్వార్థపూరిత సమాజంలో 90శాతం జనాభా నీతి, నిజాయితీ, న్యాయం, మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వారికి చేసిన మేలును తుంగలోతొక్కి చిన్న, పెద్దమనుషులు అని చూడకుండా తమకు గిట్టని వారిపై దారికాచి దౌర్జన్యాలు, దాటి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. కుటుంబ తగాదాలు, అణచివేత ధోరణి, పాతకక్షలతో కక్షసాధిస్తున్నారు. అందులో సంఘం, కులాలు, పాలోళ్ల వంటి వర్గీయుల్లోని అమాయకులను ఘోరమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు. జుట్టుపట్టి కొట్టి, బూతులు తిడుతూ మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అయితేకళ్లముందే ఇంతజరుగుతున్నా తమకు పట్టనట్టు సమాజం, ప్రజలు, పౌరులు ప్రతిస్పందనకు తిలోదకాలిస్తున్నారు. అన్యాయాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. అంతేకాకుండా నిజమేదో, అబద్ధమేమిటో తెలుసుకోకుండానే బాధితులనే ఈసడిస్తూ ఆరోపణలు, విమర్శలు చేయడం గమనార్హం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ర్యాగింగ్ వద్దు

ర్యాగింగ్ ఘటనలు పెరుగుతున్నాయి. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాలు ఉన్నా వాటి అమలు సక్రమంగా జరగడం లేదు. ర్యాగింగ్ నిరోధక చట్టం సక్రమంగా అమలు చేసి దోషులను కఠినంగా శిక్షించాలి. అభంశుభం తెలియని విద్యార్థులు ఆత్మహత్య చేసుకోకుండా కాపాడి, వారికి బంగారు భవిష్యత్తు అందించాలని ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకున్ని విద్యాసంస్థల్లోనూ, విద్యార్థి సంఘాలతో కలుపుకొనిఅవగాహనసదస్సులు జరపాలి. అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘంఎన్నికలు నిర్వహించాలి. ర్యాగింగ్ వద్దని సీని యర్లు భావించాలి. జూనియర్లకు సలహాలివ్వాలి. సహాయం చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అతిథిగృహాలను ఏర్పాటు చేయాలి

పాత మండల కేంద్రాలలో అతిథిగృహాలను ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను ప్రభుత్వంగుర్తించాలి. ప్రస్తుతం ఈ అతిథిగృహాలు అరకొరగానే ఉన్నాయి. అతిథిగృహాలను నిర్మించడం వల్ల మంత్రులు, జిల్లాస్థాయి అధికారులు వచ్చినప్పుడు వారు ఈ గృహాలలో కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, ప్రజలను కలవడానికి కూడా అవకాశం ఉంటుంది. ఈ గృహాల ఏర్పాటుకు అవసరమయ్యే నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. కేవలం నిధులను విడుదల చేయడమేకాదు గృహాల నిర్మాణ పనులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

-షేక్‌అస్లాం ఫరీఫ్, శాంతినగర్

# ప్రజా చైతన్యమే పరిష్కారం

**నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు, నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు, అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్ఠాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ పాలకపెద్దల పనిముట్టుగా ఉపయోగపడుతుందనే ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా కొందరు నేతలు తాము ఊదిందే నాదం, వాగిందే వేదంలా వ్యవహరించడం కూడా ఈ దురదృష్టపు పరిస్థితులకు దారితీస్తున్నది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు.**

దామెర్ల సాయిబాబ

నిజం గెలిచే మాట వాస్తవమే కావొచ్చు. కానీ గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటే. కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారుకాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతలకు ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. రాజకీయాలకు అర్హత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అని కాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ వాలిపోతున్నారు. ఇది రానురానుపెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమే కాదు. ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులు అయితే ప్రజలు బికారులు అవుతారని, కచ్చితంగా పాలకులు వ్యాపారాల్లోకి అడుగిడరాదని చాణుక్యుడు ఆనాడే చంద్రగుప్తుడికి ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీత దాటితే ధరలు పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతేమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఆ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు వ్యాపారాలు చేసేందుకు ఇష్టపడేవారు కాదు. అంతేకాదు తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు అంతగా కన్పించదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయాల్లో విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. ప్రజలకు, వారిసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని ఎప్పుడూ విస్మరించేవారు కాదు. అందుకే ఎంతో మంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు కీలకమైన మంత్రి పదవి, ముఖ్యమంత్రిత్వం నిర్వహించినా చివరకు తమకంటూ ఏమీ మిగుల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకునిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉన్నారు. సర్దార్‌వల్లభాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి మహానుభావులు ఎందరో, మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి టంగుటూరి ప్రకాశం పంతులు, దామోదరం సంజీవయ్య వంటివారు ముందు వరుసలో ఉంటారు. ముఖ్యమంత్రిగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు, అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతి జిడ్డు అంటకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు. అలాగే సంజీవయ్యకూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు ఫిర్యాదులు అందాయట. కొందరు ఢిల్లీ నుంచి కాంగ్రెస్ నేతలు కర్నూల్‌కు వచ్చి స్థానిక నాయకుడు ఒకరిని వెంటబెట్టుకొని సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో ఉన్న ఆయన తల్లికి కుమారుడు సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారని సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే 'మావాడికి ఏమైనా జీతం పెరుగుతుందా అని అడిగిందట. జీతం పెరిగితే ఈ కట్టెలపొయ్యిని వదిలించుకొని బొగ్గులపొయ్యిఅయినా కొనుక్కుంటాను' అనడంతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారట. అంతటి స్థాయికాకపోయినా వావిలాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు లాంటివారిని ఎందరినో ఉదహరించుకోవచ్చు. కానీ రానురాను అలాంటి నిస్వార్థపరుల సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారాలను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలను దోపిడీ, దగాలకు గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలున్న ప్రజాప్రతినిధులు వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమనిబంధనలు చట్టంలో

ఒక్క మాట

పొందుపరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్యచట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులోకానీ, ఏ కాంట్రాక్టులో కానీ, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. కానీ ఇప్పుడు జరుగుతున్నదేమిటి? నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా చేసుకొని వ్యాపారాల్లోకి దిగిపోతున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే అక్కడ వాలిపోయేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలకపదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారంలో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా, మిత్రుల పేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇదీఅదీ అని కాదు. లాభాలు అధికంగా ఉన్నవాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించినా, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి కాంట్రాక్టులు చూడండి, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వామ్యమైపోయారు. ఒకనాడు మద్యం వ్యాపారులు అంటేనే సంఘంలో ఎంతో చులకనగా ఉండేది. ఇప్పుడు పాలకులే నేరుగా మద్యం దుకాణాలు పెట్టి అమ్మిస్తున్నారు. ఇక కాంట్రాక్టుల విషయం పరిశీలిస్తే ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎవరిదో ప్రజలకు తెలుసు. లాభసాటిగా ఉన్న ఏ బడావ్యాపారం అయినా తీసుకోండి అందులో పరోక్షంగా పెద్దలపాత్ర కన్పించకపోదు. వాటిలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏయే కాంట్రాక్టులు చేసుకుంటున్నారు, ఎవరికి మద్యం వ్యాపారాలున్నాయి? కార్లు, డీలర్‌షిప్‌లు ఎవరివి? విద్యాసంస్థలు ఎవరివి? ఎవరు నడుపుకుంటున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. ఆయా ప్రాంతాల్లో ఎవరిని అడిగినా చెప్తారు. ఈ ధోరణి ఇలాగే పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే ఈ పోటీలో నిలబడగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన అపార అనుభవం ఉన్న బడావ్యాపారులు సైతం వీరితో పోటీపడలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రాజకీయ నాయకుల అండదండలు లేకుండా వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఒకవేళ అధికారంలో ఉన్న వారికి దక్షిణతాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకుని వ్యాపారాలు కొనసాగించుకొంటే, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైతే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఆ ఒత్తిడులు, వేధింపులు తట్టుకోలేక కొందరు తమవ్యాపారాలకే మంగళం పాడుకుంటున్నారు. కొందరు కాంట్రాక్టర్లకైతే ఏళ్ల తరబడి బిల్లులు రావు. మరెన్నో ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తున్నది. కొందరు సంపన్నులు భారతదేశ పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ ఏదో వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19లో ఏకంగా దాదాపు ఆరులక్షల డెబ్బైఆరువేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఆ మధ్య పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయమంత్రి ప్రకటించారు. అయితే డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన వ్యవహారశైలితో అక్కడ కూడా పరిస్థితులు వికటించడంతో కొంతవరకు తగ్గినా ఇప్పుడు బైడెన్ రాకతో పుంజుకుంటున్నది. రెండూ దేశాల్లో ఏకకాలంలో పౌరసత్వం కలిగి ఉండేందుకు మన రాజ్యాంగం అనుమతించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు, నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు, అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ పాలకపెద్దల పనిముట్టుగా ఉపయోగపడుతుందనే ఆరోపణలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయాలు పతనావస్థకుచేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగాకొందరు నేతలు తాము ఊదిందే నాదం, వాగిందే వేదంలా వ్యవహరించడం కూడా ఈ దురదృష్టపు పరిస్థితులకు దారితీస్తున్నది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు.

# సమాజాభివృద్ధిలో సామాజిక శాస్త్రాలు కీలకం

రావుశ్రీ

ఈ రోజు మనం చూస్తున్న, నివసిస్తున్న ఈ నవ నాగరికత ప్రపంచం ఇలా ఉండటానికి కారణం అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాలు. తద్వారా నాగరికత రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతూ అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఒక దేశం ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధి సాధించాలంటే సామాజిక శాస్త్రాలు, చరిత్ర, పౌరశాస్త్రం, రాజనీతి, ఆర్థిక, తత్వ, కళ, న్యాయ శాస్త్రాలు తప్పకుండా అధ్యయనం చేయాలి. చరిత్ర తెలుసుకోవడం ద్వారానే భవిష్యత్తును రూపుదిద్దుకోగలం. గతంలో జరిగిన మంచి, చెడు సంఘటనలు తెలుసుకోవడం ద్వారా వర్తమాన, భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరు. మానవ పరిణామ క్రమం, ప్రపంచ యుద్ధాలు, అనేక అనారోగ్య మహమ్మారులు, పాలకుల విధానాలు, రాజకీయ, ఆర్థిక విధానాలు, వ్యాపారాలు, మార్కెట్లు, మత విశ్వాసాలు నమ్మకాలు, కొత్త ఆవిష్కరణలు, నిర్మాణాలు వంటివి తెలుసుకోవడం ద్వారానే ప్రస్తుత కాలంలో ప్రతీఒక్కరూ తమబాధ్యత, హక్కుల దిశానిర్దేశనం చేసుకుంటూ ప్రస్తుతం ఉన్న అసమానతలు, ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తూ ముందుకు సాగుతూ మరింత ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మించుకుని సమానత్వంతో శాంతియుతంగా జీవించడానికి తోడ్పడతాడు. అయితే ఇటీవల కాలంలో చాలా మంది తల్లిదండ్రులు సామాజిక శాస్త్రాలు చదవడానికి తమ పిల్లలకు అవకాశం ఇవ్వడం లేదు. త్వరితగతిన చదువు పూర్తి చేసుకుని, లక్షల డబ్బులు ప్యాకేజీలు చేతికివచ్చే చదువులకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రస్తుతం సమాజంలో అనేక అసమానతలకు కారణం అవుతుంది. చదువు అంటే కేవలం డబ్బు సంపాదించడమే అనేధోరణి అందరిలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. దీంతో సమాజంలో అందరం బాగుండాలి, అందులో నేను ఉండాలి అనే భావన మటుమాయం అవుతుంది. చివరికితనను కన్న తల్లిదండ్రులను సైతం చివరిదశలో చూసే పరిస్థితి కనపడటం లేదు. వృద్ధాశ్రమాలే శరణ్యం అవుతున్నాయి. ముక్కు పచ్చలారని మూడేళ్ల వయసులోనే కుటుంబ సభ్యులకు దూరంగా చదువు పేరుతో హాస్టల్లో చేరిపించుటచే పిల్లలకు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మధ్య ఆత్మీయ అనురాగాలు దూరం అవడంతో పెద్ద అయిన తర్వాత కూడా తమ తల్లిదండ్రుల కోసం పరితపించే పరిస్థితి కనడటం లేదు. అంతా డబ్బు సంపాదించడం, ఆస్తులు కూడబెట్టడమే. దీని అంతటికీ కారణం సామాజికశాస్త్రాల్లో కనీస అవగాహన లేకపోవడం. ఒక దేశాధినేత సరిగా పాలించడం లేదు అంటే మనం సింపుల్‌గా హిట్లర్‌తో పోలుస్తాం. హిట్లర్ చరిత్ర అలా మారడానికి కారణం, ప్రపంచ యుద్ధాలకు కారణం, ఫలితాలు వంటివి పూర్తిగా అవగాహన చేసుకోవాలి అంటే చరిత్రచదవాలి. ఈఫిల్‌టవర్, తాజ్‌మహల్ వంటివి నిర్మాణాలు, ప్రపంచ భౌగోళిక స్వరూపాలు, వివిధ దేశాల స్వాతంత్ర్య సమరాలు, వాతావరణాలు, భాషలు, మతాలు, ఖగోళ విజ్ఞానం, పరిపాలన, మానవ హక్కులు, బాధ్యతలు, వివిధ అంతర్జాతీయ సంస్థలు, విధులు, విదేశాంగా విధానాలు, ఉగ్రవాదం, మతతత్వం, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాలు మానవ సంబంధాలు వంటివి తెలుసుకోవాలంటే సామాజిక శాస్త్రాలు అధ్యయనం చేయాలి. లేకపోతే భవిష్యత్తులో మహాత్మాగాంధీ, నెల్సన్ మండేలా, అబ్రహాం లింకన్, అంబేద్కర్ వంటివారు ఎవరు అని అడిగే పరిస్థితి ఏర్పడుతుంది. కనీస కుటుంబ సామాజిక బాధ్యతలు నేర్పకపోవడంవల్లనే కరోనా సమయంలో సొంత కుటుంబ సభ్యులే అనేకమంది తమ సభ్యులను దూరంగా ఉంచడం జరిగింది. మానవ సంబంధాలను మట్టిలోకలిపారు. ప్రపంచాన్ని కుదిపివేసిన జాతి వివక్షత, నేటికీ మనదేశంలో కొనసాగుతున్న కుల, మత, లింగ, వివక్షత గూర్చి పూర్తి విషయాలు అవగాహన కోసం, శరణార్థులు, వలసలు వంటి అంశాలు అవగాహనకోసం సామాజికశాస్త్రాలు చదవాలి. మనదేశస్వాతంత్ర్య సమర పోరాటం, మనదేశంలో, మన రాష్ట్రాల్లో ప్రస్తుత పరిపాలన, ప్రభుత్వ విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, పౌరహక్కులు, ప్రజాస్వామ్యవిలువలు, ప్రజాపోరాటాలు, నిరసనలు విశ్లేషణ చేయాలి. అప్పుడు మాత్రమే ప్రతీ ఒక్కరూ సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవడానికి అవకాశం ఉంటుంది.

# ఆల్మట్టి-పెన్నా అనుసంధానమేమైంది?

వి.శంకరయ్య

గోదావరి కావేరి అనుసంధానం ప్రతిపాదన చేసిన సందర్భంలో తొలిదైన మహానది గోదావరి అనుసంధానం ముందుగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసినప్పుడు నిత్యక్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ దాహార్తి తీర్చే తొమ్మిది అనుసంధానాల్లో అయిదవదైన ఆల్మట్టి పెన్నా అనుసంధానం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అడగడం లేదు? మహానది, గోదావరి అనుసంధానం పక్కన పెట్టినట్లు ఆల్మట్టి, పెన్నా అనుసంధానాన్ని అందరూ కలిసి అటకెక్కించారు. దక్షిణాదిలో నదుల అనుసంధానం గురించి చర్యలు సాగుతున్న ఈ దశలో ఆల్మట్టి, పెన్నా అనుసంధాన ప్రతిపాదన ఒకటి ఉందని దాన్ని గురించి డిమాండ్ చేయాలనే ఆలోచన సీమవాసుల్లో కూడా లేదు. పైగా రాష్ట్రంలోనే అంతర్గత నదుల అనుసంధానం జరిగితే గోదావరి మిగులు జలాలు దాదాపు 300 టియంసిలు మెట్టప్రాంతాలకు వాడుకొనే అవకాశం వదలిపెట్టి పోలవరంనుండి గోదావరి కావేరి అనుసంధానం చేయమనిరాష్ట్ర ప్రభుత్వం ఎలా కోరుతుంది? దేశంలో వివిధ నదుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త సంస్థను నెలకొల్పబోతోంది. కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న జాతీయ జల అభివృద్ధి సంస్థస్థానంలో నేషనల్ ఇంటర్ లింకింగ్ ఆఫ్‌రివర్స్ ఆథారిటీ అనే సంస్థను నెలకొల్పనున్నారు. నదుల అనుసంధానాలకు వివిధ రాష్ట్రాలు అంగీకరించితే పథకాల అంచనా వ్యయంలో 90 శాతం నిధులు కేంద్రం భరిస్తుందట సంబంధిత రాష్ట్రాలు 10శాతం మాత్రమే భరించాలి. మోడీ ప్రధాని పదవి చేపట్టినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేసేందుకు గోదావరి కావేరి అనుసంధానం తెరమీదకు తెచ్చారు. వివిధ దశల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్డుపడ్డారు కాబట్టి సరిపోయింది. లేకుంటే పరిస్థితి వేరుగా ఉండేది. జాతీయ జల అభివృద్ధి సంస్థ 1989లో ప్రతిపాదించిన పలు అనుసంధానాల్లో మహానది, కావేరి అనుసంధానం ఒకటి. 1989లో ప్రతిపాదించబడిన ఇందులో తొమ్మిది అనుసంధానాలున్నాయి. అప్పట్లో ఒడిశా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వ్యతిరేకించాయి. మొత్తం ప్రతిపాదన దస్త్రాలకే పరిమితమైనది. కేంద్రంలో బిజెపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఒడిశా ముఖ్యమంత్రి ఏమాత్రం అంగీకరించకపోవడంతో మహానది గోదావరి అనుసంధానంతోపాటు ఆల్మట్టి, పెన్నా అనుసంధానం పక్కన పెట్టిగోదావరి కావేరి అనుసంధానం అమలుకు మాత్రం అహర్నిశలు పట్టువదలని విక్రమార్కుడుగా కేంద్రం వ్యవహరిస్తోంది. వీటిలో అయిదవ అనుధానం కృష్ణ(ఆల్మట్టి)పెన్నా అనుసంధానం అమలుకు పూనుకుంటే కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమకు నీళ్లు అందుతాయి. తొలి రోజుల్లో మహానది గోదావరి అనుసంధానం జరిగిన తర్వాతనే గోదావరి కావేరి అనుసంధానం గురించి మాట్లాడమని మొండికేసిన తెలంగాణ ఇటీవల స్వరం మార్చింది. గోదావరి



నదిలో తమ వాటా 967టియంసిల నికర జలాలను మినహాయించి మిగిలిన నీరు వుంటే తీసుకోవచ్చని చెబుతూ ఆ మేరకు తాము గోదావరిపై పంపిన డిపిఆర్‌ల ఆమోదం షరతుగా పెట్టింది. ఇందుకు కేంద్ర జలశక్తిశాఖ సలహాదారు నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ తలూపినట్లు వార్తలు వచ్చాయి. గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నికర జలాల్లో ఎవరి వాటా ఎంతో రెండు తెలుగు రాష్ట్రాలు వేర్వేరు గణాంకాలు చెబుతున్నాయి. అసలు గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జలసంఘం చెబుతోంది. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టువదలడం లేదు. తొలినాళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గోదావరిలో మిగులు జలాలు లేవంటూ పాటపడి అంతిమంగా పోలవరం నుండి కావేరి అనుసంధానం అమలు చేయమని ఇటీవల జరిగిన సమావేశంలో ప్రతిపాదించడమంటే రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాల ప్రజల గొంతుకోసేందుకు సిద్ధమైనట్లే. కర్ణాటకలో తమ ప్రభుత్వం ఉన్నందున ఆల్మట్టి, పెన్నా అనుసంధానం గురించి ప్రస్తావన కేంద్రం తీసుకురాకపోవడం లేదు. గోదావరి మిగులు జలాలను అంతర్గత నదుల అనుసంధానం ద్వారా మెట్ట ప్రాంతమైన రాయలసీమ నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తీసుకెళ్లేందుకు నిధులులేవు. కాబట్టి ఈ ప్రతిపాదన చేసినట్లుంది. దాదాపు 300 టియంసిలు అంతర్గతంగా వినియోగించుకొనే అవకాశం పక్కన పెట్టి కేవలం 80 టియంసిలు కేంద్రం వదలిపెట్టే భిక్షకు సిద్ధమైనదంటే ఏమని భావించాలి? నికర జలాలు ఉంటేనే కేంద్ర జలసంఘం నుండి ఆమోదం లభిస్తుంది. పోలవరం వద్ద నికర జలాలు లేవు. అందుకే ఛత్తీస్‌గఢ్ వాడుకోని 140 టియంసిలను చూపెట్టి ఆమోదం పొంది ఇచ్ఛంపల్లి నుండి వాటితోపాటు గోదావరి మిగులు జలాలు కూడా తరలించే యత్నాలను కేంద్రం ముమ్మరం చేస్తోంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. తమ వాటా నీళ్లు ఇవ్వమని తెగేసి చెప్పింది. దేశంలో ఎచ్చటైనా నదుల అనుసంధానం జరగాలంటే ఆ నదీలోయప్రాంత అవసరాలు పూర్తిగా తీరాలి. పైగా తత్సంబంధిత రాష్ట్రాల అంతర్గత అవసరాలు తీరిన తర్వాతనే ఇతర నదీ లోయ ప్రాంతాలకు తరలించాలి. ఈ సహజ సూత్రం కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేశంలో నదీజలాల వినియోగం రాజ్యాంగపరంగా రాష్ట్రాల పరిధిలోని అంశం. అయితే కేంద్రప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో తలదూర్చి అనుకూలంగా మలుచుకొనేందుకు రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. దేశంలో పలు రాష్ట్రాలు కొత్తగా అవతరించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న అంతర్ రాష్ట్ర జలవివాదం మరెక్కడా లేదు. ఈ కాష్టం రగులుతూ ఉండాలనే కేంద్ర ప్రభుత్వం కోరుకొంటోంది. పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో రెండు తెలుగు రాష్ట్రాలు వ్యవహరించి ఉంటే కేంద్రం చేతికి జుట్టు ఇచ్చేవారు కాదు. వాస్తవంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు పరిష్కారం కాకపోవడానికి కెసిఆర్ సెంటిమెంట్ రాజకీయాలు జగన్మోహన్ రెడ్డి నిధుల లేమితో అటు దక్షిణ తెలంగాణ ఇటు రాయలసీమ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు.

(రచయిత: విశ్రాంత పాత్రికేయులు)

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## శాంతియుత సమాజం కోసం శిలువపై
# బలియాగం




అంబాజీపేట, ఏప్రిల్ 07, ప్రభాతవార్త : దేవుని కుమారుడు ప్రభువైన క్రీస్తు శాంతియుత సమాజం కోసం, మానవాళి పాప విముక్తి కోసం శిలువపై బలియాగం చేశారని ఇరుసుమండ సెయింట్ జోసఫ్ చర్చి ఫాదర్ వినయ్ సాగర్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా అంబాజీపేట మండలం ఇరుసుమండ చర్చ్ లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ సాగర్ మాట్లాడుతూ మండుటెండలో శిలువపై వేలాడుతూ క్రీస్తు పలికిన ఏడు మాటలు మానవాళికి ఆశీర్వాదకరంగా ఉన్నాయన్నారు. అనంతరం ఏసు క్రీస్తు శిలువారాధనను ప్రతిబింబించేలా గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో గీతాలాపనలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడితి సత్యనారాయణమ్మ, మాజీ సర్పంచ్ నూకపెయ్యి చిన్న, సంఘస్తులు పాల్గొన్నారు.

# లైన్ క్లియర్
## ఛైర్మన్ రేసులో అత్తకోడళ్లు

• ఏఎంసీ ఛైర్మన్‌గా బుల్లబ్బులు సతీమణి • కాదంటే కోడలకు అవకాశం



అమలాపురం రూరల్, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త): సంవత్సర కాలం తర్వాత అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి లైన్ క్లియర్ అయ్యింది. ఊరించి ఊరించి ఎట్టకేలకు అమలాపురం రూరల్ మండలం బండారులంక పిఏసీఎస్ ఛైర్మన్ దంగేటి బుల్లబ్బులు కుటుంబానికి ఛైర్మన్ గిరి కట్టబెట్టనున్నారు. దాంతో ఆ కుటుంబంలో అత్తకోడళ్ళు ఏఎంసీ ఛైర్మన్ పదవికి ముందు వరుసలో ఉన్నారు. బుల్లబ్బులు సతీమణి దంగేటి దేవామణి ఛైర్మన్ పదవి కాదంటే ఆమె కోడలు దంగేటి డోలామణికి ఈ అవకాశం దక్కనుంది. పూర్తి వివరాల్లోకి వెళితే...అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోకి అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం

- తరువాయి 7లో..



కరోనా కేసులు పెరుగుతున్న దృశ్య ప్రజలు అప్రమత్తంగా
# ఉండాలి
• ఎమ్మెల్యే గొల్లపల్లి

7 లో..

## అమలాపురం అల్లర్లు
# పోలీస్ వైఫల్యమా..?

• అమాయకులను కేసుల్లో ఇరికించింది ఖాకీలా..!
• మంత్రి విశ్వరూప్ చెబుతున్న మాటలకు అర్థాలేమిటి..?





కోనసీమ బ్యూరో, ఏప్రిల్ 07, ప్రభాతవార్త: అమలాపురం అల్లర్లు పూర్తిగా పోలీసులు వైఫల్యం అంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మరోసారి చెప్పారు... ఆయన పదే పదే చేస్తున్న విమర్శలపై పోలీసు వర్గాలు మండిపడుతున్నాయి. అమాయకులను కేసుల్లో ఇరికించి వారి భావి జీవితాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నం చేశారంటూ వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. అమాయకులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే

- మిగతా 7 లో..




## "జగనన్నే మా భవిష్యత్తు" పోస్టర్ ఆవిష్కరించిన
# ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ రూరల్ , ఏప్రిల్ 7 (ప్రభాతవార్త) : రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కన్నబాబు చేతుల మీదుగా జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా 14 రోజులు జగనన్నే మా భవిష్యత్తు అనే పీపుల్ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు తో కలిసి ప్రజల వద్దకు వెళ్లి టిడిపి



ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వానికి గల తేడాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. లివలస పాకల గ్రామంలో మా భవిష్యత్తు నీవే జగనన్న కార్యక్రమానికి శ్రీకారంలి

▶▶| తరువాయి 7లో..

# నాలుగేళ్ల జగనన్నపాల నేమానమ్మకం
## జక్కంపూడి రాజా




కోరుకొండ ఏప్రిల్ 7 (ప్రభాతవార్త) : గత నాలుగేళ్లలో జగనన్న పాలన ఇచ్చిన నమ్మకం, విశ్వాసంతోనే రాష్ట్రంలోని అన్ని కుటుంబాలను కలిసి ప్రజామద్దతుకోరనున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా,లంచాలకు తావులేకుండా గత నాలుగేళ్లుగా సంక్షేమ పథకాలు అమలుచేయడం జరుగుతుందన్నారు. జగనన్న మా భవిష్యత్తుకార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోరుకొండ ఆదిత్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న మేనిపెస్టోనుబైబిల్ ,ఖురాన్,భగవద్గీతగా

▶▶| తరువాయి 7లో..

## కొత్తపేట నియోజకవర్గంలో
# మట్టి దోపిడీని అరికట్టాలి




కొత్తపేట ఏప్రిల్ 7 (ప్రభాత వార్త) : నియోజకవర్గ ప్రజాప్రతినిధి కనుసన్నల్లో సారవంతమైన భూములు ముఖంగా గోదావరి పరివాహకం ప్రాంతాలులో మట్టి దోపిడీకి గురవుతోంది. అధికార పార్టీ నేతలకు మట్టి ఆదాయ వనరుగా మారింది.. అడ్డు అదుపు లేకుండా కొల్లగొడుతున్న మట్టిని ఇతర ప్రాంతాలకు ప్రత్యేకించి ఇటుక బట్టీలకు తరలిస్తూ అక్రమార్కులు కోట్లకు పడగలెత్తుతున్నారు.. నాలుగేళ్లుగా నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతున్నా, అధికారులు కన్నెత్తి చూడలేక పోతున్నారు. ప్రశ్నిస్తున్న వారిని వేధింపులకు గురి చేస్తున్నారని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్తిబాబు ,మాజీ జడ్పిటిసి ధర్నాల రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీను, కొత్తపేట టిడిపి అధ్యక్షులు గుబ్బల మూర్తి విమర్శించారు.

- మిగతా 7లో..



## గోదావరిలో దూకిన వ్యక్తిని రక్షించిన ఏఎస్ఐ రమణమూర్తి

**యానం ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం ఎదుర్లంక బాలయోగి వారధినుంచి గురువారం అర్ధరాత్రి 12.30 గంట సమయంలో గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తిని ఎఎస్సై కవల రమణమూర్తి రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం కాకినాడ కు చెందిన సలాలుద్దీన్ అనే వ్యక్తి అర్ధరాత్రి సమయంలో గౌతమీగోదావరిలో దూకాడని ఈ నేపథ్యంలో అటుగా వెళ్తున్న కొందరు యానాం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రాత్రివేళ డ్యూటీలో ఉన్న ఎఎస్సై కవల రమణమూర్తి హుటాహుటిన పోలీస్ జీపులో రాజీవ్ బీచ్ ఘటనాస్థలానికి వచ్చి మత్స్యకారుల నావలతో సలాలుద్దీన్ ను రక్షించి ఒడ్డుకుచేర్చారు. అప్పటికే సలాలుద్దీన్ నీరుపూర్తిగా తాగడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఏఎస్ఐ రమణమూర్తి పి సి ఆర్ ప్రాథమిక చికిత్స చేసి కడుపులోని నీటిని కక్కించారు. అనంతరం సలాలుద్దీన్ ను యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ అత్యవసర చికిత్సను అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విధులు నిర్వర్తించడంలో ఏ ఎస్ ఐ రమణమూర్తి అంకితభావంతో పనిచేస్తారని పలువురు పోలీసులు రమణ మూర్తిని అభినందించారు.



## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**కొత్తపేట ఏప్రిల్ 7 (ప్రభాత వార్త) :** యేసు క్రీస్తు ప్రభువు కల్వారి కొండ పై సకల మానవాళి పాప పరిహ్లార్ధం సిలువలో బలియాగ మైన సందర్భాన్ని జ్ఞాపకం చేసుకొంటూ ప్రవచన దేవుని సంఘం, యెరూషలేము చర్చ్ లో బిషప్ జి అబెద్నెగో ఆధ్వర్యంలో మొదట చర్చ్ లో యేసుక్రీస్తు సిలువ లో పలికిన 7 మాటలు ధ్యానం చేసి అనంతరం కొత్తపేట మెయిన్ రోడ్ లో శిలువ సువార్త యాత్ర ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదర్ జి మేరీ శ్యామల, బ్రదర్ ఎవిలేన్ కుమార్, ఎం పి టి సి సభ్యులు బిమరాజు, రొట్ట ఏలీయా, పెట్టా బెనర్జీ, పుల్లెల వెంకటేష్, సంఘ పెద్దలు, విశ్వాసులు ఎంతోమంది పాల్గొని ఎంతో భక్తశ్రద్ధలతో ఈ గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని ఆచరించారు.



## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా కృషి చేయాలి

### ఎంపిపి. గంగాధర్

**కొత్తపేట, ఏప్రిల్ 07 ( ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని కొత్తపేట ఎంపిపి మార్గాన గంగాధర్ వాలంటీర్లకు, గృహ సారథులకు సూచించారు. శుక్రవారం కొత్తపేట మండలం పలివెలలో వాలంటీర్లు, గృహ సారథుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏంపిపి గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా వాలంటీర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం మరలా అధికారం చేపట్టేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గునిపే శ్యామల, సొసైటీ ఛైర్మన్, పలివెల దేవస్థానం ఛైర్మన్ వాలంటీర్లు, గృహసారథులు వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ తోనే సంక్షేమ పథకాలు సాధ్యం ఎమ్మెల్యే పర్వత

**శంఖవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమ పథకాలు అమల్లో అగ్ర గన్యుడిగా పేరుపొంది, విభిన్న రీతిలో పరిపాలన అందించి సంక్షేమ పథకాలు అమలుతో నిరుపేద జీవితాలకు భరోసా కల్పించిన మహొన్నత వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. శంఖవరంలో ఎమ్మెల్యే పర్వత తన స్వగృహంలో శుక్రవారం "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమంపై విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నేరుగా ప్రజలతో మమేకమయ్యే బృహత్తర కార్యక్రమమే జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ అని ఎమ్మెల్యే పర్వత అన్నారు. ఈ కార్యక్రమం నేటి నుంచి 14 రోజులపాటు ప్రత్తిపాడు నియోజకవర్గంలో83 సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, పార్టీ నాయకులతో ఒక యజ్ఞం లా సాగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గడపకు వెళ్లి గత టిడిపి ప్రభుత్వానికి, సీఎం జగనన్న సారథ్యంలోని పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు లక్షల మంది పార్టీ సైనికులు 14 రోజుల్లో కోటి అరవై లక్షల కుటుంబాలను ఐదు కోట్ల మంది ప్రజలను కలవనున్నారని, వైయస్సార్ సిపి అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి వారి జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా ఓటు బ్యాంకులా జమ కట్టాయని, జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వారికి తగిన గుర్తింపునిచ్చారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పర్వత శంఖవరంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్వత పలు కుటుంబాలను కలుసుకొని నాడు నేడు పాలనలో వ్యత్యాసాన్ని వివరిస్తూ, ఐదు ప్రశ్నలతో వివరాలు సేకరించి, ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేశారు, ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారి ఇంటి తలుపులకు ఫోన్ లకు సీఎం జగన్ ఫోటో గల స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కుడుపూడి భరత్, ఎంపీపీ పర్వత రాజబాబు, కొండమూరి చంటిబాబు, చలమయ్య, గౌతు నాగు, నరాల శ్రీనివాసరావు, గాబు కృష్ణ, రామిశెట్టి చినబాబు దలే చిట్టిబాబు, బుర్ర లచ్చ బాబు నక్క అస్వినిగేశ్వరావు,దారా వెంకటరమణ బాబ్జి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్ జగనన్నతోనే సాధ్యం

### • సర్పంచ్ అడబాల రామాంజనేయులు • జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం

**గండేపల్లి ఏప్రిల్ 7 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్ జగనన్నతోనే సాధ్యం అని ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు అన్నారు.సచివాలయం కన్వీనర్ పోతిరెడ్డి గంగ అధ్యక్షత జరిగిన జగనన్నే మా భవిష్యత్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికి ఒక్క జగన్ పాలనలోనే అంబేడ్కర్ ఆశించిన సామాజిక న్యాయం , ఆర్ధిక న్యాయం, రాజకీయ న్యాయం జరుగుతుందన్నారు.
జగనన్న ఎన్నికలలో ఇచ్చిన హామీలు 95శాతం పూర్తి చేశారని, పార్టీ శ్రేణులతో జె సి యస్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఈ వ్యవస్థలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు గడప గడప కు తిరిగి ప్రభుత్వ పనితీరును వివరించాలని కోరారు,ఈ కార్యక్రమంను ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని, జగ్గంపేట నియోజకవర్గంలో శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో 88 సచివాలయాలలోనూ లాంఛనంగా ప్రారంభిస్తున్నామని అన్నారు.ఈ వ్యవస్థలో సుమారు 5000 మంది నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ఈరోజు నుండి 15 వ తారీఖు వరకు జరుగుతుంది అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను,ప్రజల పట్ల చంద్రబాబు ప్రవర్తించిన వ్యవహార శైలిని వివరించాలని కోరారు.కర పత్రం వారికి చదివి వినిపించాలని కోరారు. ప్రజా మద్దతు పుస్తకంలో ఉన్న 5 ప్రశ్నలు ప్రజలను అడిగి అవును కాదు నమోదు చేయాలన్నారు, ఇంటి యజమాని ఫోన్ నుండి మెస్సేడ్ కాల్ చేయాలన్నారు.ఇంటి యజమాని మొబైల్ వెనుక జగన్ననే మా నమ్మకం స్టికర్ ను వారి అనుమతితో అంటించాలని కోరారు. ఇంటి యజమాని అనుమతితో వారి డోర్ కు జగన్ననే మా నమ్మకం స్టికర్ ను అంటించాలని కోరారు. సమావేశం అనంతరం గడప గడపకు వెళ్ళి పార్టీ నిర్దేశించిన ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల అవసరాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామనుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, పిల్లి గన్నమ్మ రాయుడు జ్యోతి, బూత్ కన్వీనర్లు కర్నాకుల రామార్జునుడు, సాదే నరేంద్ర, చాట్ల బాలాజీ వార్డ్ మెంబర్లు ధారా వెంకటరమణ, జయ బాబు,జక్కంపూడి వెంకన్న, మామిడాల పద్రాజు, గృహ సారథులు, వాలంటీర్స్ తదితరులుపాల్గొన్నారు



## కార్మిక సమస్యలు టిడిపి అధినేత చంద్రబాబు దృష్టికి

### జాతీయ టిఎన్ టియుసి కార్యనిర్వాహక కార్యదర్శి దాపర్తి సీతారామయ్య

**గండేపల్లి ఏప్రిల్ 7 (ప్రభాతవార్త):** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో దేశంలో, రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడుని కలిసి పలు సమస్యలపై చర్చించిన జాతీయ టి ఎన్ టి యు సి కమిటీ వైస్ ఛైర్మన్ చాగంటి నరసింహారావు, సెక్రటరీ జనరల్ జెవి నరసింహమూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి దాపర్తి సీతారామయ్య తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమకు భూములు ఇచ్చిన వారు ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా200 రోజులుగా పోరాటం చేస్తున్నారని వారికి మద్దతుగా జాతీయ టిఎన్టియుసి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలియజేశారు. ఏపీఎస్ఆర్టీసీ లో వారసత్వంగా తండ్రి స్థానంలో కొడుక్కి లేదా వారి కుటుంబ సభ్యుల లో ఒకరికి ఉద్యోగం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని మళ్లీ పాత పద్ధతిలోనే ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు ఆర్టీసీ ప్రైవేట్ పరం చేయడానికి చూస్తున్నారని దీనిపై పోరాడడానికి జాతీయ టిఎన్టిఈసి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ టిఎన్టియుసి బోయి సుబ్రహ్మణ్యం, మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఆర్‌సిఎం చర్చ్‌లో గుడ్ ఫ్రైడ్ ప్రార్ధనలు

**శంఖవరం ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండలంలోని కత్తిపూడి లో గల ఆర్ సి ఎం చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థన చేపట్టారు. రోమన్ కతోలిక మిషన్ ఫాదర్ :సి హెచ్ రాజ కుమార్ ఆధ్వర్యంలో పరిశుద్ధ బహిరంగ సిలువ మార్గము కత్తిపూడి గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ క్రీస్తు యొక్క శాంతి సందేశాన్ని ప్రజలందరికీ బోధించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కత్తిపూడి ఆర్ సి యమ్ చర్చ్ సంఘ సభ్యులు, మఠకన్యాలు, యూత్ సభ్యులు మరియు విశ్వసులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది..అలాగే ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటలకు చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేపడతామని తెలిపారు

## ప్రజలకు భరోసా ఇవ్వడమే జగనన్న నీవే మా నమ్మకం

### కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి..

**కాకినాడ సిటీ,ఏప్రిల్ 7,(ప్రభాతవార్త) :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన మొదలై నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రజలకు ఆయనపై అపారమైన నమ్మకం ఏర్పడిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక 31 వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి అరుణ్ కుమార్ అధ్యక్షతన జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ నగరంలో 96 వేల గృహాలు ఉన్నాయని వాటిలో 86 వేల గృహాలు నవరత్న పథకంలో లబ్ధి పొందుతున్నారని వారందరినీ కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం తదితర అంశాలపై నేరుగా మాట్లాడి భవిష్యత్తుపై భరోసా ఇచ్చేందుకే జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని వివరించడం జరుగుతుందన్నారు.
నగరంలో అభివృద్ధి అంచలంచెలుగా సాధిస్తున్న ప్రగతిని నగర ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని ఇందుకు అవసరమైన గృహ సారథులు కన్వీనర్లు ఐక్యత రాగంతో పనిచేసే రానున్న రోజుల్లో జగన్ ప్రభుత్వం తిరిగి అధికారంలో వచ్చే విధంగా వైకాపా శ్రేణులు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ , కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి , మాజీ మేయర్ కాకినాడ సిటీ వైఎస్ఆర్సిపి పార్టీ ప్రెసిడెంట్ సుంకర శివప్రసాన్నసాగర్ ,,మాజీ డిప్యూటీ మేయర్లు పసుపులేటి వెంకటలక్ష్మి , మిసాల ఉదయ కుమార్, రోకల సత్యనారాయణ, పేర్ల రజిని తదితరులు ఉన్నారు.



## షెడ్డు నిర్మాణానికి దాతలు సహకరించాలి..

**అంబాజీపేట, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :** అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంతో పాటు వెలుపల రేకుల షెడ్డు నిర్మాణానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు పర్యవేక్షణలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మేడిద శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయం లోపల, వెలుపల భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో రూ.10లక్షల అంచనాతో రేకుల షెడ్డును నిర్మిస్తున్నామన్నారు. ఆలయ షెడ్డు నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నయినాల ప్రభాకర్, మేడిద చిన్న, రవణం హరిబాబు, మేడిద సత్యనారాయణ, పరసా సత్తిబాబు, రవణం రాము, సుంకర ఆదినారాయణమూర్తి,వీరా సతీష్, కొర్లపాటి బాబి, దూలం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



### ఆరోగ్యమే మహాభాగ్యము

# డాక్టర్ సౌమ్య

**గండేపల్లి ఏప్రిల్ 7 (ప్రభాతవార్త) :** గండేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ సౌమ్య పిహెచ్ సి సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు, డాక్టర్ ఐ సౌమ్య మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని హెల్త్



ఫర్ ఆల్ అనే నినాదంతో అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేయడం జరిగినదని , డిజిటల్ ఇండియా లో భాగంగా హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్స్ ద్వారా ఆధునిక వైద్యం అందించడం జరుగుతుందని ప్రజలకు క్వాలిటీ వైద్యం అందించడం కొరకు ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం(104) ద్వారా వైద్యులు గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు, ఆరోగ్యం అంటే కేవలం ఏదైనా ఒక వ్యాధి కానీ లేక వైకల్యం మాత్రమే లేకపోవడం కాదని శారీరక, మానసిక,సాంఘిక, ఆధ్యాత్మిక కుశలతని తెలిపారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు రూతమ్మ, చెల్లారావు, హేలేనా, హెల్త్ అసిస్టెంట్ లు, ఎఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## పార్టీ బలోపేతంపై బూత్ ,శక్తి కేంద్రాలు అధ్యక్షులుతో సమావేశం



**గొల్లప్రోలు, ఏప్రిల్ 7(ప్రభాతవార్త) :** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు బిజెపి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బూత్ స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పట్టణంలో 20 వార్డులు 18 బూతులు 5 శక్తి కేంద్రాలుగా విభజించి శక్తి కేంద్రం అధ్యక్షులతో ప్రతి బూత్ లో 11 మంది కార్యకర్తలతో మొదలై ప్రతి బూతులో శక్తి కేంద్రంలో బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర అధ్యక్షులు పార్టీ బలోపేత దిశగా అడుగులు వేయాలని,పార్టీని బలోపేతం చేయాలనిరాబోయే కాలంలో పార్టీ అభివృద్ధి పరంగా ముందుకు సాగాలని,నరేంద్రమోదీ గారు సేవలు సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరించాలని, బిజెపి నాయకులను కార్యకర్తలను కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జిగా జిల్లా ఉపాధ్యక్షులు బెల్లకుర్తి రామేశ్వర్ రెడ్డి అడపాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఉలవశెట్టి, శ్రీను మొగిలి మల్లికార్జునరావు, కూరాకుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బోడకుర్తి వెంకటరమణ, కిసాన్ మోర్చా వియ్యపు రాములు, ఓబిసి నాయకులు తంగెళ్ళ బాబురావు, మాదేపల్లి ఈశ్వరరావు, గారపాటి సత్తిబాబు,తొగరు వెంకటరావు, రేఖా నాగేశ్వరరావు, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కరోనా కేసులు పెరుగుతున్న దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాంలో కరోనా కేసులు పెరుగుతున్న దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సూచించారు. మహమ్మారి మరోసారి విలయతాండవం చేస్తున్న నేపథ్యంలో కొత్త వేరియంట్లతో ప్రాణాంతకరంగా మారాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ అన్ని రాష్ట్రాలకు శుక్రవారం హెచ్చరికలు జారీ చేసిందన్నారు.ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని,సామాజిక దూరం పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేసుకోవాలని సూచించారు.

## కత్తిపూడి లో"జగనన్నే మా భవిష్యత్తు", "

**శంకవరం ఏప్రిల్ 7 ప్రభాత వార్త :** మండలం లోని కత్తిపూడిలో గ్రామంలో "జగనన్నే మా భవిష్యత్తు", "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం సచివాలయం రెండులో ప్రారంభించారు ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణమా ట్లాడుతూ జేసిఎస్ మండల ఇన్చార్జులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అలాగే గత ప్రభుత్వానికి ఇప్పుడున్న ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని వివరిస్తారని, ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన ప్రశ్నలను అడగడం ఇంటి వారి అనుమతితో వారి ఫోన్ నుండి కాల్ చేయడం, ఇంటివారి అనుమతితో వారి ఫోనుకు మరియు గోడకు స్టిక్కర్లను అంటించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే ఇంటింటికి ధైర్యంగా వెళ్ళగలుగుతున్నామని తెలియజేశారు. గృహసారథులు, వాలంటీర్లు మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఇంటింటికి వెళ్లి "జగనన్నే మా భవిష్యత్తు" నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తోట కృష్ణ కొప్పి శెట్టి బాబులు ఎంపీటీసీ జీలకర్ర విష్ణు జీలకర్ర లక్ష్మణరావు మాదేపల్లి మహేష్ రాధాకృష్ణ తిరుపతి రవు సత్తిబాబు సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.



# లైన్ క్లియర్ ...చైర్మన్ రేసులో అత్తకోడళ్లు

మండలాలు వస్తాయి. ఈ మార్కెట్ కమిటీ పరిధిలో నాలుగు చెక్ పోస్టులు కూడా ఉన్నాయి. ఉప్పలగుప్తం మండలంలోని భీమనపల్లి, అమలాపురం రూరల్ మండలంలోని భట్నవిల్లి, ఈదరపల్లిలోని ఆర్అర్ నగర్, పేరూరులోని ఎత్తు రోడ్డు వద్ద చెక్ పోస్టులు కొనసాగుతున్నాయి. వీటి ద్వారా ప్రతీ సంవత్సరం లక్షలాది రూపాయల ఆదాయం ఏఎంసీ ఖజానాకు వస్తోంది. రొయ్యలు, చేపలు, కొబ్బరి, ధాన్యం తదితర ఎగుమతి దిగుమతుల ద్వారా భారీ ఆదాయం వచ్చి పడుతోంది. ఏడాదికి రెండు కోట్లకు పైబడి ఆదాయం వస్తున్నట్లు తెలుస్తోంది. దాంతో ఏఎంసీ చైర్మన్ గిరికి మరింత డిమాండ్ పెరిగింది. గతంలో ఏఎంసీ చైర్మన్ పదవి కోసం అమలాపురం రూరల్ మండలం నడిపూడి గ్రామానికి చెందిన బొక్కా ఆదినారాయణ, బండారులంక గ్రామానికి చెందిన దంగేటి బుల్లబ్బులుతోపాటు పలువురు పోటీపడ్డారు. దాంతో మంత్రి విశ్వరూప్ ముందు పంచాయితీ పెట్టారు. అయితే సమస్య కొలిక్కి రాకపోవడంతో అప్పటి ఎమ్మెల్యే కుడిపూడి చిట్టబ్బాయి చెంతకు ఈ పంచాయితీ చేరింది. ఇటు బొక్కా ఆదినారాయణ, అటు దంగేటి బుల్లబ్బులు చైర్మన్ పదవి కోసం పట్టుబట్టారు. దాంతో చిట్టబ్బాయి జోక్యం చేసుకుని జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం ఏఎంసీ చైర్మన్ పదవి చేపట్టేలా సమస్యకు పుల్ స్టాఫ్ పెట్టారు. దాంతో 2020 ఫిబ్రవరి 17వ తేదీన నూతన పాలకవర్గం ఏర్పడింది. చైర్మన్ గా బొక్కా ఆదినారాయణ, వైస్ చైర్మన్గా తొట్టెపు జానకీ రామకృష్ణతో పాటు 17 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కానీ జెంటిల్మెన్ ఒప్పందం అమలుకు నోచుకోలేదు. రెండు సంవత్సరాల పాటు బొక్కా ఆదినారాయణ చైర్మన్ గా కొనసాగారు. 2022 మార్చి 23వ తేదీతో పదవీకాలం ముగిసింది. ఈసారి తనకు అవకాశం కల్పించాలంటూ దంగేటి బుల్లబ్బులు పట్టుపడుతూనే వస్తున్నారు. తనకు ఏఎంసీ చైర్మన్ పదవి ఇవ్వాలంటూ వైకాపా రూరల్ అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి కూడా మంత్రి విశ్వరూప్ ముందు తన బలాన్ని నిరూపించే ప్రయత్నం చేశారు. అలాగే బండారులంక గ్రామానికి చెందిన కండిబోయిన భారతి కూడా చైర్మన్ పదవిని ఆశిస్తూ ముందుకు వచ్చారు. మరోసారి తనకు అవకాశం కల్పించాలని బొక్కా ఆదినారాయణ కూడా మంత్రి ముందు వాపోయారు. దాంతో అప్పట్లో ఏఎంసీ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాన్న సందిగ్ధంలో అధిష్టానం పడింది. ఇలా సంవత్సరం కాలం గడిపేశారు. పాలకవర్గం లేకపోవడంతో ఏఎంసీ ఉద్యోగులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతూ వస్తోంది. ఎట్టకేలకు మరల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తెరపైకి వచ్చింది. ఇప్పుడు కూడా దంగేటి బుల్లబ్బులు తన వాదన వినిపించారు. గతంలో తాను చైర్మన్ పదవిని ఆశించినప్పటికీ అవకాశం ఇవ్వలేదని, ఈసారైనా సరే తనకు చైర్మన్ పదవి కట్టబెట్టాలని పట్టుపడుతున్నారు. బుల్లబ్బులు చైర్మన్ పదవి ఆశించడంలో న్యాయబద్ధత కనిపించడంతో మంత్రి విశ్వరూప్ కూడా ఆయనకి చైర్మన్ గిరి కట్టబెట్టేందుకు సుముఖత చూపుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు బుల్లబ్బులు పేరును ఖరారు చేసినట్లు సమాచారం. అయితే చైర్మన్ పదవిని మహిళకు కేటాయించడంతో బుల్లబ్బులు సతీమణి దేవామణికి చైర్మన్ పదవి ఇచ్చేందుకు సుముఖత చూపుతున్నారు. అయితే వయస్సు రిత్యా ఆమె కాదంటే కోడలు డోలామణికి చైర్మన్ కిరీటం దక్కనుంది. ఇదే చైర్మన్ పదవిని ఆశిస్తున్న కండిబోయిన భారతికి బండారులంక పిఎసిఎస్ చైర్మన్ పదవిని కట్టబెట్టేందుకు అధిష్టానం నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆమె తిరస్కరిస్తున్నట్లు సమాచారం. దాంతో జిల్లా స్థాయిలో డైరెక్టర్ పదవి ఇచ్చేలా మంత్రి విశ్వరూప్ హామీ ఇచ్చినట్లు సమాచారం. అలాగే ఏఎంసీ చైర్మన్ పదవిని ఆశించిన బొంతు గోవిందు శెట్టిని కూడా బుజ్జగించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా దంగేటి బుల్లబ్బులు కుటుంబాన్ని అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిరీటం వరించటం ఖాయం.

# అభాగ్యులకు మిషన్ వాత్సల్య

### సి.డి.పి.ఓ దేవమణి

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** శిశు సంక్షేమ శాఖ ద్వారా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న మిషన్ వాత్సల్య పథకంలో లబ్ధి పొందేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఏప్రిల్ 15 తేదీ వరకు స్వీకరిస్తున్నట్లు రాజవొమ్మంగి సి డి పి ఓ ఎల్ .దేవమణి తెలిపారు.ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు వివరాలను తెలిపారు. అనాథలు, అభాగ్యులు, తల్లిదండ్రులు కోల్పోయిన వారు, తల్లిదండ్రులు విడాకులు పొందిన వారి పిల్లలు, కుటుంబం వదిలేసిన వారు, తల్లిదండ్రులు ప్రాణాంతక వ్యాధి బారిన గురైన బాలలు, బాల కార్మికులు ,అక్రమ రవాణాకు గురైన చిన్నారులు, బాల్య వివాహ బాధితులు, హెచ్ఐవి పీడిత బాధితులు, వికలాంగులు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. అటువంటి వారికి ఇతరుల స్పాన్సర్స్ పథకం ద్వారా వారి అభివృద్ధికి ఉపయోగపడే విధంగా వారు కుటుంబ వాతావరణంలో పెరగడానికి నిర్దిష్ట పరిధిలో ఒక్కో లబ్ధిదారునికి నెలకు రూ 4వేలు చొప్పున మిషన్ వాత్సల్య పథకం ద్వారా మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ భారత ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయబడతాయన్నారు. సమాజంలో ఎవరైనా అటువంటి వారు ఉన్నట్లయితే ఆయా గ్రామ మహిళా కార్యదర్శి ,అంగన్వాడీ కార్యకర్త, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు లేదా ఇతరుల ద్వారా గుర్తించి అటువంటి వారి వివరాలను వారి కుటుంబ నేపథ్యమును ఆర్థిక సామాజిక ఆరోగ్య స్థితిగతులను మరియు విద్య కొనసాగించి విధానమును తెలియజేస్తూ సంబంధిత దరఖాస్తులు పొందుపరిచి అవసరమైన ధ్రువీకరణ



పత్రములతో ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బాల బాలికల జనన ధ్రువీకరణ పత్రం ,ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ఆధార్ కార్డు, తల్లిదండ్రులు మరణించినట్లయితే వారి మరణ ధృవ పత్రాలు, గార్డెన్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం ,లబ్ధిదారుల పాస్పోర్ట్ సైజ్ ఫోటో, లబ్ధిదారుల బ్యాంకు ఖాతా నంబరు లేదా సంరక్షకులతో కూడిన జాయింట్ బ్యాంకు ఖాతాలతో కూడిన జిరాక్సులను జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 15లోగా దరఖాస్తు చేసుకున్నట్లయితే వారు తెలిపిన వివరాలను విచారించి నిర్ధారణ చేసి లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని సిడిపిఓ దేవమణి తెలిపారు.

# వెంకన్న ఉత్సవాలకు వన్నె తెచ్చిన

### సత్యనారాయణ గ్రూప్స్ అభినందనీయం : చైర్మన్ విరీతదేవి

**అమలాపురం టౌన్, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** అమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాల్లో వేడుకలు అబ్బురం అనిపించేలా వన్నె తెచ్చిన సత్యనారాయణ గ్రూప్స్ వారి సహకారం అభినందనీయమని ఆలయ చైర్మన్ దూడల విరీతదేవి కొనియాడారు. అమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణోత్సవాలు పురస్కరించుకుని మార్చి28వ తేదీ నుండి నేటివరకు జరిగిన కళ్యాణోత్సవాల్లో పందిరిఅలంకరణ ,లైటింగ్, షామినాయలు ఏర్పాటు చేసిన అమలాపురం సత్యనారాయణ టెంట్ హౌస్ అధినేత రాకుర్తి సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఆలయ చైర్పర్సన్ దూడల విరీతదేవిఫణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాకుర్తి సత్యనారాయణ, మాణిక్యం దంపతులను ఘనంగా సన్మానించారు. అలాగే కుటుంబ సభ్యులు రాకుర్తి ప్రసాద్, రాకుర్తి నారాయణ రావు ( నరేష్),



రాకుర్తి సుబ్బారావు, రాకుర్తి నాగాబాబు, రాకుర్తి శ్రీను, రాకుర్తి సత్తిబాబు లు అందించిన సేవలను అభినందిస్తూ చైర్మన్ విరీతదేవి వారిని సన్మానించారు. విరీత దేవి మాట్లాడుతూ వెంకన్న ఆలయంలో విద్యుత్ అలంకరణ అత్యంత వైభవోపేతంగా తీర్చిదిద్దీ ఉత్సవాల ఏర్పాట్లలో మాకు సహాయ సహకారాన్ని అందించిన తీరు రాకుర్తి కుటుంబ సభ్యుల సహకారాన్ని మరువలేనిదని ఆమె అన్నారు.

## భూ తగాదా కొట్లాటలో హత్యాయత్నం కేసు నమోదు

**అయినవిల్లి, ఏప్రిల్ 7 ( ప్రభాత వార్త ) :** అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామంలో గురువారం జరిగిన భూ తగాదా కొట్లాట కేసులో ఒక వర్గంపై మరొక వర్గం కారం చల్లడమే కాకుండా మారణాయుధాలతో హత్యాయత్నానికి పాల్పడిన వర్గానికి చెందిన పలువురు పై హత్యాయత్నం కేసు నమోదు చేశారు ఘటనకు సంబంధించి ఎస్ఐ ఎస్ నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం వేటుకూరి వెంకటలక్ష్మి కి సంబంధించిన 3ఎకరాల 11సెంట్ల పంట భూమి తొత్తరమూడి గ్రామంలో ఉంది.అయితే ఆ పంట భూమిని కలిగినీడి చంద్రశేఖర్ , మేకల ఈశ్వరరావులకు గత 5 సంవత్సరాల క్రితమే వెంకటలక్ష్మి విక్రయించిందని తెలిపారు.అయితే ఆ పంట భూమిని గత 15 సంవత్సరాలుగా మద్దాల తంబారావు అనే ఆసామి కౌలుకు సాగుచేస్తున్నారని తెలిపారు.ఇదిలా ఉండగా కౌలు దారు హక్కు చట్టం ప్రకారం ఆ భూమి తనకే చెందుతాదని కౌలుదారుడు తంబారావు , ఆ భూమిపై సర్వహక్కులు తమకే ఉన్నాయంటూ కొనుగోలుదారులు చంద్రశేఖర్, ఈశ్వరరావు లు సివిల్



కోర్టును ఆశ్రయించారు.ఈనేపథ్యంలో కోర్టు కొనుగోలుదారులకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో తొత్తరమూడి గ్రామంలో గల ఆ పంట భూమిని సాగు చేసే నిమిత్తం పంట భూమి చుట్టూ రాటలు పాతేందుకు గురువారం కొనుగోలుదారులు నిమగ్నమయ్యారని తెలిపారు.విషయం తెలుసుకున్న కౌలుదారుడైన తంబారావు తన అనుచరులతో కలిసి కొనుగోలుదారులపై , పంట భూమి లో పని చేస్తున్న వారిపై కారంతో పాటు , మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు.ఈదాడిలో కారు, బస్సును ధ్వంసం చేయడమే కాకుండా ఆరుగురుని తీవ్రంగా గాయపరిచారని ఎస్ఐ తెలిపారు.బాధితులు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. భూమి కొనుగోలు దారులు, బాధితులు ఫిర్యాదు మేరకు మద్దాల తంబారావు, మద్దాల రాజా,మద్దాల రవి, బొబ్బిలి బాబి,ఇండుగుల ఆనంద్ , తాటికాయల సుధీర్ మరి కొంతమంది పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

## అమలాపురం అల్లర్లు పోలీస్ వైఫల్యమా..?

ఈ కేసులను ఎత్తివేస్తున్నట్లు తమ ముఖ్యమంత్రి ప్రకటించారని అందుకు తనకు సమ్మతం అంటూ ఆయన చెబుతున్న మాటలు పోలీస్ వర్గాల్లో కలవరం రేపుతున్నాయి. కోనసీమ కు అంబేద్కర్ పేరు పెడుతూ ప్రభుత్వం అభ్యంతరాల స్వీకరణకు తెరతీసింది. అయితే వాటిపై చెలరేగిన హింసకాండకు దాదాపు 350 మంది వివిధ కులాలకు చెందిన వారు కేసుల్లో ఇరుక్కున్నారు. ఆనాడు సంఘటన వీడియో లు ముందు వేసుకుని అనుచరులేగా పోలీస్ ల కు చెప్పిన పేర్లు.. ఇప్పుడు విశ్వరూప్ మాట ఎందుకు మార్చి తమపై నెట్టడం వెనుక ఆయన రాజకీయ ఎత్తుగడ ఏమిటంటూ పోలీస్ లు తలలు పట్టుకుంటున్నారట.. అమాయకులును సైతం కేసుల్లో ఇరికించేలా తమపై వత్తిడి తెచ్చిన వ్యక్తి ఆనాడు శబాష్ అంటూ కితా బూ ఇచ్చి నేడు మొత్తం నేరం తమపై నెట్టడం ఎంతవరకు సమాంజసం అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి ముందు కుల నాయకులతో సమావేశం అయినప్పుడు కూడా పోలీస్ లను టార్గెట్ చేస్తూ మంత్రి విశ్వరూప్ మాట్లాడారాంటూ నాడే పోలీస్ అధికారులు నొచ్చుకున్నారు. ఇప్పుడు పదే పదే తమపై ఆయన మొత్తం నేరం నెట్టడం సరి కాదు అంటున్నారు. ఆయన వంట మనిషి, సన్నిహితులు, కాపలా దారులు ఇచ్చిన వాంగ్మూలాలు ఏమిటి అంటూ పోలీస్ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. తమపై వేలెత్తి చూపే ముందు ఒక్కసారి ఆయన ఆత్మ విమర్శ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాజకీయ నాయకులు మాటలకు అర్థాలే వేరులే అని సరిపెట్టుకోవడం మినహా ఏమి మాట్లాడలేని పరిస్థితి పోలీస్ లు ది గా కనిపిస్తోంది..

## "జగనన్నే మా భవిష్యత్తు" పోస్టల్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నబాబు

రూరల్ మండలం వలసపాకల గ్రామం రెండవ సచివాలయం సాయిబాబా ఆలయం వద్ద కొబ్బరికాయ కొట్టి మా నమ్మకం నీవే జగనన్న అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . ఎమ్మెల్యే కన్నబాబు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాల లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి అంగీకారం మేరకు జగనన్నే మా నమ్మకం, జగనన్న మా భవిష్యత్తు స్టిక్కర్లను ఇంటికి అంటించారు. కరపత్రాలను అందజేసి మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, జడ్పీటీసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, వై. సుబ్బారావు, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు, నందిపాటి పల్లయ్య, గుత్తుల కృష్ణంరాజు, వెంకట్, కేత వెంకటరమణ నూకల కొండలరావు, మోకా కృష్ణంరాజు, గ రికిన అప్పన్న , గొల్లపల్లి సూర్య ప్రకాష్, గృహ సారథులు, కన్వీనర్లు ,వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగేళ్లజగనన్నపాలనేమానమ్మకం

భావించి, ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని నెరవేర్చినఘనతజగన్మోహన్ రెడ్డికేదక్కుతుందన్నారు.మా నమ్మకం నువ్వే జగనన్న అనేది ప్రజలందరి మనస్సుల్లోప్రతిధ్వనిస్తోందని, ప్రజల ఆలోచనల్లో ఉన్న నినాదమే ఆధారంగా వారి నాడినితెలుసుకుంటామన్నారు. నాలుగేళ్ల పాలనలో చేసిన మంచిని చెబుతూ, లోపాలను తెలుసుకుని సరిదిద్దుకోవడానికి ఈ కార్యక్రమంఉపయోగప డుతుందన్నారు.ఇలా ధైర్యంగా పారదర్శకంగా ప్రజాభిప్రాయం తెలుసుకునే ప్రయత్నం ఎప్పుడూజరగలేదున్నారు.నాలుగేళ్ల మా పాలనపెంచిననమ్మకంతోనే ఇలాముందుకువెళుతున్నామని, నమ్మకంతోనే ఇటువంటి సర్వేకు శ్రీకారం చుట్టామన్నారు.ం రాజానగరం నియోజకవర్గంలోని 78 సచివాలయాల పరిధిలోని 1500 క్లస్టర్లలో ఒకేసారి కార్యక్రమాన్నిప్రారంభించామని ఎమ్మెల్యే రాజా తెలిపారు.కార్యక్రమంలో రాజానగరంనియోజకవర్గం పరిశీలకులుమండారాజశేఖర్ ,మండల కన్వీనర్ అడపా కనకరాజు,నక్కా రాంబాబు,మండల కో కన్వీనర్ గణేశుల పోశయ్య,ఉల్లి బుజ్జి బాబు,తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, కడియాల పాపారావు,తోరాటి శ్రీను, పసుపులేటి బుల్లియ్య నాయుడు, వీరబాబు,మూడు మండల జె.సి.ఎస్ కన్వీనర్లు అడబాలజగదీష్, కందికట్లజయకర్,చేకూరి నాని,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గంలో మట్టి దోపిడీని అరికట్టాలి

న్యాయస్థానాలను ఆశ్రయించిన వారిపై వైసీపీ నేతలు దాడులు చేస్తున్నారు.. మాయమాటలు, ఉత్తుత్తి వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి గెలుపొందిన ప్రజా ప్రతినిధి అవినీతి అక్రమాల విషయంలో విశ్వరూపం చూపిస్తున్నారు... ప్రకృతి సంపదలు ఇసుక, మట్టి దోపిడీని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ కోనసీమలోనే కుబేరుడు గా మారారు.. బినామీల పేరుతో కోట్ల రూపాయలు వెనకేసుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గోదావరి పరివాహ ప్రాంతాలైన లంక భూములను గుల్ల చేస్తున్నారు.. ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరిచి మట్టి అక్రమాలను అరికట్టకపోతే భావితరాలు నష్టపోయే ప్రమాదం ఉంది. వరద సమయాల్లో లంక గ్రామాలకు పెనుముప్పు పొంచి ఉంది.. వర్షాలకు పల్లపు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదం ఉంది. కావున అధికార యంత్రాంగం మట్టి దోపిడీని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు.

## కార్మికుల సమస్యలపై పోరాడాలి

**అమలాపురం, ఏప్రిల్7,ప్రభాతవార్త :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ టీఎన్టీయుసి అధ్యక్షులు వలవల శివరావు అధ్యక్షతన టిఎన్టియుసి సమావేశం జరిగింది



ముఖ్యఅతిథిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారితరుపున టీఎన్టీయుసి ప్రతినిధులు పోరాడాలని పిలుపునిచ్చారు.కార్మికుల హక్కుల కోసం పోరాడాలని ఉద్బోదించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బిత ఫణింద్ర, పార్లమెంట్ అధ్యక్షులు కుసుమ సూర్యామోహనరావు, అధికార ప్రతినిధి కాశీన జయనాథ్,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అద్దంకి వెంకటానందం,భూసు సోమన్న,కట్టా శ్రీను,సభిత సత్యనారాయణ,తడి రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ఏప్రిల్ 6 కాట్రేని కోన(ప్రభాత వార్త) :** చెయ్యేరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మట్ట సూరిబాబు అధ్యక ్షతనజరిగినది ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గోలకోటి వెంకటరెడ్డి జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపించినారు మండల కార్యకర్తలను ఉద్దేశించి సూరిబాబు మాట్లాడుతూ 43 వసంతాలు పూర్తి చేసిన భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ లో రాబోవు ఎన్నికలలో అధికారంలో కి వచ్చేలా బూత్ కమిటీలను పూర్తిచేసి ఎన్నికలకు రెడీగా ప్రజలతో మమేకమై కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి భారతదేశానికి మోడీ గారు చేస్తున్న సేవలను ప్రజలకు తెలియజేసి కేంద్ర ప్రభుత్వ పథకాల గూర్చి విస్తృత ప్రచారం ప్రారంభించాలని మట్టా సూరిబాబు కోరడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గ్రంధి నానాజీ గ్రంధి నాను బాబు పెమ్మాడి స్వామి ఆనివిళ్ళ సాయిబాబా కొత్తలంక సురేష్ మట్టా శివకుమార్ తాతపూడి సూర్య పద్మ పడమటి సత్యనారాయణ కోట సత్య ప్రసాద్ మట్టా సురేష్ పాల్గొన్నారు

## సముద్ర జలాల్లో చేపల వేట నిషిద్ధం

**కాట్రేనికోన ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాల పరిధిలో ఈనెల 15వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు అనగా 61 రోజులపాటు చేపల వేట చేయరాదని కాట్రేనికోన మత్స్య శాఖ అధికారి రామకృష్ణ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు ప్రతి ఏటా చేపలు రొయ్యలు తమ సంతాన ఉత్పత్తిని పెంపొందించుకునే సమయంలో ప్రభుత్వం వేట నిషేధం విధిస్తుందని ఆయన చెప్పారు ఈ సమయంలో మత్స్యకారులు ఎవరైనా మర బోటులు మేకనైసేడ్ బోటులు ద్వారా సముద్రంలో వేట చేస్తే మత్స్య సంపదను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులపై పెనాల్టీ విధించడంతోపాటు ప్రభుత్వం వారికి సబ్సిడీలపై అందిస్తున్న ఆయిల్ తదితర వాటినే నిలుపుదల చేయటం జరుగుతుందని ఆయన వివరించారు.

## కుంకుదురులో మా నమ్మకం నువ్వే జగనన్న



**బిక్కవోలు ప్రభాత వార్త ఏప్రిల్ 7 :** బిక్కవోలు మండలం కుంకుదురు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం విజయవంతం గా కొనసాగింది శుక్రవారం అన్ని ఇళ్లకు నూతనంగా ఎంపిక చేసిన గృహసారధుల సారధ్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కిట్ లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సత్తి వీరమణి రాజా , జిల్లా మహిళా స్థాయి సంగం చైర్మన్ రొంగల పద్మావతి అప్పాజీ లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పీవీ అమ్మిరెడ్డి ,వైఎస్ఆర్ సీపీ నాయకులు కోదండం బాబీ , మరియు కార్యకర్తలు,సచివాలయ కన్వీన ర్లు, తదితరులు పాల్గొన్నారు.గత ప్రభుత్వపాలన కు ఇప్పటి ప్రభుత్వ పాలనకు వున్న తేడా ప్రజలను అడిగి తెలుసుకొని మళ్ళీ జగన్ ను ఎందుకు గెలిపించాలో వివరిస్తూ కార్యకర్తలు హుషారు గా ఇంటింటికి వెళ్లి తెలియ జేశారు. ప్రజలలో విశేష స్పందన రావడం నాయకుల కు ఉత్సాహం కలిగించింది.

## ముమ్మిడివరం సి ఐ గా ఎన్ కొండయ్య



**ముమ్మిడివరం ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ముమ్మిడివరం సీఐ గా ఎన్ కొండయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు పనిచేసిన సీఐ జానకి రామ్ రిక్వెస్ట్ పై వి ఆర్ కు వెళ్లారు. కొండయ్య ఏలూరు నుంచి బదలి పై ముమ్మిడివరం వస్తున్నారు.

## అంతర్వేదిలో గుడ్ ఫ్రైడే



**సఖినేటిపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మానవాళి కి శాంతి, కరుణ, దయ, ప్రేమ చూపిన రోజే గుడ్ ఫ్రైడే అని అంతర్వేది సెయింట్ మేరీస్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో పలువురు దైవజనులు తెలిపారు.మానవ కష్టాలను తన కష్టాలు గా భరించి ఎన్నో శోధనలకు గురిచేసిన సత్యాన్వేషణ కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా శిలువపై రుధిరం చిందించిన మహనీయుడు జీసస్అని అన్నారు. పలువురు దైవ కీర్తనలు ఆలపించగా క్రీస్తు వేషా సాధారణలో శిలువను మోస్తూ ఆరాధకులు గుడ్ ఫ్రైడే లో పాల్గొన్నారు.

## పుల్లా స్వాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కన్నబాబు



**కాకినాడ రూరల్ ఏప్రిల్ 7 (ప్రభాతవార్త) :** రూరల్ మండలం సర్పవరం గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పుల్లా స్వాములు తల్లి పుల్లా సూర్యకాంతం (75) ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందడంతో కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు గురువారం పరామర్శించారు. స్వాములు సోదరులు సత్యనారాయణ, చంద్ర రావు కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ పుల్లా ప్రభాకరరావు, వైసిపి నాయకులు పుల్లా చందు, తోటకూర శ్రీను, పుల్లా ధర్మరాజు, మంగరాజు, నారాయణ రావు తదితరులు ఉన్నారు.

# ఉద్యోగాల కలికీతురాయి" కీర్తి"



**సీతానగరం ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడానికి కాంపిటేటివ్ పరీక్షల్లో తలకిందులుగా ప్రయత్నించాల్సి వస్తున్న ఈ రోజుల్లో ఒకేసారి అవి కూడా నాలుగు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను ఒకే నెలలో సాధించిన ఘనత కీర్తి నాయుడుకు దక్కింది. ఈ ఉద్యోగాలు సంపాదించడానికి కంటే ముందు రాజమండ్రి ఆదిత్య కళాశాలలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో క్యాంపస్ ఇంటర్వ్యూ ద్వారా ఆరు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయి అందులో టి సి ఎస్ కంపెనీలో చేరిన ఈమె అనంతరం ప్రభుత్వ పోటీ పరీక్షల్లో మినీ ఐఏఎస్ గా పేర్కొనే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే సీజీఎల్ నాలుగు పరీక్షల్లోనూ, టైప్ పరీక్షలు కూడా విజయం సాధించి ఆదాయపు పన్ను శాఖలో ఎంపికైంది. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సచివాలయ కార్యదర్శి ఉద్యోగాలలో కూడా విజయం సాధించింది. ఈ విధంగా కీర్తి నాయుడు ఏ ఉద్యోగంలో దరఖాస్తు చేసిన ఆ ఉద్యోగానికి అర్హురాలు కావడం కీర్తి నాయుడు ధవళేశ్వరం గ్రామ కీర్తిని తల్లిదండ్రుల కీర్తిని ఇనుమడింపజేసింది. ఇన్ని ఉద్యోగాలను తన ఖాతాలో వేసుకున్న కీర్తి నాయుడు ధవలేశ్వరం గ్రామం కాగా తండ్రి మురళీకృష్ణ రాజమండ్రి లో ప్రముఖ సీనియర్ న్యాయవాది. ఆదిత్య కళాశాలలో చదివిన ఈమె తాను ఈ స్థాయిలో విజయం సాధించడానికి ఇన్ని అవకాశాలను తనకు రావడానికి ఉద్యోగాల గురించి మాట్లాడుతూ క్రమశిక్షణ సమయపాలన, తల్లి తండ్రుల ప్రత్యేక శ్రద్ధ చూపించడంతోపాటు తన అన్న వంశీ జనరల్ నాలెడ్జ్ లో ఇచ్చిన శిక్షణ ఎంతగానో ఉపకరించిందని వీటికి తోడు శివరాం బలరాం ల తోడ్పాటు సమయపాలనలు కచ్చితత్వం ఐఏసీఇ అకాడమీ సహకారం ఎంతగానో ఉపయోగపడిందని కీర్తి తెలిపారు. చరవాణి, సామాజిక మాధ్యమాలు, సహసర ఉద్యోగ అభ్యర్థులతో విజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా విజయాలు సాధించవచ్చునని నూతన ఉద్యోగాన్వేషితులకు కీర్తి సూచించారు. అప్రతిహతంగా ఉద్యోగాలలో ఎంపిక అవుతున్న కీర్తి నాయుడుని ఆమె తల్లిదండ్రులను అనపర్తి జిబిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కొండబాబు రాష్ట్ర లారీ యజమానుల సంఘ అధ్యక్షులు చిర్ల అమ్మిరెడ్డి, అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బార్ కౌన్సిల్ మెంబెర్ ముప్పాళ్ళ సుబ్బారావు , కృష్ణాజిల్లా మాజీ బార్ ఫెడరేషన్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, గోదావరి థియోసోఫికెల్ సొసైటీ కార్యదర్శి ఉడతా రాంగరావు, రాజమండ్రి లారీ ట్రాన్స్‌ఫోర్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం లక్ష్మణరావు కీర్తినాయుడును అభినందించి కీర్తినాయుడు కీర్తి దేశవ్యాప్తంగా పెరిగి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

### మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఇంటింటికి


# తీసుకువెళ్లాలి : ఎమ్మెల్యే కొండేటి..



**అంబాజీపేట, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యంతో చేయవలసిన బాధ్యత గృహ సారధులదేనని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వాకలగరువులో జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్ అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో పాలన చేసిన ముఖ్యమంత్రులకు భిన్నంగా వైఎస్.జగన్మోహన్రెడ్డి వినూత్న ఆలోచనలతో ప్రజలకు మరింత మేలు చేయడానికి, సుపరిపాలన అందించడానికి సచివాలయ వ్యవస్థతో పాటు వార్డు, గ్రామ వలంటీర్లను నియమించారన్నారు. ప్రజల నుంచి మరింత విశ్వాసం పొందడానికి సమస్యలను సత్వర పరిష్కారానికి వైఎస్సార్సీపీ సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పూర్తిగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. జేసిఎస్ మండల కన్వీనర్ సత్యమోహన్ మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండలంలో ఈనెల 20 వరకు జరుగుతుందన్నారు. మండలంలో రోజువారి నిర్వహించే కార్యక్రమాన్ని పార్టీ అధిష్టానానికి నివేదిస్తామని తెలిపారు.అనంతరం జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించి 5 ప్రశ్నలకు లబ్దిదారులకు నుండి జవాబులను రాబట్టారు. అనంతరం గృహ యజమానుల అనుమతితో ముఖ్యమంత్రి జగన్ ముఖచిత్రంతో ముద్రించిన స్టిక్కర్లను ఇంటి గోడలకు, సెల్ఫోన్లకు అతికించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కర్నాసుల సీతారామాంజనేయులు, వైసిపి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరావు, జెడ్పీటీసీలు బూడిద వరలక్ష్మి, గన్నవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, గ్రామ సచివాలయ కన్వీనర్లు వాకపల్లి శ్రీనివాసరావు, చప్పిడి రాజు, సిద్దాబత్తుల శ్రీనివాసరావు, నాయకులు కడలి సుబ్రహ్మణ్యం, కోలా లక్ష్మణస్వామి, వాకపల్లి శ్రీను (రెడ్డి), మద్దింశెట్టి అబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఉజ్వల భవిష్యత్ జగనన్నతోనే సాధ్యం

• **ఒమ్మి రఘురామ్**



**జగ్గంపేట, ఏప్రియల్ 07 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్ జగనన్నతోనే సాధ్యమని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. శుక్రవారం జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి అధ్యక్షత జరిగిన జగనన్నే మా భవిష్యత్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రఘురామ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికి ఒక్క జగన్ పాలనలోనే అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం గాని, ఆర్థిక న్యాయం గాని, రాజకీయ న్యాయం గాని జరుగుతుందన్నారు. .జగనన్న ఎన్నికలలో ఇచ్చిన హామీలు 95% పూర్తి చేశారని, పార్టీ శ్రేణులతో జె సి యస్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, ఈ వ్యవస్థలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు గడప గడప కు తిరిగి ప్రభుత్వ పనితీరును వివరించాలని కోరారు,ఈ కార్యక్రమంను ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని, జగ్గంపేట నియోజకవర్గంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో 88 సచివాలయాలలోనూ ఈ కార్యక్రమం శుక్రవారం లాంఛనంగా ప్రారంభిస్తున్నామని అన్నారు.ఈ వ్యవస్థలో సుమారు 5 వేల మంది నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 20 వరకు జరుగుతుంది అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను,ప్రజల పట్ల చంద్రబాబు ప్రవర్తించిన వ్యవహార శైలిని వివరించాలని కోరారు.కర పత్రం వారికి చదివి వినిపించాలని కోరారు. ప్రజా మద్దతు పుస్తకంలో ఉన్న ఐదు ప్రశ్నలు ప్రజలను అడిగి అవును కాదు నమోదు చేయాలన్నారు, ఇంటి యజమాని మొబైల్ వెనుక జగన్ననే మా నమ్మకం స్టికర్ ను వారి అనుమతితో అంటించాలని కోరారు. ఇంటి యజమాని అనుమతితో వారి డోర్ కు జగన్ననే మా నమ్మకం స్టికర్ ను అంటించాలని కోరారు. సమావేశం అనంతరం గడప గడపకు వెళ్ళి పార్టీ నిర్దేశించిన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ,చెరుకూరి జయరాజ్, గొలపల్లి శ్రీను, వైఎస్సార్ నాయకులు కపవరపు ప్రసాద్, కట్టు రాజు,సుందరిపల్లి మహేష్, చేరుకురి రాజ్ కుమార్, కన్వీనర్లు,గృహ సారథులు , వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ దొరబాబుకే తెరుచుకున్న ద్వారం




**గొల్లప్రోలు, ఏప్రిల్ 7(ప్రభాతవార్త) :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం 2024 ఎంలెయ్యే అభ్యర్థి ఎవరంటే ప్రస్తుత శాసనసభ్యుడు పెండెం దొరబాబు నే మరలా 2024 ఎన్నికల్లో బరిలో నిలపడానికి వైసీపీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం.ఇటీవల తాడేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రలతో,ఎంల్యేయలతో నిర్వహించిన సమావేశం లో దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లో పోటీచేసే అభ్యర్థుల పేర్లు క్లు వచ్చేసింది.నియోజకవర్గంలో వైసీపీ ప్రారంభించిన కార్యక్రమాలను స్పీడు పెంచాలని మరలా మీరే గెలిచి తీరతారని అధిష్టానం ఆదేశించినట్టు తెలిసింది.ఇప్పటికే పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేను సారం నియోజకవర్గం లో పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాల్లో జోరు సాగిస్తున్నారు.గతంలో 2019 ఎన్నికల ముందు గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమంలో ఎంతో చురుకుగా పాల్గొన్న దొరబాబు ప్రస్తుతం తాజా పరిణామాలతో మా నమ్మకం నువ్వే జగన్ అంటూ గడపగడపకూ మరింత విస్తృతంగా ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ పర్యటిస్తున్నారు.కార్యకర్తలు కూడా కొత్త నాయకుడి కంటే కూడా సౌమ్యుడు అయినటు వంటి దొరబాబు కే మరలా అవకాశం రావాలని కోరుకుంటున్నారు.ఫ్లల్లోకి కూడా మరలా నన్ను ఆశీర్వదించండి అంటూ దొరబాబు చేసే వ్యాఖ్యలు మరలా పిఠాపురం వైసీపీ అభ్యర్థి దొరబాబే అని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

## మామిడికుదురులో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు.



**మామిడికుదురు.ఏప్రిల్07 ప్రభాతవార్త :** మామిడికుదురు గ్రామంలో గల క్రీస్తు రాజు దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ పి.రాజేష్, సహాయకులు జయ కుమార్,మోసే, గాబ్రియేలు, యోహాను ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే కార్యక్రమాలు జరిగాయి. ప్రార్థనల అనంతరం మామిడికుదురు గ్రామం నుండి నగరం గ్రామం మీదుగా స్థానిక సెంటర్ వరకు క్రీస్తు స్తూపంతో శాంతి ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో భాగంగా పలు చోట్ల ప్రార్థనలు చేశారు. ఈ ర్యాలిలో అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శుక్రవారం నమాజులు



**మామిడికుదురు.ఏప్రిల్07 ప్రభాతవార్త :** రంజాన్ పవిత్ర మాసం లోని మూడవ శుక్రవారం సందర్భంగా మామిడికుదురు మండలం లోని ముస్లిం సోదరులు మసీదుల్లో ప్రత్యేక నమాజులు చేశారు.ఈసందర్భంగా స్థానిక నస్రుమ్ మినల్లా షియ్యా మసీదులో మతప్రభోదకులు షబ్బర్ అలీ జైదీ, సున్నీ జామియా మసీదులో సాదిక్ అన్వర్ రజ్వీ లు ప్రత్యేక నమాజులు చేయించారు. తొలుత శుక్రవారం ప్రార్థనల విశిష్టతను భక్తులకు వివరించారు. అదేవిధంగా మండల పరిధిలోని నగరం,మామిడికుదురు, కొమరాడ,మగటపల్లి, మొగలికుదురు, పెదపట్నం మసీదుల్లో కూడా ప్రత్యేక నమాజులు జరిగాయి.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



**మామిడికుదురు.ఏప్రిల్07 ప్రభాతవార్త :** మామిడికుదురు మండలం లోని నగరం గ్రామంలో పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు స్వగ్రామం వద్ద శుక్రవారం జగనన్నే మాభావిషత్తు కార్యక్రమం పై పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల7వ.తేదీ నుండి 23 వ.తేదీ వరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో జరుగనున్న జగనన్నే మాభవిషత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కర్ర్యక్రమాల గురించి వివరించారు.అనంతరం నగరం.1 సచివాలయ పరిధిలో ఇంటింటికీ తిరిగి ప్రస్తుత ప్రభుత్వ పథకాల అమలు, గత ప్రభుత్వం లో నాయకులు చేసిన మోసపూరిత వాగ్దానాల గురించి ప్రజలకు వివరించారు.మీ ఇంట్లో జరిగిన మంచిని గ్రహించి జగనన్న పార్టీ కి ఓటు వేసి మరలా జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన నాయకులతో పాటు స్థానిక కార్యకర్తలు, గృహసారధులు, కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ముమ్మిడివరంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



**ముమ్మిడివరం ఏప్రిల్ 7 ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజానీకాన్ని ఆకట్టుకున్నారని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం ముమ్మిడివరంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు 16వ వార్డులో విస్తృతంగా పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి పనులు పై ప్రజలకు వివరించారు ప్రభుత్వానికి మద్దతు తెలిపే వారి ఇంటికి జగనన్నే మా భవిష్యత్తు అనే స్టిక్కర్ను అతికించారు ఈ కార్యక్రమంలో కమిటీ ప్రవీణ్ కుమార్ పెన్మెత్స చిట్టిరాజు ఎంపీపీ కోలా గంగాభవాని జడ్పిటిసి కుడుపూడి శంకర్రావు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యానాంలో ఘనంగా గుడ్ ఫ్రైడే

**యానాం ఏప్రిల్ 7,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాంలో పలు చర్చలలో గుడ్ ఫ్రైడే ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులు ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో సాయంత్రం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువ వేయబడిన దినాన్ని స్మరించుకుంటూ పలు చర్చలలో సిలువ మార్గం నిర్వహించారు. గ్రీపేట నుండి యానం రోమన్ క్యాథలిక్ చర్చ్ వరకు వేలాదిమంది రోడ్డు మార్గాలో సిలువ మార్గం నిర్వహించారు. యానాంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాప విమోచకుడు ఏసుక్రీస్తు ప్రభువని మానవాళి పాప విమోచన కొరకే సిలువ వేయబడ్డాడని ప్రసంగించి పార్థనలు చేశారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మానసికంగా ఎదగని పిల్లల కోసం..



'ఆమె ఒక పనికి రాని వస్తువు లాంటిదే!' అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురిని ఈ మాటంటే తట్టుకోలేకపోయారామె. మళ్లీ ఈ లోకంలోకి తీసుకురావడానికి ప్రయత్నించి కొంత విజయం సాధించారు. ఆ ఆనందాన్ని అనుభవించే లోపు కేన్సర్! అప్పుడూ బిడ్డ బెంగే ఆవిడకు. ఈ సారి తన కూతురే కాదు.. మానసికంగా ఎదగని ఎంతోమంది పిల్లల గురించి ఆలోచించారు. తన సంస్థ ద్వారా వారికో దారి చూపిస్తున్నారు. డాక్టర్ తాడేపల్లి కృష్ణకుమారి.

పరిస్థితులు ఎదురు తిరగడం అంటారు కదా! నా జీవితంలో ప్రతి దశా అలాంటిదే. మాది విజయవాడ. అల్లారు ముద్దుగా పెరిగా. ఎంబిబిఎస్ చేద్దామంటే కుదర్లేదు. దీంతో ఆయుర్వేద డాక్టర్‌నయ్యా. చదువు మధ్యలోనే పెళ్లైంది. ప్రాక్టీసు మొదలు పెట్టిన కొన్నాళ్లకు మహతి పుట్టింది. నాకు సంగీతంలో ప్రవేశముంది. దీంతో పాపకి ఆరేళ్లకే వీణ వాయించడం నేర్పించా. వేదికపై నాతోపాటు ప్రదర్శనలిస్తోంటే పొంగిపోయేదాన్ని. కాలానికి కన్నుకుట్టిందేమో. పాపకు వైరల్ మెనిన్‌జైటిస్ వచ్చి కోమాలోకి వెళ్లిపోయింది. 40 రోజులగ్గానీ కళ్లు తెరవలేదు. ఆనందించేలోపే ప్రాణముందంతే! జీవితాంతం మాట్లాడలేదు. తన పనులూ చేసుకోలేదన్నారు. బంధువులు, చుట్టుపక్కల వాళ్లు 'తనో పనికిరాని వస్తువు లాంటిదే! వదిలెయ్' అంటోంటే బాధేసేది. అమ్మని కదా! అలా వదిలేయలేకపోయా. ఆయుర్వేద వైద్యం ప్రారంభించా. మూడేళ్లకు చిన్నగా మాటలు, నడక వచ్చాయి. నా ఆనందానికి అవధుల్లేవు.

**నేను లేకపోతే...** పాప పరిస్థితి మెరుగుపడింది. కానీ ఎవరోకరి సాయం తప్పనిసరి. నా తర్వాత తనని చూసుకునేదెవరన్న ప్రశ్న తొలిచేసేది. అందుకే ఇంకో బిడ్డని కనాలనుకున్నా. ఆరు అబార్షన్ల తర్వాత బాబు పుట్టాడు. హమ్మయ్య అనుకునేలోపే.. నాకు కేన్సరని తేలింది. ఆసుపత్రిలో ఉన్నా పాప బెంగే! అత్తింటి వాళ్ల సాయమూ లేదు. ఏదైనా హోమ్‌లో చేర్పిద్దామని వెతికినా ప్రయోజనం లేదు. ఒకవైపు కీమోలు, చికిత్స, మరోవైపు పిల్లలు. వాళ్ల కోసమైనా బతకాలని దృఢంగా నిశ్చయించుకున్నా. అప్పుడే మానసికంగా ఎదగని పిల్లల కోసం ఏదైనా చేయాలనిపించింది. ఓ సంస్థని ప్రారంభిస్తానని మా డాక్టర్‌కి చెబితే 'ముందు నువ్వు బతికితే తర్వాత ఆలోచాద్దాంలే' అన్నారు. మొత్తానికి బతికా. ఇక ఆలోచనను ఆచరణలో పెట్టాలనుకున్నా. పాప భవిష్యత్తు కోసమని బంగారం రూపంలో కొంత కూడబెట్టా. అది అమ్మేసి 2008లో 'చేయూత' ప్రారంభించా.

**నాలుగు పీజీలు!** డాక్టర్ని, చాలా మంది స్నేహితులున్నారు. సంస్థ నడపడం సులువే అనుకున్నా. కానీ ఒక్కరూ ముందుకు రాలేదు. దీనికి తోడు 'ఇవన్నీ అవసరమా వది లేయ'మన్న సలహాలు, ఎదురు దెబ్బలు. మా కృషితో పిల్లల్లో మార్పు వస్తోంటే ఆపేయాలని పించలేదు. మొండిగా కొనసాగించా. వీళ్ల పరిస్థితిపై అవగాహనకు నాలుగు పిజీలు చేశా. వెయ్యి మంది వరకూ మానసిక దివ్యాంగుల్లో మార్పునకు కారణమయ్యా. ప్రస్తుతం ఎనభైమంది ఉన్నారు. ప్రతి ఆరుగురు పిల్లలకు ఒక టీచర్‌ని పెట్టా. వాళ్ల సమస్య బట్టి చికిత్స ప్లాన్ చేస్తాం. వివిధ ప్రాంతాలు, పార్కులకు తీసుకెళ్లి సమాజాన్ని పరిచయం చేస్తాం. దూరవిద్యలో పరీక్షలూ రాయిస్తున్నాం. నయమయ్యాక ఉపాధి అవకాశాలనూ చూపిస్తున్నాం. ఒకప్పుడు సొంత పనులు చేసుకోవడమే తెలియని వారు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడుతోంటే ఆ ఆనందం చెప్పలేదు. కరోనాలో నాకు మూల స్తంభాల్లాంటి మావారు, అమ్మ చనిపోయారు. అయినా సేవలు కొనసాగిస్తున్నా. మానసిక వికలాంగుల చట్టాలు, హక్కుల కోసం పోరాడుతున్నా. డౌన్ సింద్రోమ్, ఇతర ఎదుగుదల సమస్యలపై అవగాహన కార్యక్రమాలనీ నిర్వహిస్తోన్నా. నాలా ఇంకో తల్లి బాధ పడొద్దన్న ఆశతోనే ఇదంతా!



# వాళ్లలో ఆత్మవిశ్వాసం తగ్గొద్దంటే..



దేశంలో ఇటీవల జరిపిన ఒక సర్వేలో 32 శాతం టీనేజీ అమ్మాయిలు తమ శరీరంపై అసంతృప్తితో ఉన్నామని చెప్పారట. పిల్లలు టీనేజీకి వచ్చినా.. మనం చిన్నవాళ్ల కిందే లెక్కేస్తాం. కానీ హార్మోన్లు, శరీరంలో వచ్చే మార్పులు వాళ్లని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. సోషల్ మీడియా ప్రభావం సరేసరి. వాళ్లలో ఆత్మవిశ్వాసం తగ్గొద్దంటే.. మాట్లాడండి.

- మునుపటిలా కాదు.. ఈ తరం నెగెటివిటీని ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. చిన్న పిల్లలూ సోషల్ మీడియా ఉపయోగిస్తున్న రోజులివి. నిజానికి మనమే దగ్గరుండి పరిచయం చేస్తున్నాం కూడా. అనుసరించేవారు పెరుగుతుంటే ఆనందమే! కానీ అన్ని రోజులూ అలా ఉండవు కదా! నెగెటివ్ మెసేజ్, బాడీ షేమింగ్.. వంటివన్నీ వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఇంకొన్ని సార్లు కోరుకున్న పాపులారిటీ దక్కకపోతే తమలో ఏదో లోపం ఉందని ఊహించుకుంటారు. అందుకే సోషల్ మీడియా పరిచయం చేయడంలో తప్పు లేదు. కానీ అది వాళ్లని ఏ కోణంలోకి తీసుకెళుతోందో కూడా గమనించుకోవాలి.
- మరీ పుల్లలా తయారవుతున్నావ్. ఇన్ని కేజీలు తగ్గు.. లాంటి మాటలు సాధారణంగానే తోస్తాయి. కానీ వాళ్లని ఆత్మన్యూనతలోకి నెట్టేస్తాయి. ఎదుటివారి గురించీ ఇలాంటివి మాట్లాడొద్దు. లేదంటే రూపం ఆధారంగా కామెంట్ చేయడం తప్పు కాదన్న ధోరణిలోకి వెళ్లపోతారు. రెండూ మంచిది కాదు. ముందు ఇలాంటి మాటలు మీ నోటి నుంచి రాకుండా చూసుకోండి. తర్వాత ఇవి ఎదుటివారి మీద ఎలా ప్రభావం చూపుతాయో చెప్పి, వాళ్లూ అలాంటివి వాడకుండా. పట్టించుకోకుండా చూడండి.
- బరువు విషయంలో బాధ పడుతున్నారను కోండి. పెరిగేలా లేదా తగ్గేలా చూద్దామని ప్రోత్సహించొద్దు. ఈ నెలలో ఎన్నిసార్లు జబ్బు పడ్డావ్ అని అడిగేయండి. వాళ్ల సమాధానం బట్టి, లావు, సన్నం కాదు.. ఆరోగ్యం ప్రధానమున్న స్పృహ వాళ్లకి కలిగించాలి. ఇది ఎంత త్వరగా పిల్లల్లో కలిగించగలిగితే అంత ఆత్మవిశ్వాసం పెంచిన వాళ్లమవుతాం.
- పళ్ల ఎత్తు, చప్పిడి ముక్కు, పెదాలు లావు.. శరీరంలో ఉన్న లోపాలేంటో చెప్పేవాళ్లు చాలామందే అలాంటప్పుడే కుంగుబాటు మొదలవుతుంది. ఇతరులతో కలవకపోవడం, తక్కువన్న భావన పెరగడం మొదలవుతుంది. పైపై మెరుగులు కాదు. అంతఃసౌందర్యం ప్రాముఖ్యాన్ని తెలియజేయండి. ఏదైనా నెగెటివ్‌గా చెప్పినప్పుడు తనలోని సానుకూలాంశాలపైనే దృష్టి పెట్టడం నేర్పించండి. ముఖ్యంగా స్వీయ ప్రేమ నేర్పించండి. అప్పుడే ఆత్మన్యూనతపై గెలవగలరు. ❑

# చిట్టి చిట్టి చీరల్లో చిన్నారులు









పండగలకు, వేడుకల్లో పిల్లలకు లంగా జాకెట్ వేసేస్తాం! ఎప్పుడూ ఒకటే తరహా అంటే వాళ్లకీ బోర్ కొట్టదూ? అందుకోసమే సిద్ధమయ్యాయీ క్రేపీ స్టిచ్‌డ్ చీరలు, ఓణీలు, ధోతీ చీరలు. చిట్టి చిట్టి చీరల్లో అమ్మాయిలు చక్కగా లేరూ! మీరు మీ చిన్నారికి ప్రయత్నించేయండి. వాళ్ల క్కూడా పండగ కళ కొత్తగా తెచ్చేయండి.









**చెలి చిట్కా**

అమ్మెట్ పొంగినట్లు రావాలంటే చిటికెడు పంచదార లేదా మొక్కజొన్న పిండి కలపండి. ❑

**ఆరోగ్య భాగ్యం**

# ల్యూకేమియా



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల్లో 25-30% కేన్సర్లు వస్తుంటాయి. అందులో సాధారణంగా కన్పించే కేన్సర్ ల్యూకేమియా. దీన్నే బ్లడ్‌కేన్సర్, తెల్లరక్త కణాల కేన్సర్ అని అంటారు. యు.ఎస్.లో ప్రతి సంవత్సరం 3,000 మంది పిల్లలు ల్యూకేమియాతో బాధ పడుతున్నారు. ఇది 2-6 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ముఖ్యంగా మగపిల్లల్లో ఎక్కువనే చెప్పాలి. ఎముకలోపలి గుజ్జులో రక్తం తయారవుతుంది. కొన్నిసార్లు రక్తంలోని తెల్లరక్త కణాలు అసహజంగా, పూర్తిగా డెవలప్ కాకుండా పెరిగిపోతూ, ఇన్ఫెక్షన్స్, వ్యాధులు రాకుండా ఎదుర్కొనే తెల్ల, ఎర్ర కణాలు, ప్లేట్‌లెట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి.

**రకాలు :** వ్యాధి తీవ్రతను బట్టి ల్యూకేమియా 2 రకాలు.

**1. అక్యూట్ ల్యూకేమియా** -హఠాత్తుగా కన్పించి రోజులు, వారాల్లో త్వరగా పెరిగిపోతుంది. ఇది మళ్లీ 3 రకాలుగా ఉంటుంది.

ఎ. అక్యూట్ లింఫోసైటిక్/లింఫాయిడ్ (ఆల్) ల్యూకేమియా ఇది 75-80% మందిలో అంటే ప్రతి నల్గురిలో ముగ్గురికి కన్పిస్తుంది. ఇది రక్తంలోని లింఫోసైట్స్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది రక్తంలోని లింఫోసైట్స్‌కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది తెల్ల జాతి పిల్లల్లో, 2-8 సంవత్సరాల మధ్య పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. నూటికి 30-40 కేసులు ఇవే

బి. అక్యూట్ మయోలోసైటిక్/మయలాయిడ్ (ఎఎంఎల్) ల్యూకేమియా: ఇది 20% మందిలో కన్పిస్తుంది. నూటికి 8 కేసులు ఇవే. ఇది రక్తంలోని బ్లాస్ట్ కణాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది 2 సంవత్సరాలు, యుక్తవయస్సు పిల్లల్లో ఎక్కువ.

సి. అక్యూట్ లింఫోమయోలో బ్లాస్టిక్ (ఎఎల్ఎల్+ఎఎంఎల్) ల్యూకేమియా : ఇది మిక్స్‌డ్ టైప్ ఇది అరుదుగా కొంత మంది పిల్లల్లో కన్పిస్తుంది.

**2.. క్రానిక్ ల్యూకేమియా :** మెల్లమెల్లగా వ్యాధి నెలలు, కొన్ని సంవత్సరాల్లో ముదిరిపోయి, మొదట్లో ఏ లక్షణాలు కన్పించనట్లే వున్నా, చివరికి ఎక్యూట్ ట్యూకేమియాగా మారి కొన్ని నెలల్లోనే మరణించడం జరుగుతుంది. ఇది మళ్లీ 3 రకాలుగా ఉంటుంది.

ఎ. క్రానిక్‌మయలోజెనస్ (సిఎంఎల్) ల్యూకేమియా : ఇది 2% మందిలో, యుక్త వయస్సు పిల్లల్లో కన్పిస్తుంది. వీరిలో పూర్తిగా డెవలప్‌కాని తెల్ల రక్త కణాలుంటాయి.

బి. క్రానిక్ లింఫోసైటిక్ (సిఎల్ఎల్) ల్యూకేమియా- ఇది టీనేజర్స్‌లో కన్పిస్తుంది.

సి. జువైనల్ మయలో మోనోసైటిక్ (జెఎంఎంఎల్) ట్యూసేమియా : ఇది 1% చంటి పిల్లలు, 4 సంవత్సరాలలోపు పిల్లల్లో, పెద్దవారిలో కన్పిస్తుంది.



**కారణాలు :** సరైన కారణాలు తెలియవు. కొన్ని రకాల వైరస్ ఇన్ఫెక్షన్స్, రేడియేషన్, బెంజీన్, ఎరువుల మందులు, రసాయనాలు (డ్రగ్స్), క్లెయిన్ ఫెల్టర్ సింద్రోమ్, న్యూరో ఫైబ్రోమాటోసిస్, బ్లూమ్ సింద్రోమ్ డౌన్స్, సింద్రోమ్ వంటి జన్యుపరమైన వ్యాధులున్న పిల్లలు, వారసత్వం, మంగో జాతి పిల్లల్లో, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న తర్వాత కూడా ల్యూకేమియా కారణాలుగా చెప్పవచ్చు. ❑

# స్వామివారి మేల్కొలుపు

**ప్రేమ ఇది రకరకాలుగా** ఉంటుంది. ఒక తల్లిబిడ్డను నుదుటిపై చుంభించినప్రేమ ఒకటి. భర్తపై భార్య చూపే ప్రేమ, లేకపోతే భార్యపై భర్త చూపే ప్రేమ ఇక ప్రేయసి ప్రియుల ప్రేమ సరే సరి. కాని భగవంతునికి భక్తునిపై అవాజ్యమైన ప్రేమ ఉంటుంది. నువ్వు చేసే దానాలు, చేసే పూజాలు కాదు నిచ్చలమైన భక్తి, ఆడంబరాలు లేని పూజ,మంచి మనసు. మంచి బుద్ధి నీవు చూపే లక్షణాలు భగవతుని కట్టి పడేస్తుంది. భక్తులకే భగవంతునిపై కాస్త కోపం ఉంటుందేమో కాని, భగవంతునికి ఏ కోశానా ఉండదు. కోరిన కోరికలు తీరితే నీ చెంతకు వస్తామనే మాట ఎప్పుడూ భగవంతుని దగ్గర కొరకూడదు. నీ చెంతకు నీవే రప్పించుకో అని మనసులో పలికినప్పుడు ఆయనే నిన్ను తన దర్శనానికి ఎప్పుడు రప్పించుకోగలడో ఆ విషయం భగవంతునికి తెలుసు. భక్తులపై భగవంతునికి ఎనలేని ప్రేమ ఉంటుంది. నువ్వు చేసే ప్రతి క్రియ ఆయనకు తెలుసు. ఎప్పుడు ఏ సహాయం చెయ్యాలో కూడా ఆయనకు తెలుసు. నీ మొక్కుబడులు నువ్వు మరచిన నీపై ఆగ్రహం చూపడు. అవి నీకు తెలియకుండానే ఆయనే తీర్చుకుంటాడు. అదే ఆయన ప్రేమ. ఆ ప్రేమకే మనం దాసోహం అవుతాం. మనం పది మంది బీద, సాదలకు అన్నదానం చేస్తే, భగవంతుడు మనపై ఎంతో ప్రేమ చూపిస్తాడు. నేడు ఎంతో మంది వివిధ దేవాలయాలలో అన్నదానానికి విరివిగా విరాళాలు ఇస్తున్నారు. అన్న దానం చేసే చోట సాక్షాత్తు ఆ భగవంతుడు కొలువై ఉంటాడు. అదే ఆయన తన భక్తునికి చూపే నిజమైన ప్రేమ. భగవంతుని ప్రేమ ఎప్పుడూ భక్తునిపై ప్రసరిస్తూనే ఉంటుంది.

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# మసాలా ఫ్రెంచ్ టోస్ట్



**కావాల సినవి :** బ్రౌన్ బ్రెడ్ స్లైసులు-మూడు, గుడ్లు - నాలుగు, బటర్- వేయించడానికి సరిపడా, పాలు-రెండు టేబుల్ స్పూన్లు , బరకగా దంచిన ఎండు మిర్చి పొడి-టేబుల్ స్పూను, ఉప్పు రుఇకిసరిపడా , కొత్తమీర తరుగు- మూడు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి-పావు టేబుల్ స్పూను, బరకగా దంచిన ఎండు మిర్చి పొడి- టేబుల్ స్పూను, ఉప్పు- రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు-మూడు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి- పావు టేబుల్ స్పూను, ఉల్లిపాయ - ఒకటి (సన్నగా తరగాలి) పచ్చిమిర్చి -మూడు (సన్నగా తరగాలి)

**తయారీ ....** గుడ్ల సొనను గిన్నెలో వేసి చక్కగా బీట్ చేసుకోవాలి., దీనిలోనే పాలు, బరక మిరప పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి మరోసారి బీట్ చేసి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ మీద పాన్ పెట్టి బటర్‌వేయాలి.బటర్ వేడెక్కిన తరువాత బ్రెడ్ స్లైస్‌ను గుడ్ల సొనలో ముంచి పాన్‌పై పెట్టాలి. బ్రెడ్ స్లైస్ ఒకవైపు కాలుతుండగానే. ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగును పైన వేయాలి. ఈ ముక్కలపైనే కొత్తగా గుడ్లసొన మిశ్రమం వేయాలి. బ్రెడ్ స్లైస్‌ను రెండు వైపులా లైట్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు కాల్చి సర్వ్ చేసుకోవాలి. ❑

# సైకిల్ తొక్కితే బరువు తగ్గొచ్చు..

ఈ రోజుల్లో అందరికీ ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగినా.. వ్యాయామం చేయడంలో మహిళలు ఇప్పటికీ వెనకబడే ఉన్నారు. సమయాభావం, జిమ్‌కి వెళ్లలేకపోవడం వంటివెన్నో ఇందుకు కారణాలు.. ఇలాంటప్పుడు సైక్లింగ్‌ని ఎంచుకుంటే మీరు కోరుకున్న ఫలితాలు వస్తాయంటారు వ్యాయామ నిపుణులు. మరి దాని ప్రయాజనాలు చూద్దామా...

- వారంలో మూడుసార్లైనా సైకిల్ తొక్కి చూడండి. కొలెస్ట్రాల్, రక్తపోటు అదుపులో ఉంటాయి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి కూడా అదుపులో ఉంటుంది. ఓ గంట సైకిలు తొక్కితే కనీసం 300 కెలోరీలు ఖర్చవుతాయి.
- సైకిలు తొక్కినప్పుడు మెదడు నుంచి న్యూరోట్రాన్స్‌మీటర్లు విడుదలవుతాయి. ఇవి జీవక్రియల పనితీరును మెరుగుపరుస్తాయి. ఏకాగ్రతా, చురుకుదనం కూడా పెరుగుతాయి.
- నడిచినప్పుడూ, పరుగు పెట్టినప్పుడూ మోకాళ్లూ, వెన్నుపై కొంత ఒత్తిడి పడే ఆస్కారం ఉంటుంది. కానీ సైకిలు తొక్కడం వల్ల కీళ్లపై పడే ఒత్తిడి తక్కువ. ప్రయోజనాలు ఎక్కువ. తొడలూ, పిరుదుల వద్ద పేరుకున్న కొవ్వు కరుగుతుంది.
- వారంలో మూడురోజులు కొంత సమయం సైకిల్ తొక్కడం వల్ల శరీరం యవ్వనంగా మారడమే కాకుండా.. నెలసరి సమయంలో వచ్చే నొప్పులూ తగ్గుతాయి. సిజేరియన్ల కారణంగా వచ్చిన వెన్నునొప్పి అదుపులోకి వస్తుంది. ❑



# పులి రెండడుగులు వెనక్కి వేసిందంటే పుష్ప వచ్చుంటాడు...



పాన్ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమా తెరకెక్కించిన చిత్రం పుష్ప.. ఈచిత్రం రికార్డుల గురించి కలెక్షన్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులపై చూపించిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. మైత్రీ మూవీ మేకర్స్ ఇన్ అసోసియేట్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తు న్నారు. ఈనెల 8న అల్లు అర్జున్ బర్త్డే సందర్భంగా రీసెంట్గా పుష్ప ది రూల్ చిత్రం యొక్క హంట్ఫర్ పుష్ప అనే కాన్సెప్ట్ వీడియోను యూనిట్ రిలీజ్ చేసింది.. పుష్ప ఏమి చేసి దుడ్డు సంపాదిస్తున్నాడో చెబుతున్నారు కానీ, సంపాదించిన దుడ్డు ఏమి చేస్తున్నాడో చెబుతున్నారా? లాంటి డైలాగులు పుష్పలోని మరో కోణాన్ని ఆవిష్కరించాయి. అడవిలో జంతువులు రెండు అడుగులు వెనక్కి వేశాయంటే పులి వచ్చింది అని అర్థం.. అదే పులి రెండు అడుగులు వెనక్కి వేసిందంటే పుష్ప వచ్చుంటాడు అని అర్థం.. అనే డైలాగ్తో పుష్ప క్యారెక్టర్ను అమాంతం ఎలివేట్ చేసి ప్రేక్షకులకు కిక్ ఇచ్చారు మేకర్స్.. హంట్ ఫర్ పుష్ప కాన్సెప్ట్ వీడియో గూస్బమ్స్ తెప్పించి,, సినిమాపై అంచనాలను పెంచేసింది..

# గోపీచంద్ 'రామబాణం' ఫస్ట్ సింగిల్

మాచో స్టార్ గోపీచంద్ 'రామబాణం' ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. శ్రీవాస్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రూపొందుతోంది. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా శుక్రవారం రామబాణం ఫస్ట్సింగిల్ ఐఫోన్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. మిక్కీ జేమేయర్ సంగీతం అందించారు.. అద్భుతమైన ఒకల్స్, సూపర్బ్ డ్యాన్సులు, క్లాసీ విజువల్స్తో ఇది మాసన యుఫోరియాను సృష్టిస్తోంది. మాస్ పాటలు రాయటంలో స్పెష లిస్ట్ అయిన కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. తెలంగాణ యాసలో ఈ పాటను రాశారు. రామ్ మిరియాల, మోహన భోగరాజు వోకల్స్లో కావాల్సిన ఎనర్జీ ఉంది.. గోపీచంద్, డింపుల్ హయతి గ్రేస్ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్తో ఆకట్టుకున్నారు. ఈ మాస్ డ్యూఎట్లో చాలా కూల్గా కన్పించింది రాకింగ్ కెమిస్ట్రీని పంచుకున్నారు. గోపీచంద్ స్టైలిష్ అవతార్లో కన్పించగా, డింపుల్ హయతి సూపర్ హాట్గా కన్పించింది.. ఐఫోన్ మాస్ను ఆకట్టుకుంటోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఈచిత్రంలో గోపీచంద్ పూర్తి భిన్నమైన పాత్రలో కన్పించనున్నారు. జగపతిబాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తున్న ఈచిత్రంలో సచిన్ ఖేడేకర్, నాజర్, ఆలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిశోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 5న 'రామబాణం' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'ఎపిలో ప్రజలవద్దకు సినిమా సిఎం జగన్ లక్ష్యం'

సినిమా రిలీజైన రోజు ఇంట్లోనే ఫస్ట్డే ఫస్ట్షో చూసే అవకాశం ఎపి ఫైబర్ నెట్ కల్పిస్తోందని, ఎపి సిఎం జగన్మోహన్రెడ్డి ఆలోచన మేరకు ప్రజల వద్దకు సినిమా తీసుకొస్తున్నామని ఎపి ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్రెడ్డి అన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారుకూడ రిలీజ్ రోజే సినిమా చూసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్లో జరిగిన మీడియా సమావేశంలో గౌతమ్రెడ్డి మాట్లాడారు.. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా నెట్ సేవలను ఎపిలో తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు.. పెద్ద హీరోలకు, నిర్మాతలకు మేం వ్యతిరేకంకాదని, సినిమాను బేస్ చేసుకుని ఫిఫ్టీ-ఫిఫ్టీ రేషియో ఉంటుందన్నారు. ఎపి ఎస్ఎఫ్ఎల్ పల్లెటూర్లలో ఎక్కువ కనెక్ట్ అయిందన్నారు. దీనివల్ల మారుమూల గ్రామాల్లో ఉన్నవారు కూడ రిలీజ్ రోజు సినిమా చూసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎఫ్డిసి చైర్మన్ పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ, ఏ రోజుసినిమా రిలీజ్ అవుతుందో అదేరోజు పల్లెటూరులో కూడసినిమా చూడవచ్చనే కాన్సెప్ట్ నాకు బాగా నచ్చిందన్నారు. చిరంజీవిలాంటి పెద్ద హీరో సినిమా కూడ ఫైబర్ నెట్లో రిలీజ్ అయితే ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ మాట్లాడుతూ, ఒక నిర్మాత కష్టపడి సినిమా తీస్తే అది రిలీజ్ రోజునే పైరసీ అయిపోతుందని, ఇండస్ట్రీలో ఉన్న మనం పైరసీని ఎందుకు అరికట్టలేకపోతున్నామని అన్నారు. పెద్దలందరూ కూడ దీనిపై పోరాడాలని అన్నారు. ఫైబర్నెట్లో రిలీజ్ రోజున సినిమా చూడటం అనేది చిన్న సినిమాకు ఆక్సిజన్ లాంటిదన్నారు. చిన్న నిర్మాతలు ఫైబర్ నెట్లో కచ్చితంగా రిలీజ్ చేస్తారన్నారు. పెద్దనిర్మాతలు కూడ ముందుకు వస్తారని అనుకుంటున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఎపి ప్రభుత్వం నియమించిన పోసాని, ఆలీ, జోగినాయుడు వల్ల సినిమా ఇండస్ట్రీకి మంచి జరుగుతోందన్నారు. ఫైబర్నెట్లో సినిమా రిలీజ్ అనేదిచిన్న నిర్మాతలకు సిఎం జగన్ ఇచ్చిన వరం లాంటిదన్నారు. చిన్న నిర్మాతకు అసలు థియేటర్లు ఇవ్వటం లేదన్నారు. ఎపి కల్చరల్ కమిటీ క్రియేటివ్ హెడ్ ప్రముఖ నటుడు జోగినాయుడు, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు.





# 'మిల్కీబ్యూటీ' హొయలు

మిల్కీబ్యూటీ తమన్నా భాటియా.. ఇటీవల సోషల్మీడియాలో తన అందచందాలతో రచ్చ చేస్తోంది.. గ్లామర్ షోలో ఏమాత్రం తగ్గటం లేదనే కామెంట్లు విన్పిస్తున్నాయి. ఈ స్టార్ భామ అందాల ఆరబోతతో కుర్రకారు కంటిమీద కునుకు రావటం మానేసింది.. తాజాగా ఈ బ్యూటీ ఫొటో లో సోషల్మీడియాలో వైరల్గామారాయి.. ప్రముఖ దిగ్గజ సంస్థ కోసం తమన్నా ఫొటోషూట్ చేసింది.. సింగపూర్లోని సెంటోసాలో అదిరిపోయే లుక్స్తో దర్శనమిచ్చింది. ఈ ఫొటోల్లో ఆమె జలకన్యగా ఫ్యాన్స్ను మురిపించింది. మల్టీ కలర్న అవుట్ఫిట్తో రచ్చచేసేసింది మిల్కీబ్యూటీ. కెరీర్ విషయానికొస్తే ఈభామ ప్రస్తుతం మెగా స్టార్ సరసన 'భోళాశంకర్' మూవీలో నటిస్తోంది. హిందీలో వెబ్సిరీస్లు చేస్తున్నట్టు సమాచారం.

# గ్వాలియర్ షెడ్యూల్ కంప్లీట్



యదార్థ సంఘటనల స్ఫూర్తితో రూపొందు తున్న యాక్షన్ డ్రామా విటి 13.. అనుభవజ్ఞుడైన యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రాఫర్ , విఎఫ్ఎక్స్ నిపుణుడు శక్తి ప్రతాప్సింగ్ హాడా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతోంది.. ఈ చిత్రం నుంచి వరుణ్తేజ్ పాత్రను భారతీయ వైమానిక దళ పైలట్గా పరిచయం చేసిన వీడియో అందరిలో ఆసక్తిని పెంచింది.. ఈ సినిమాలో మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ హీరో యిన్గా నటించింది. రాడార్ ఆఫీసర్గా ఆమె కన్పించనుంది.. తాజాగా ఈసినిమా గ్వాలియర్ షెడ్యూల్ పూర్తయింది.. ఇదే విషయాన్ని తెలియజేస్తూ వరుణ్తేజ్ ట్వీట్ చేశారు. విటి 13 గ్వాలియర్షెడ్యూల్ను పూర్తిచే శామని, తిరిగి బేస్కి వచ్చాను అన్నారు. ఈసందర్భంగా వరుణ్తేజ్ ఐఎఫ్ ఆఫీసర్గా కన్పించే ఫొటో పోస్ట్ చేయగా అది సోషల్మీడియాలో వైరల్ అవుతోంది.. టైటిల్ ఖరారు కాని ఈచిత్రం దేశభక్తితో కూడుకున్న ఎడ్జ్ ఆఫ్ సీట్ ఎంటర్టైనర్.. భారతదేశం ఇప్పటి వరకు చూడని భీకర వైమానిక దాడుల్లో మన వీరుల పోరాటాన్ని వారు ఎదుర్కొనే సవాళ్ల ను చూపుతుంది.. శక్తిప్రతాప్ సింగ్ హాడా, అమీర్ఖాన్, సిద్ధార్థ్ రాజ్కుమార్ రాసిన ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్పై సందీప్ ముద్దా భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. నందకుమార్

# ఫన్ఫుల్ ఎంటర్టైనర్ 'జిలేబి'

సూపర్హిట్ చిత్రాల దర్శకుడు కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జిలేబి'.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే బ్యానర్పై ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు.విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈచిత్రంలో శివాని రాజశేఖర్ హీరోయిన్గా నటిస్తోంది. శుక్రవారం హీరో విక్టరీ వెంకటేష్ 'జిలేబి' ఫస్ట్లుక్ గ్లింప్స్ను విడుదల చేశారు ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడారు. ఇది నిజంగా స్వీట్ అకేషన్ అన్నారు. సినిమా కూడ జిలేబి లా స్వీట్గా ఉంటుందని నాకు



నమ్మకం ఉందన్నారు. విజయభాస్కర్గారు నాకు ఇష్టమైన డైరెక్టర్ అన్నారు. నా ఫేవరేట్ సినిమాలు నువ్వు నాకు నచ్చావ్, మల్లేశ్వరి చిత్రాలు ఆయన ఎంతో చక్కగా తీశారో మనకి తెలిసిందే అన్నారు. జిలేబి తప్పకుండా ఒక ఫన్ఫుల్ ఎంటర్టైనర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. నటుడిగా పరిచయం అవుతున్న కమల్కు ఆది దిబెస్ట్ అని అన్నారు. ఇది అందరూ చూసే సినిమా అవుతుందన్నారు. దర్శకుడు కె.విజయభాస్కర్ మాట్లాడుతూ ఇది బ్యూటిఫుల్ జర్నీ అన్నారు. టీం అంతా ఎంతో సపోర్ట్ చేసిందన్నారు. అందుకే ఇంత త్వరగా చేయగలిగామన్నారు. మణిశర్మ గారు మంచిఆల్బమ్ అందించారన్నారు. అంతా ఒక కుటుంబంలా కలిసి ఈసినిమాను తీశామన్నారు. హీరో శ్రీకమల్, శివాని, నిర్మాత రామకృష్ణ, అంజు, తదితరులు ప్రసంగించారు.



# ప్రియమైన వారితో..

వెండితెర బ్యూటీ ఆదితిరావ్ హైదరీ సోషల్మీడియాలో తాజాగా షేర్ చేసిన ఫొటో ఆకట్టు కుంటోంది. తన ప్రియమైన వారితో అంటూ తాను దిగిదన ఫొటోను అమ్మడు షేర్ చేయ టం ద్వారా మరోసారి సిద్ధార్థ్తో ప్రేమలో ఉన్నట్టు చెప్పకనే చెబుతోందని అంటున్నారు. హీరో యిన్గా ఆదితి రావ్ హైదరి ఈ మధ్య చాలా తక్కువగా సినిమాలు చేస్తోంది. ఇటీవల టాలీవుడ్కు చెందిన ఒక స్టార్ పెళ్లివేడుకలో సిద్ధార్థ్, అదితిరావ్ హైదరి చేసిన సందడి తెలిసిందే. ఈ జోడీ అక్కడున్న అందరి దృష్టికి ఆకర్షించింది కూడ.. మహాసముద్రం సినిమాలో వీరిద్దరూ కలిసి నటించిన సంగతి విదితమే..

# బర్త్డే స్పెషల్గా 'ఏజెంట్' పోస్టర్...



యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్ రెడ్డి మోస్ట్ అవైటెడ్ క్రేజీ పాన్ఇండియా మూవీ 'ఏజెంట్' ఫస్ట్లుక్, టీజర్, పాటల గ్లింప్స్తో అంచనాలు భారీగా నెలకొల్పింది.. ఏప్రిల్ 25న సినిమాను విడుదల చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. అఖిల్ పుట్టినరోజు సందర్భంగా అల్ట్రా స్టైలిష్ లుక్ పోస్టర్ ను కూడ విడుదల చేశారు.. రిలీజ్ ప్రమోషన్స్ను కిక్స్టార్ట్ చేసిన రిలీజ్ పోస్టర్కు అద్భుతమైన స్పందన వస్తోంది.. రాబోయే రోజుల్లో చాలా ఎక్సయిటింగ్ అప్డేట్లు రాబోతున్నాయి.. ఏజెంట్తో సమ్మర్ రేసులో అఖిల్ వచ్చారు. హాలిడేస్ సినిమాకు చాలా అడ్వాంటేజ్ కానున్నాయి.. అనౌన్స్మెంట్ పోస్టర్లో భారీ పేలుడు జరుగుతున్న పుడు మెషిన్ గన్ పట్టుకుని ఫెరోషియస్గా నడుచుకుంటూ వస్తూ అఖిల్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్లో కన్పించారు.. ఏజెంట్ స్పై హై యాక్షన్ ఎంటర్టైనర్గా రాబోతోంది. సురేందర్రెడ్డి మునుపెన్నడూ చూడని అవతార్ క్యారెక్టర్లో అఖిల్ను ప్రజెంట్ చేస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ నటుడు మమ్ముట్టి కీలక పాత్రలో కన్పించనున్నారు.. ఏకే ఎంటర్టైన్మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఎడిటర్గా పనిచేస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ఇండియా విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# సినీప్రెన్యూర్ గ్రాడ్యుయేట్స్కు అభినందనలు: జయేష్ రంజన్


తెలంగాణ ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా తీసుకుని స్టార్టప్ కంపెనీలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన కేంద్రం టీ-హబ్.. శుక్రవారం హైదరాబాద్లోని టీహబ్లో సినీ ప్రెన్యూర్ గ్రాడ్యుయేషన్ వేడుకను నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టీహబ్ సిఇఒ ఎం.శ్రీనివాసరావు, తెలంగాణ ఎఫ్డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలుగు సినిమాన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్య





క్షుడు బసిరెడ్డి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్, సంగీత దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్, మీస్కూల్ సినీ ప్రెన్యూర్ ఫౌండర్ డైరెక్టర్ ప్రతిభ పులిజల తదితరులు పాల్గొన్నారు.. ముఖ్యఅతిథి జయేష్ రంజన్ మాట్లాడుతూ, మీ స్కూల్ ప్రోగ్రామ్ ద్వారా సినీ ప్రెన్యూర్లో మెంటార్షిప్ చేసిన వారందరికీ, డైరెక్టర్ ప్రతిభగారికి కృతజ్ఞతలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపు నుంచి క్రియేటివ్గా పనిచేసే వారందరికీ మా మద్దతు ఎపుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీహబ్ సిఇఒ ఎం.శ్రీనివాసరావు, ప్రతిభ, బసిరెడ్డి, ఆర్పీపట్నాయక్, అనల్ కూర్మాచలం, సీని ప్రెన్యూర్ స్టూడెంట్ ఓ సాధియా నిర్మాత సుభాష్ కట్టా పాల్గొన్నారు.

# ఓటిటిలో 'దాస్ కా ధమ్కీ'



ప్రముఖ తెలుగుఓటిటి 'ఆహా' మరో సూపర్హిట్ మూవీ చేసింది.. అదే దాస్ కా ధమ్కీ. ఈచిత్రం ఏప్రిల్ 14 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. మల్టీ టాలెంటెడ్ విశ్వక్సేన్ ఈచిత్రంలో హీరోగా నటించారు. వైవిధ్యమైన కథాంశాలతోపాటు తనదైన నటనతో విశ్వక్సేన్ యూత్లో, ఫ్యామిలీఆడియెన్స్లో మంచి క్రేజ్ ఉంది.. హీరోగి నటిస్తూనే, ఈసినిమాను ఆయన డైరెక్టు చేశారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్ సేన్స్ సినిమాస్ బ్యానర్లపై విశ్వక్సేన్, కరాటే రాజు ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈచిత్రంలో నివేదా పేతురాజ్, హైపరన ఆది, రంగస్థలం మహేష్, రావు రమేష్, రోహిణి తదితరులు నటించారు. డబ్బు కోసం ఎంతటి దారుణానికైనా ఒడిగట్టే వ్యక్తి సంజయ్ రుద్ర. పుట్టిన తర్వాత అనాథగా మారి చాలా కష్టపడి పెరిగి పెద్దైన మరోవ్యక్తి కృష్ణదాస్.. మధ్య జరిగే పోరాటమే దాస్ కా ధమ్కీ .. ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఈ ఇద్దరూ ఒకేలా ఉండటం... అసలు వీరి మధ్య గొడవేంటి? ధనవంతుడు సంఘంలో పేరున్న సంజయ్ రుద్ర ఉన్నట్టుబడి కృష్ణదాస్ ను ట్రాప్ చేయాలనుకున్న విషయాలు, కథలో ఉండే ట్విస్టులు, టర్న్లు ప్రేక్షకులను సీట్ ఎడ్జ్లో కూర్చొబెడతాయి.. అలాంటి మూమెంట్స్తో ఆడియెన్స్ను అలరించటానికి సిద్ధమైంది 'ఆహా'.. లియోన్ జేమ్స్, రామ్ మిర్యాల సంగీతం అందించారు.

# ఓటిటిలోకి వచ్చేసింది...



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రంగమార్తాండ'.. ప్రకాష్రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ, రాహుల్ సిప్లిగంజ్, శివాత్మిక రాజశేఖర్, అదర్శ్ బాలకృష్ణ, అనసూయ భరద్వాజ్ తదితరలు కీలకపాత్రల్లో నటించారు.. ఈ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్టైనర్ మూవీ ఇటీవల ఆడియెన్స్ ముందుకు వచ్చి పెద్ద విజయం సాధించింది.. మరాఠీ మూవీ నటసామ్రాట్ కి అధికారిక రీమేక్గా రూపొందిన రంగమార్తాండ చిత్రంలో ప్రకాష్రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ తమతమ పాత్రల్లో ఒదిగిపోయి కనబరిచిన అద్భుత సహజత్వ నటనకు అందరి ప్రశంసలు దక్కాయి.. శుక్రవారం నుంచి ఈ మూవీ ప్రముఖ ఓటిటి మాధ్యమం అమెజాన్ ప్రైమ్ ద్వారా బుల్లితెరప్రేక్షకులకు చేరువైంది..

# ముంబయిలో అక్రమ స్టుడియో నిర్మాణాలు కూల్చివేత



**ముంబయి, ఏప్రిల్ 7:** ముంబయి మహానగరంలోని మలద్‌ప్రాంతంలో డజన్లకొద్దీ అక్రమంగా నిర్మించిన చిత్రనిర్మాణ స్టుడియోలను బృహన్‌ముంబయి మున్సిపల్ అధికారులు కూల్చివేసేందుకు ఉపక్రమించారు. మహావికాస్ అగాధి ప్రభుత్వంలో వీటన్నింటినీ అక్రమంగా నిబంధనలు ఉల్లంఘించి నిర్మించారని బిజెపి నేత కిరిట్‌సోమయ్య ఆరోపించారు. ఎన్‌జిటి ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా ఇపుడు బృహన్‌ముంబయి మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఎంవిఎ ప్రభుత్వ హయాంలో వీటన్నింటినీ అక్రమపత్రాలను చూపించి బోగస్ డాక్యుమెంట్ల సాయంతోనే నిర్మించారని, మహారాష్ట్ర కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ నిబంధనలు కూడా ఉల్లంఘించారని కిరిట్‌సోమయ్య ఆరోపించారు. ఎన్జీటి పశ్చిమజోన్ బెంచ్ గురువారం ఈ నిర్మాణాలపై ఉన్న స్టే ఉత్తర్వులను రద్దుచేసింది. మధ్ ద్వీపప్రాంతంలో ఉన్న ఐదు స్టుడియోలను కూల్చివేయాలని ఉత్తర్వులు జారీచేసింది. అయితే స్టుడియో ఆపరేటర్లు దాఖలుచేసిన పిటిషన్‌నను ఎన్జీటి బెంచ్ కొట్టివేసింది. బిఎంసి కమిషనర్ ఇక్బాల్ చాహల్‌కు ఈ అక్రమనిర్మాణాలన్నీ తెలుసునని, ఇదొక పెద్ద కుంభకోణం అని అయినా కూడా చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయస్థానానికి వెళ్లి బిఎంసిని సైతం ప్రశ్నించామని, అక్రమ నిర్మాణాలను ఎలా అనుమతించారని కోరినా సమాధానం లేదని అంతేకాకుండా మహారాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటి ముఖ్యమంత్రులను ఈ కుంభకోణంపై దర్యాప్తుచేయాలనికూడా కోరినట్లు కిరిట్‌సోమయ్య తెలిపారు. ఈ ఐదు స్టుడియోలకు తాత్కాలిక అనుమతులు ఇచ్చారని, శాశ్వతప్రాతిపదికన నిర్మాణాలకు ఇవ్వలేదన్నారు. ఈప్రాంతంలో భారీ నిర్మాణాలు చేసారని, పెద్ద ఎత్తున సిమెంట్, స్టీల్ వినియోగించికాంక్రీటుతోనే నిర్మాణాలుచేసినట్లు ఆరోపించారు.

# ప్రతిపక్షాలను ఈ దేశం ఎన్నటికీ క్షమించదు

## యుపిలో కేంద్ర మంత్రి అమిత్ షా



**కౌశాంబి(యుపి), ఏప్రిల్ 7:** పార్లమెంటును సజావుగా సాగనీయకుండా నిరసనలు, నినాదాలతో స్తంభింపచేస్తున్న ప్రతిపక్షాలను ఈ దేశం ఎన్నటికీ క్షమించదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హతవేటు ఆనాడు యుపిఎ హయాంలో తెచ్చిన చట్టానికి అనుగుణంగానే ప్రభుత్వం చేసిందని కక్షతోను, కుట్రలతోకానీ చేయలేదన్నారు. కౌశాంబి మహోత్సవ్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగసభలో మోడీ మాట్లాడుతూ 2024లో కూడా దేశప్రజలు నరేంద్రమోడీని ఎన్నుకునేందుకు సిద్ధం అయ్యారని, ప్రతిపక్షాల ఆటలు ఇక సాగవని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి అవిరళ కృషిచేస్తున్న ప్రధానిమోడీ ప్రభుత్వానికే ప్రజలు మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీ అనర్హతవేటు సాకుగా తీసుకుని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు సభా కార్యకలాపాలు సాగనీయకుండా రాద్ధాంతం చేసాయని, దేశప్రజలు ఎన్నటికీ ప్రతిపక్షాలను క్షమించరని అమిత్‌షాపేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో లేదని, కులతత్వం, వంశపారంపర్య రాజకీయాలవల్లనే ప్రమాదం పొంచి ఉందని షా అన్నారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్‌ప్రసాద్ మౌర్య, బ్రిజేష్ పాథక్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్రచౌదరిలు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధిని గతనెల 24వ తేదీ లోక్‌సభసభ్యునిగా అనర్హతవేటు వేసిన సంగతి తెలిసిందే. సూరత్‌కోర్టు ఆయనకు ఇక పరువునష్టంకేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించిన 24 గంటలకే ఆయనపై అనర్హత వేటు వేసారు. ఈ చర్యను కాంగ్రెస్‌పార్టీ కక్షపూరిత రాజకీయంగా అభివర్ణిస్తూ న్యాయపరంగాను, రాజకీయంగా కూడా పోరాడతామని హెచ్చరించింది. బిజెపి ఎమ్మెల్యేపూర్ణేష్‌మోడీ దాఖలు చేసినపిటీషన్ ఆధారంగా విచారించిన సూరత్‌కోర్టు రాహుల్‌కు రెండేళ్లజైలుశిక్ష విధించింది. ఈతీర్పుతో రాహుల్ ఎనిమిదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీచేసే దుకు అర్హతనుసైత కోల్పో తారు. శిక్ష విధించిన న్యాయమూర్తి రాహుల్‌కు 30 రోజులు అప్పీలుకు అనుమతించి బెయిల్‌ను కూడా మంజూరుచేసింది. అయితే సెషన్స్‌కోర్టులో రాహుల్‌కు బెయిల్ మంజూరుచేసిన సంగతి తెలిసిందే. విచారణ పూర్తయ్యేంతవరకూ ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని సెషన్స్‌కోర్టు ఆదేశాలు జారీచేసింది.

## బీహార్ రాజకీయాల్లో సంచలనం..

# ప్రత్యక్ష ఎన్నికల్లో బోణీకొట్టిన ప్రశాంత్ కిషోర్ పార్టీ



**పాట్నా, ఏప్రిల్ 7:** బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో బోణీకొట్టింది. బీహార్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. గత యేడాది జన్ సూరజ్ పార్టీని స్థాపించిన ప్రశాంత్ కిషోర్, అక్టోబరు 2న ఆయన జన్ సూరజ్ యాత్రకు శ్రీకారం చుట్టడం విదితమే. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ అభ్యర్థి అఫాక్ అహ్మద్ విజయం సాధించారు. ప్రశాంత్ కిషోర్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో సాధించిన తొలి విజయం ఇదే కావడం విశేషం. ఈ విజయంతో బీహార్ శాసనమండలిలో ప్రశాంత్ కిషోర్ పార్టీకి ప్రాతినిధ్యం దక్కినట్టయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని ఐదు జిల్లాల ఓటర్లు ప్రశాంత్ కిషోర్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రశాంత్ కిషోర్ పాదయాత్ర చేపట్టినప్పటి నుంచే అఫాక్ అహ్మద్ ఆ పార్టీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఎమ్మెల్సీగా విజయం సాధించడం జన్ సూరజ్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. తన యాత్ర సమయంలోనే ఉపాధ్యాయులతో రెండుసార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన ప్రశాంత్ కిషోర్, తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జెడియు, ఆర్జెడి, కాంగ్రెస్ నేతృత్వంలోని మహాగట్ బంధన్ కూటమి అభ్యర్థి ఆనంద్ పుష్కర్‌పై 1500 ఓట్ల మెజార్టీతో అఫాక్ విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి ధర్మేంద్ర కుమార్ కేవలం 455 ఓట్లతో ఐదో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిల్లో జన్ సూరాజ్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం బీహార్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ప్రశాంత్ కిషోర్ పార్టీ మరింత బలోపేతమై, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన మద్దతుదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ పార్టీ బిజెపికి బీ టీమ్‌గా బీహార్ సిఎం నితీశ్ కుమార్, జెడియు నేతలు పదేపదే ఆరోపణలు చేయగా, ప్రశాంత్ కిషోర్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చారు.

# కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరుతున్న మాజీ సిఎంలు!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** కాంగ్రెస్‌పార్టీలో ఉన్నతపదవులు పొంది, ముఖ్యమంత్రులుగా పనిచేసి తర్వాత బిజెపిలో చేరిన నాయకులు ఇటీవలి కాలంలో పెరుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తాజాగా భారతీయ జనతాపార్టీలో చేరిపోయారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. యుపిఏ హయాంలో కిరణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే రాష్ట్రవిభజన అనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న కిరణ్‌కుమార్ గతనెల 12వ తేదీన కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. జైసమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటుచేసిన 2014 ఎన్నికల్లో కలిసిరాలేదు. తర్వాత మళ్లీ 2018లో కాంగ్రెస్‌పార్టీలోచేరారు. అలాగే గత ఏడాది సెప్టెంబరులో పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ బిజెపిలో చేరారు. ఆయన స్థాపించిన సొంతపార్టీ పంజాబ్‌లోక్‌కాంగ్రెస్‌ను బిజెపిలో విలీనంచేసారు. 2021 నవంబరులోనే కాంగ్రెస్‌పార్టీనుంచి వేరుపడిన కెప్టెన్ తన సొంతపార్టీని ఏర్పాటుచేసారు. అప్పటి పిసిసి అధ్యక్షుడు నవ్‌జోత్‌సిద్ధుతో తలెత్తిన పార్టీ వివాదాలనేపథ్యంలో ఆయన పార్టీకి రాజీనామాచేసారు. అలాగే 2017లో ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎస్ ఎం కృష్ణ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి న్యూఢిల్లీలో భారతీయ జనతాపార్టీలోచేరారు. కర్ణాటక సిఎంగా ఆయన 1999, 2004 మేనెలల్లోపనిచేసారు. మహారాష్ట్ర గవర్నర్‌గా కూడా పనిచేసారు. 2009మేనుంచి అక్టోబరు 2012 వరకూ ఆయన విదేశాంగమంత్రిగా యుపిఏ హయాంలోపనిచేసారు. ఆదేవిధంగా గోవా మాజీ ముఖ్యమంత్రి దిగంబర్‌కామత్ కూడా గత ఏడాది సెప్టెంబరులో రెండోసారి బిజెపిలో చేరారు. అంతకుముందు 1994లో కాంగ్రెస్‌ను వీడి ఒకసారి బిజెపిలోచేరారు. మళ్లీ ఆయన కాంగ్రెస్‌లోకి 2005లో చేరారు. మనోహార్‌పారికర్‌ప్రభుత్వాన్ని కూలదోయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. కామత్ గోవాకు 2007నుంచి 2012వరకూ ముఖ్యమంత్రిగాపనిచేసారు. అలాగే ఉత్తరాఖండ్ మాజీ సిఎం విజయ్‌బహుగుణ 2016మేనెలలో బిజెపిలో చేరారు. 2014 జనవరిలోనే విజయ్‌బహుగుణ కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. 2012 మార్చినుంచి జనవరి 2014వరకూ ఆయన ఉత్తరాఖండ్‌ముఖ్యమంత్రిగాపనిచేసారు. ఇక 2017 జనవరిలో నారాయణ్‌దత్ తివారి కూడా రాజీనామాచేసి ఆయన కుమారుడు రోహిత్‌శేఖర్‌తోకలిసి బిజెపిలోచేరారు. ఆయన సుదీర్ఘకాలంపాటు యుపి ముఖ్యమంత్రిగాపనిచేసారు. ఎన్‌డి తివారి ఉత్తరాఖండ్‌కు మూడో ముఖ్యమంత్రిగా కొనసాగారు. 2002నుంచి 2007వరకూ ఒకసారి, ఉత్తరప్రదేశ్‌కు 1976నుంచి 1989 వరకూ మూడుసార్లు ఆయన సిఎంగా పనిచేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2007నుంచి 2009వరకూ గవర్నర్‌గాకూడాపనిచేసారు. అలాగే 2016 డిసెంబరులో ఈశాన్యరాష్ట్రంగం అరుణాచల్‌ప్రదేశ్ పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం పెమా ఖండు బిజెపిలో తన 32 మంది ఎమ్మెల్యేలతోకలిసి చేరారు. 2016నుంచి పెమాఖండు ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆనాడు కాంగ్రెస్‌పార్టీ అధీనంలో ఉన్న ఖండు మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరితోనూ కలిసి పిపిఎను 2016 సెప్టెంబరులో బిజెపిలో విలీనంచేసారు. ఖండూను ముఖ్యమంత్రిగానే కొనసాగించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6049, మృతులు 13 మంది దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,45,104

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6049 కేసులు నమోదయ్యాయి. మృతి 13 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,45,104 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,85,858 మంది కోలుకోగా 28,303 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,943కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,47,673కి చేరగా, 79,95,232 మంది వరకు కోలుకున్నారు. 1,48,454మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,44,402కి చేరింది. అందులో 67,63,336మంది కోలుకున్నారు. 71,644మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,984కి చేరింది. అందులో 40,37,138 మంది కోలుకున్నారు. 40,330మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,98,017కి చేరింది. అందులో 35,58,601 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# 50 శాతం పూర్తయిన రామాలయ నిర్మాణం ఈ యేడాది చివరికల్లా అయోధ్య ఆలయం రెడీ!



**అయోధ్య, ఏప్రిల్ 7:** ఉత్తర్యప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామ మందిర నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయి. నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. 2023 చివరికల్లా రామమందిర నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. గర్భగుడిలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత 2024 జనవరిలో మకర సంక్రాంతి తర్వాత అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు భక్తులకు అనుమతించనున్నట్లు ఇప్పటికే ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ ఆలయంలోని గర్భగుడిలో ప్రతిష్ఠించే రామ్‌లల్లా విగ్రహం 51 అంగుళాలు ఉంటుంది. వాస్తును పరిగణనలోకి తీసుకొని రామ మందిరం పరిసరాల విస్తీర్ణాన్ని 67 ఎకరాల నుంచి 110 ఎకరాలకు పెంచినట్లు ఆలయ ట్రస్టు వర్గాలు తెలిపాయి. రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టారు. గోడల నిర్మాణంలో స్టీల్‌కు బదులు రాగిని వినియోగించనున్నారు. తుప్పు పట్టకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారతీయ సంస్కృతిని తెలియజేసే చిత్రాలతో కూడిన కుడ్యాలను రామమందిరంలో నిర్మిస్తున్నారు. అందుకోసం ఢిల్లీలోని ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్‌తోపాటు మత పెద్దలు, కళా నిపుణుల బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన ఆలయంతోపాటు మ్యూజియం, డిజిటల్ ఆర్కైవ్స్ పరిశోధనా కేంద్రం కూడా ఉంటాయని తెలి

# ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా రహస్య ప్లాన్ లీక్!



**మాస్కో, ఏప్రిల్ 7:** వేసవిలో రష్యాను ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఎటువంటి సాయం చేయాలో క్షుణ్ణంగా సిద్ధం చేసిన ప్రణాళిక లీకైంది. ఇది ఇంటర్నెట్‌లో దర్శనమిస్తోంది. ఈ భద్రతా వైఫల్యాన్ని తాము పరిశీలిస్తున్నామని పెంటగాన్ వెల్లడించింది. మాకు ఆ సోషల్ మీడియా పోస్టుల విషయం తెలుసు. ఈ విషయాన్ని మా శాఖ విశ్లేషిస్తోంది అని పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనా సింగ్ వివరణ ఇచ్చారు. అమెరికా-నాటో వ్యూహ పత్రం ట్విట్టర్, టెలిగ్రామ్‌ల్లో దర్శనమిస్తోంది. దీనిలో ఛార్టులు, ఆయుధ డెలివరీల వివరాలు, బెటాలియన్ బలాలు, ఇతర సున్నితమైన సమాచారం ఉంది. ఈ పత్రం కనీసం 5 వారాల కిందటిదిగా తెలుస్తోంది. దీనిలో ఏప్రిల్ 1 తేదీ వరకు ప్లానింగ్ క్షుణ్ణంగా ఉంది. 12 ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వివరాలు కూడా ఉన్నాయి. వీటిల్లో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా-నాటో శిక్షణ ఇచ్చాయి. ఉక్రెయిన్‌కు 250 ట్యాంకులు, 350 మోటరైజ్డ్ బ్రిగేడ్లు అవసరమని గుర్తించారు. లీకైన పత్రాల్లో ఒక టాప్ సీక్రెట్ డాక్యుమెంట్ కూడా ఉంది. ఇది రష్యా అనుకూల ప్రభుత్వ ఛానల్స్ లో తిరుగుతోంది. దీంతో పాటు ఉక్రెయిన్ ఆధీనంలోని ప్రాంతాల్లో మందుగుండు ఖర్చును కూడా ఈ పత్రాల్లో వెల్లడించారు. వీటిల్లో హిమార్స్ రాకెట్ వ్యవస్థల ఖర్చు కూడా ఉంది. ఈ పత్రాలను కొందరు పశ్చిమ దేశాల నిపుణులు కొట్టిపారేస్తున్నారు. వీటిల్లో ఉక్రెయిన్ బలగాల నష్టాలను ఎక్కువగా, రష్యా బలగాల నష్టాలను తక్కువగా చూపుతున్నారని పేర్కొన్నారు.

# కోకోదీవుల్లోచైనా సాయంతో మైన్మార్ స్పైపోస్టు'

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** మైన్మార్ భారత్ సరిహద్దుల్లోని బంగాళా ఖాతంలోని ఒక చిన్న ద్వీపంలో చైనా మద్దతుతో మైన్మార్ నిఘా పోస్టుఏర్పాటుచేయడంపై భారత్‌తీవ్రంగా వ్యతిరేకించింది. మైన్మార్ దేశ ప్రతినిధులకు భారత్ ఈ శాటిలైట్ చిత్రాలను కూడా పంపించి తమ అభ్యంతరాలను వ్యక్తంచేసారు. హిందూమహాసముద్రంలో కోకో ద్వీపాల్లో ఈ పోస్టు నిర్మాణానికి చైనా సహకారం అందిస్తోందని ఆదేశప్రనతినిధులు చెప్పారు. అంతేకాకుండా అక్కడే ఒక ఎయిర్‌స్ట్రిప్‌నుకూడా నిర్మాణంచేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. మైన్మార్ మిలిటరీ ప్రభుత్వం చైనా ప్రమేయం లేదని, భారత్ ఆందోళన చెందాల్సి న పనిలేదని కొట్టివేసింది. అయితే ఈ శాటిలైట్ నిఘా వ్యవస్థ నిర్మాణంపూర్తయితే చైనా మొత్తం నావికా స్థావరాలను పర్యవేక్షించుకునేందుకు వీలువుతంది. అంతేకాకుండా పరీక్షలప్రాంతాలనుంచి ప్రయోగించే క్షిపణులను కూడా కనిపెట్టే సౌలభ్యం ఏర్పడుతుందని తూర్పుకోస్తా తీరప్రాంతానికి ముప్పు ఎక్కువ ఉంటుందని భారత్ హెచ్చరించింది. మైన్మార్ ప్రభుత్వ పాలనా మండలి ప్రతినిధి మేజర్‌జనరల్ జామన్తిఉన్ మాట్లాడుతూ చైనా ఈ కోకోద్వీపాల్లో నిఘాపోస్టు నిర్మిస్తుందన్నది అబద్ధమని అన్నారు. ఈ అంశం అటుభారత్; మైన్మార్ లేదా చైనా అధికారులముందుకూడా ప్రస్తావనకు రాలేదన్నారు. విదేశీ దళాలకు మైన్మార్ ఎప్పటికీ అవకాశం ఇవ్వబోదని అన్నారు. మైన్మార్, భారత్ దేశాలు అనేక స్థాయిల్లో ఇప్పటికే చర్చలుజరిపాయన్నారు. మైన్మార్ సెక్యూరిటీ దళాలు ఇప్పటికే అక్క మొహరించి ఉన్నాయని, మైన్మార్‌కోసం మాత్రమే వారు రక్షణ చర్యలుచేపట్టారన్నారు. భారత విదేశాంగప్రతినిధి అరిందమ్‌బాగ్చి మాట్లాడుతూ ఈ ద్వీపంలో చైనా శాటిలైట్‌పోస్టు నిర్మాణంపై భారత్ తగిన చర్యలుచేపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరంతరాయంగా పరిస్థితులను సమీక్షిస్తోందని ఆయన అన్నారు. మైన్మార్‌లోని చైనా రాయబారి చెన్‌హాయ్ వీటిపై స్పందించలేదు. చైనా విదేశాంగకూడా ఇందుకు సంబంధించి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. భారత్‌చైనాలమధ్య మిలిటరీ ఉద్రిక్తతలు 2020నుంచి పెరిగిన సంగతి తెలిసిందే. హిమాలయ సరిహద్దుల్లో రెండుదేశాల మిలిటరీ దలాలమధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా పలు చైనా లోన్‌యాప్‌లనుకూడా భారత్ రద్దుచేసింది. విదేశీ ఇన్వెస్టర్లు యాప్‌లరూపంలో భారత్ పెట్టుబడిదారులను దోచుకుంటున్నట్లు తెలిపారు. 1990నుంచే మైన్మార్ చైనా నిఘా వ్యవస్థలను ఆర్చిపెలాగో తీరం వద్ద ఆమోదించినట్లు తెలుస్తోంది. అప్పటినుంచే భారత్ తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తోంది. లండన్ కేంద్రంగాపనిచేస్తున్న రీసెర్చి గ్రూప్ ఛాతమ్‌హౌస్ ఇందుకు సంబంధించి మైన్మార్ కోకో ద్వీపాలను మిలిటరీకరణచేస్తోందని, నదీజలాల ఉపరితలాలపై నిఘా వ్యవస్థను కొనసాగించేందుకు ఇక్కడ మిలిటరీని మొహరింప చేస్తోందన్నారు. ఇప్పటివరకూ ఆ ద్వీపాల్లో చైనా దేశస్థులు ఎవ్వరూ శాశ్వత నివాసంతో లేరన్నారు. 2021నుంచి మైన్మార్ మిలిటరీ జనరల్స్ చైనాపై ఎక్కువ ఆధారపడుతున్నారని, అమెరికా,యూరోప్ దేశాలు ఆంక్షలు విధించిననేపత్యంలో ఇపుడు మైన్మార్ చైనాకు చేరువ అవుతోందని చెపుతున్నారు. మైన్మార్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలుస్తోంది. ఓడరేవులు, ఇంధనపైపులైన్లలో ఎక్కువ పెట్టుబడులుపెట్టింది. ఆగ్నేయాసియా దేశంనుంచి మలక్కాసంధిని బైపాస్‌చేసుకుని వెళ్లేవిధంగా ప్రాజెక్టులుచేపడుతోంది. కోకో ద్వీపాలకు 60 కిలోమీటర్ల లోపే భారత్‌కు అండమాన్‌న ఇకోబార్ దీవుల్లో మిలిటరీ కేంద్రం ఉంది. ఏది ఏమైనా కోకోదీవుల్లో చైనాసాయంతో స్పైపోస్టు ఏర్పాటు భారత్‌కు ఎప్పటికీ ముప్పుగానే పరిణమిస్తుందని భారత్ విదేశాంగశాఖ ఆదేశ మిలిటరీప్రభుత్వానికి స్పష్టంచేసింది.

# సుధామూర్తిని విష్ చేసిన యుకె ప్రధాని సునాక్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** రచయిత్రి, విద్యావేత్త, వితరణశీలిగా దేశప్రజలకు సుపరిచితులైన సుధామూర్తి రెండు రోజుల క్రితం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నుంచి పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఆమె ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులైన నారాయణ మూర్తి సతీమణి. ఆమె సాధించిన ఈ ఘనతపై బ్రిటన్ ప్రధాని, అల్లుడు రిషి సునాక్ స్పందించారు. సుధామూర్తి కుమార్తె అక్షతామూర్తి తన తల్లి సుధామూర్తికి దక్కిన గౌరవంపై గర్వపడ్డారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రాంలో పోస్టు పెట్టారు. రాష్ట్రపతి నుంచి మా అమ్మ పద్మభూషణ్‌ను అందుకుంటున్న క్షణాలను చూసి ఎంతో గర్వపడ్డాను. సమాజం కోసం ఆమె సేవకు ఈ పురస్కారాన్ని పొందారు. ఆమె జీవితం నాకొక ఉదాహరణ. గుర్తింపు కోసం ఆమె ఎప్పుడూ ఎదురుచూడరు. కానీ ఇప్పుడు ఆమె పొందిన గుర్తింపు గొప్ప అనుభూతినిచ్చింది అంటూ అక్షత చేసినపోస్టుపై రిషి సునాక్ స్పందించారు. గర్వించదగ్గ రోజు అంటూ వ్యాఖ్యను జోడించారు. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన సుధామూర్తి పలు అనాథాశ్రమాలను నెలకొల్పారు. గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్, గ్రంథాలయ వసతులు కల్పించారు.

# 68.46 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు 68.36 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** భారత్‌లోనే కాకుండాప్రపంచదేశాల్లోసైతం కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.46 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.36 లక్షలమంది చనిపోయారు. మరో 39,731 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.75 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6426 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6998 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లకుపైగా నమోదుకాగా 27.87 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లకుపైగా కేసులురాగా వారిలో 15.41 లక్షల మరణాలు సంభవించాయి. మరో 15.512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లవరకూ ఉంటే మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,995 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,50,280 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు తేలింది.

# 'మోడీ మాటలకు గుండె తరుక్కుపోతోంది!'

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** ప్రధాని మోడీ విద్యార్హతలపై ఆమ్ ఆద్మీ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇదే విషయంపై శుక్రవారం తీహార్ జైల్లో ఉన్న ఆప్ అగ్రనేత మనీశ్ సిసోడియా రాసిన లేఖను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. ఈ కాలంలో యువత కొత్తగా ఏదైనా సాధించాలనే ఉత్సాహంతో ఉన్నారు. ఈ ప్రపంచవాన్ని జయించాలనే కసితో దూసుకెళ్తున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుతాలు చేయాలనుకుంటున్నారు. మెరుగైన విద్యార్హతలు లేని ప్రధానికి వారి ఆకాంక్షలు నెరవేర్చే సామర్థ్యం ఉందా? ప్రపంచం కృత్రిమ మేధ గురించి మాట్లాడుతోంది. సైన్స్ గురించి ఒక్కోసారి మోడీ చెప్పే మాటలు వింటుంటే గుండె తరుక్కుపోతోంది. ఆయనకు తగిన విద్యార్హత లేదని ప్రపంచానికి తెలుసు. ఇటీవలకాంలో ఆరు వేల పాఠశాలలను మూసివేశారు. దీన్ని బట్టే తెలు స్తుంది. ప్రభుత్వానికి విద్య ముఖ్యం కాదని విద్య అందించకపోతే, దేశం ఎలా అభివృద్ధి చెందుతుందన్నారు.

# సహజవాయువు ధర నియంత్రణకు కేంద్రం నిర్ణయం

## 10 శాతం తగ్గనున్న సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** సహజవాయువు ధరకు పరిమితి విధించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సంపీడన సహజవాయువు(సిఎన్‌జి)తోపాటు గొట్టపు మార్గాల ద్వారా సరఫరా చేసే గ్యాస్(పిఎన్‌జి) ధరను 10 శాతం తగ్గించేందుకు కేబినెట్ నిర్ణయం వీలు కల్పిస్తుంది. విదేశాల్లోని సహజవాయువు ధర ఆధారంగా కాకుండా, దిగుమతి చేసుకునే ముడి చమురు ధరను బట్టి ఇకపై వీటి ధరలు నిర్ణయించనున్నట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. యేడాది కాలంలోనే సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు 80 శాతంమేర పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ధరలపై పరిమితి రెండేళ్లపాటు అమలులో ఉంటుంది. ప్రైవేట్‌రంగ భాగస్వామ్యాన్ని పెంచేరీతిలో రూపొందించిన భారత అంతరిక్ష విధానం 2023కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆధునిక అంతరిక్ష సాంకేతికతలపై ఇస్రో దృష్టి సారించేందుకు ఇది వీలు కల్పిస్తుందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అంతరిక్ష ఆర్థిక రంగంలో మనదేశ వాటా ప్రస్తుతం 2 శాతం కంటె తక్కువగా ఉండగా, ఇకపై 10 శాతానికి పెరిగేందుకు నూతన విధానం తోడ్పడుతుందని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. మహారాష్ట్రలోని హింగోలీలో రూ.2600 కోట్లతో లేజర్ ఇంటర్ ఫెరోమీటర్ గ్రావిటేషనల్ వేవ్ అబ్జర్వేటర్నీని ఏర్పాటు చేయడానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# ఖలిస్థాన్ నేత బింద్రన్‌వాలేలా కనిపించేందుకు శస్త్ర చికిత్స చేయించుకున్న అమృత్‌పాల్‌సింగ్

**నిఘా వర్గాల దర్యాప్తులో వెల్లడి**



**చండీగఢ్, ఏప్రిల్ 7:** వారిస్ పంజాబ్ డ్డె చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ తనను ఒకప్పటి ఖలిస్థాన్ నేత బింద్రన్‌వాలేగా ఫోకస్ చేసుకునేందుకు యత్నించాడని అతని సన్నిహితులు చెబుతున్నారు. అందుకు అనుగుణంగా తన రూపురేఖల్ని మార్చుకున్నాడని వారు పేర్కొన్నారు. 2022లో భారత్‌కు తిరిగి రావడానికి ముందు జార్జియాలో తన కంటికి ఆపరేషన్ కూడా చేయించుకున్నాడని తెలిపారు. ఇక్కడికి రావడానికి ముందు జార్జియాలోనే రెండేళ్లు ఉన్నాడని వారు తెలిపారు. జాతీయ భద్రతా చట్టం(ఎన్‌ఎస్‌ఎ) కింద అరెస్టయి, ప్రస్తుతం అస్సాంలోని దిబ్రూగఢ్ జైలులో ఉన్న అమృత్‌పాల్ అనుచరుల నుంచి నిఘావర్గాలు ఈ వివరాల్ని రాబట్టాయి. తనను బింద్రన్‌వాలే 2గా భావించి ఖలిస్థాన్ వేర్పాటువాదులంతా తన నాయకత్వం కిందికి రావాలని అమృత్‌పాల్ ఓ ప్రణాళికతోనే కార్యక్రమాలు ప్రారంభించాడని అర్థమవుతోంది. 1980లలో పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్లిన నేతగా బింద్రన్‌వాలేకు పేరుంది. ఓ దశలో ఖలిస్థాన్ ఉగ్రచర్యలకు పంజాబ్‌లోని సామాన్య ప్రజలు వణికిపోయిన పరిస్థితి. దాంతో, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆపరేషన్ బ్లూస్టార్ పేరుతో భారీ సైనిక ఆపరేషన్ చేపట్టారు. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలో ఆశ్రయం పొందిన బింద్రన్‌వాలేసహా అతని అనుచరులు పలువురిని ఆ ఆపరేషన్‌లో సైన్యం హతమార్చింది. 1984, జూన్ 6న బింద్రన్‌వాలే హతమయ్యాడు. ఆ తర్వాత ఖలిస్థాన్ ఉద్యమం క్రమక్రమంగా సద్దుమణిగింది. ఇప్పుడు మరోసారి ఆనాటి పరిస్థితుల్ని పునరావృతం చేయాలన్న ప్రణాళికలతో అమృత్‌పాల్ ఉన్నట్లు నిఘా వర్గాలు రాబట్టిన సమాచారాన్ని బట్టి అర్థమవుతోంది. 2022 సెప్టెంబర్ 29న మోగా జిల్లాలోని రోడే గ్రామంలో(బింద్రన్‌వాలే స్వగ్రామం) జరిగిన ఓ కార్యక్రమంలో అమృత్‌పాల్‌ను వారిస్ పంజాబ్ డ్డె చీఫ్‌గా ఎన్నుకున్నారు. అనంతరం అతడు ఆనందపూర్ సాహిబ్‌లో జరిగిన అమృత్‌సెర్మనీలో బింద్రన్‌వాలేగా దుస్తులు ధరించి అందరి దృష్టినీ ఆకర్షించాడు. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు మార్చి 18న పంజాబ్ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. ఆరోజు నుంచి రకరకాల వేషాలు మారుస్తూ, ఓ పట్టణం నుంచి మరో పట్టణానికి మారుతూ పోలీసులు కళ్లుగప్పి తిరుగుతున్నాడు.



# తెలంగాణ అభివృద్ధి దిశగా సరికొత్త అధ్యాయం

## రూ.11,300 కోట్ల ప్రాజెక్టులు




## జెండా ఊపి ప్రారంభం, రైల్వేలు, రోడ్లు మరియు ఆరోగ్య రంగాలలో శంకుస్థాపనలు మరియు ప్రాజెక్టులను జాతికి అంకితం

### జెండా ఊపి ప్రారంభం

## సికింద్రాబాదు-తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్

• తిరుపతిలో వేంకటేశ్వర స్వామి వారి మందిర దర్శనానికి సౌకర్యవంతమైనది. • సికింద్రాబాద్ నుండి తిరుపతిల మధ్య ప్రస్తుత సుమారు 12 గంటల ప్రయాణాన్ని 8 గంటల 30 నిమిషాలకు తగ్గింపు • నల్గొండ, గుంటూరు, ఒంగోలు మరియు నెల్లూరులలో హాల్టులు • వారానికి ఆరు రోజులు • గంటకి 160 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకోగల సామర్థ్యం • కవచ్ పరికరంతో కూడినది (ట్రైన్ కొల్యూషన్ అవాయిడెన్స్ సిస్టమ్) • మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టు.

&

## హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాల ప్రాంతంలోని సబర్బన్ విభాగంలో 13 కొత్త MMTS సర్వీసులు

• సికింద్రాబాద్-మేడ్చల్ మరియు ఫలక్‌నుమా-ఉందానగర్ సబ్-అర్బన్ విభాగాల్లో తొలిసారిగా MMTS కార్యకలాపాలు ప్రారంభం • ప్రస్తుతమున్న 48 కిమీల నుండి 90 కిమీలకు MMTS సేవల నెట్‌వర్క్ పొడిగింపు • సబ్ అర్బన్ రవాణా యందు అత్యంత చవకైన మాధ్యమం • మహిళల బోగీలలో ఆన్‌బోర్డ్ CCTV ఏర్పాటుతో సురక్షితమైన ప్రయాణం • గరిష్ట సామర్థ్యం గల బోగీలు, విద్యార్థులకు, రోజువారీ ప్రయాణీకులకు మరియు మహిళలకు సౌకర్యవంతం.

### శంకుస్థాపనలు

**సికింద్రాబాదు రైల్వే స్టేషను యొక్క పునరాభివృద్ధి**

• మల్టీ మోడల్ ఇంటిగ్రేషన్, రూఫ్ ప్లాజా, దివ్యాంగ జనులహితం, హరిత భవనం.

**NH-150C విభాగపు అక్కల్‌కోట్-కర్నూలు సెక్షన్ మధ్య 6-లేన్ల నియంత్రిత రాకపోకల జాతీయ రహదారి**

• సూరత్ మరియు చెన్నై మధ్య దూరం 280 కి.మీ. మరియు ప్రయాణ కాలం 06 గంటలు తగ్గింపు.

**NH-167N మహబూబ్‌నగర్ -చించోలి విభాగంలో వేయబడిన బాహువులను 2 లేన్ / 4 లేన్లుగా వెడల్పీకరణ**

• ఈ ప్రాంతంలో మెరుగైన సామాజిక-ఆర్థిక అభివృద్ధి, పర్యాటకానికి ప్రోత్సాహం

**NH-167 K కల్వకుర్తి-కొల్లాపూర్ విభాగంలో వేయబడిన బాహువులను 2 లేన్లుగా వెడెల్పీకరణ.**

• హైదరాబాద్ నుండి తిరుపతి, నంద్యాల నుండి చెన్నైల మధ్య 80 కిమీల దూరం తగ్గింపు మరియు ప్రయాణ సమయం తగ్గింపు.

**తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో (NH-365 BG) విభాగపు ఖమ్మం-దేవరపల్లి) సరికొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే విభాగంలో 4 లేన్ల రాకపోకల నియంత్రిత రహదారి నిర్మాణం.**

• తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతాల మధ్య మెరుగైన అనుసంధానం • హైదరాబాద్ నుండి విశాఖపట్నంల మధ్య మెరుగైన అనుసంధానం • రాజమండ్రి నుండి హైదరాబాద్‌ల మధ్య 56 కిమీ.ల దూరం తగ్గింపు.

**NH-161 B యొక్క నిజాంపేట-నారాయణపేట-బీదర్ విభాగంలో బాహువులతో సహా 2 లేన్లకు వెడెల్పీకరణ.**

• ప్రయాణీకుల రాకపోకల్లో అడ్డంకులు లేని మరియు వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఉత్పాదక సరుకుల రవాణాలో వేగవంతమైన,సౌకర్యవంతమైన రవాణా

**అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ, బీబీనగర్**

• మెడికల్ కేర్, అకడమిక్స్ & రీసెర్చ్‌ల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఎక్సలెన్స్
• తెలంగాణ ప్రజలకు సమగ్రమైన, నాణ్యత గల & సంపూర్ణమైన ఆరోగ్యసేవల అందజేత

### జాతికి అంకితం

**సికింద్రాబాద్-మహబూబ్‌నగర్‌ల మధ్య విద్యుద్దీకరించబడిన డబ్లింగ్ రైల్వే లైను (85 కిమీ.లు)**

• సికింద్రాబాద్ నుండి చెన్నై మరియు సికింద్రాబాద్ నుండి బెంగుళూరుల మధ్య విద్యుత్ ఇంజను ద్వారా సగటు వేగంలో పెంపుదల

## నరేంద్రమోడీ

ప్రధానమంత్రి

ద్వారా

8వ ఏప్రిల్ 2023 | పరేడ్‌గ్రౌండ్, సికింద్రాబాద్ | ఉ॥ 11.15 గం॥లు.

### హాజరగు వారు

| తమిళిసై సౌందరరాజన్ | కె.చంద్రశేఖర్ రావు | అశ్వినీ వైష్ణవ్ | జి.కిషన్ రెడ్డి |
|---|---|---|---|
| గవర్నరు<br>తెలంగాణ | ముఖ్యమంత్రి<br>తెలంగాణ | కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్‌లు మరియు శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖా మంత్రి | కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మండలి శాఖా మంత్రి |

DD NEWS కార్యక్రమాన్ని డిడి న్యూస్‌పై ప్రత్యక్షంగా వీక్షించండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.